www.kalamnigha.com

# కలం నిఘా

తెలుగు దినపత్రిక

హైదరాబాద్ శనివారం 4 జనవరి 2025

సంపుటి: 14, సంచిక: 276 పేజీలు 8, వెల: 4.00

Published from : Hyderabad, Karimnagar, Nizamabad, Warangal, Vijayawada, Tirupati, Kurnool, Visakhapatnam


## చదువుల తల్లి సావిత్రిబాయి పూలే

జయంతి సందర్భంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నివాళులు




2

## అల్లు అర్జున్‌కు రెగ్యులర్ బెయిల్



2



## ఢిల్లీపై ప్రధాని వరాల జల్లు

### రూ.4,500 కోట్ల విలువైన వివిధ పథకాల ప్రారంభం

**న్యూఢిల్లీ జనవరి3 (నిఘా న్యూస్):** ఢిల్లీ రాష్ట్ర ప్రజలకు ప్రధాని నరేంద్ర మోడీ నేడు రూ.4,500 కోట్ల విలువైన వివిధ పథకాలను కానుకగా అందించనున్నారు. ప్రధాని మోదీ శుక్రవారం వివిధ అభివృద్ధి కార్యక్రమాలను ప్రారంభించి, శంకుస్థాపన చేసారు. 'అందరికీ హౌసింగ్' ప్రతిజ్ఞలో భాగంగా, ఢిల్లీలోని అశోక్ విహార్‌లోని స్వాభిమాన్ అపార్ట్‌మెంట్ లో ఇన్-సిటు స్లమ్ రిహాబిలిటేషన్ ప్రాజెక్ట్ కింద మురికివాడల కోసం నిర్మించిన కొత్త ఫ్లాట్‌లను ప్రధాని మోదీ శుక్రవారం సందర్శించారు. ఢిల్లీలో ర్యాలీకి ముందు ప్రధాని మోడీ ఇన్‌స్టాగ్రామ్‌లో ఒక వీడియోను పోస్ట్ చేశారు. ఢిల్లీ ప్రజలకు మెరుగైన అవకాశాలు, నాణ్యమైన జీవితాన్ని అందించాలనే మా అచంచలమైన నిబద్ధత ఈ రోజు ప్రారంభించబడుతున్న ..మిగతా 2లో

## 25 ఏళ్లకు సరిపడా...

# గ్రేటర్‌లో నీటి వ్యవస్థ

### మల్లన్న సాగర్ ప్రాజెక్టు నుండి నగరానికి తాగునీరు

- ఇంటింటికీ తాగునీటితో పాటు సీవరేజీ సౌకర్యం
- రాబోయే 25 ఏళ్ల అవసరాలకు అనుగుణంగా ప్లాన్
- పెరుగుతున్న జనాభాకు అనుగుణంగా ప్రణాళికలు
- ప్రభుత్వ విభాగాలు, నుంచి దాదాపు రూ. 4,300 కోట్ల బకాయిలు రావాల్సి ఉంది
- సిటీ అవసరాల దృష్ట్యా 20 టీఎంసీల నీటిని తెచ్చుకునేలా మార్పులకు ఆమోదం
- జలమండలి బోర్డు సమావేశంలో సీఎం రేవంత్ దిశా నిర్దేశం



**హైదరాబాద్ జనవరి 3 (నిఘా న్యూస్):** రాబోయే 25 ఏండ్ల భవిష్యత్తు అవసరాలను అంచనా వేసుకొని, గ్రేటర్ హైదరాబాద్ సిటీలో మంచినీటి సరఫరాకు సరిపడే మౌలిక సదుపాయాల ప్రణాళికను తయారు చేయాలని ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి జలమండలి అధికారులను ఆదేశించారు. గ్రేటర్ హైదరాబాద్ సిటీ విస్తరణను దృష్టిలో పెట్టుకొని 2050 సంవత్సరం నాటికి పెరిగే జనాభా అవసరాలకు సరిపడేలా భవిష్యత్ ప్రణాళిక ఉండాలని దిశానిర్దేశించారు. ఇంటింటికీ తాగునీటితో పాటు సీవరేజీ ప్లాన్ ను రూపొందించాలని, అవసరమైతే ఏజెన్సీలు, కన్సల్టెన్సీలతో అధ్యయనం చేయించాలని అన్నారు. ఇంటిగ్రేటేడ్ కమాండ్ కంట్రోల్ సెంటర్‌లో శుక్రవారం హైదరాబాద్ జలమండలి బోర్డు సమావేశం జరిగింది. తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత బోర్డు సమావేశమవటం ఇదే తొలిసారి. బోర్డు ఛైర్మన్ హోదాలో ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి ఈ సమావేశానికి అధ్యక్షత వహించారు. ముఖ్యమంత్రి సలహాదారు వేం నరేందర్ రెడ్డి, ..మిగతా 2లో

## నేను కోరుకుంటే... అద్దాల మేడలో ఉండేవాడిని

### నాకు ఇల్లు లేకున్నా పేదల కోసం నాలుగు కోట్ల ఇండ్లు నిర్మించాను

- అన్నాహజారేను ముందు పెట్టి, నిజాయితీలేని వాళ్లు దోపిడీకి ఎగబడ్డారు
- ఢిల్లీ సీఎం బంగ్లా కోసం హైఎండ్ ఎలక్ట్రానిక్ వస్తువుల్ని వాడినట్లు సమాచారం

**న్యూఢిల్లీ జనవరి 3 (నిఘా న్యూస్):** మోదీ తన కోసం ఏమీ నిర్మించుకోలేదన్న విషయం ఈ దేశ ప్రజలకు తెలుసు అని, కానీ పేద ప్రజల కోసం మాత్రం నాలుగు కోట్ల ఇళ్లు నిర్మించినట్లు ప్రధాని తెలిపారు. ఢిల్లీలో జరిగిన ఓ కార్యక్రమంలో మాట్లాడుతూ నేను కూడా అద్దాల మేడ కట్టుకునేవాడిని అంటూ ఆమ్ ఆద్మీ పార్టీని ఆయన విమర్శించారు. ఇటీవల నిర్మించిన ఢిల్లీ సీఎం నివాసం కోసం భారీ మొత్తంలో ఖరీద్కైన ..మిగతా 2లో



## కేటీఆర్‌కు ఏసీబీ నోటీసులు

### ఈనెల 6న హాజరుకావాలని ఆదేశం



**హైదరాబాద్ జనవరి 3 (నిఘా న్యూస్):** ఫార్ములా ఈ-రేసింగ్ కేసులో మాజీ మంత్రి, బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్‌కు ఏసీబీ నోటీసులు జారీ చేసింది. ఈ క్రమంలో ఈ నెల 6న ఉదయం పది గంటలకు విచారణకు హాజరు కావాలని ఏసీబీ నోటీసుల్లో పేర్కొంది. అంటే వచ్చే సోమవారం కేటీఆర్ విచారణకు హాజరు కావాల్సి ఉంటుంది. ఇటీవల దాన కిశోర్ ను ఏడు గంటల పాటు విచారించిన ఏసీబీ పలు వివరాలను తీసుకుంది. దాన కిశోర్ ఇచ్చిన సమాచారం ఆధారంగా దర్యాప్తును ముందుకు తీసుకువెళుతోంది. ఈ క్రమంలోనే కేటీఆర్‌కు నోటీసులు జారీ చేసింది.

## పాతబస్తీలో మెట్రో పనులు షురూ

### ఈనెల 7న బాధితులకు పరిహారం పంపిణీ

**హైదరాబాద్ జనవరి 3 (నిఘా న్యూస్):** పాతబస్తీలో మెట్రో నిర్మాణానికి అవసరమైన క్షేత్రస్థాయి పనులను హైదరాబాద్ ఎయిర్‌పోర్టు మెట్రో రైల్ లిమిటెడ్ (హెచ్ఏఎంఎల్), రెవెన్యూ అధికారులు వేగంగా పూర్తి చేస్తున్నారు. ప్రధానంగా మెట్రో ఏర్పాటు కోసం ఆస్తులు కోల్పోతున్న బాధితులకు పరిహారం అందించే కార్యక్రమాన్ని చివరి దశకు తీసుకొచ్చారు. సమ్మతి లేఖలు ఇచ్చిన వారికి ఈ నెల 7న హైదరాబాద్ కలెక్టరేట్‌లో పరిహారం చెక్కులు పంపిణీ చేసేందుకు ఏర్పాట్లు ..మిగతా 2లో



## ఐఐటీ ఆవిష్కరణలకు కేంద్ర బిందువు

### రెండు వేల మెగావాట్ల గ్రీన్ ఎనర్జీ పెట్టుబడులే లక్ష్యం: ఉపముఖ్యమంత్రి భట్టి

**సంగారెడ్డి, జనవరి 3 (నిఘా న్యూస్):** కాంగ్రెస్ పాలనలో రాష్ట్రం అన్ని విధాలా అభివృద్ధి చెందుతుందని డిప్యూటీ స్పీకర్ మల్లు భట్టి విక్రమార్క అన్నారు. తెలంగాణలో 2030 నాటికి రెండు వేల మెగావాట్ల గ్రీన్ ఎనర్జీ పెట్టుబడులే లక్ష్యంగా తెలంగాణ సర్కార్ పనిచేస్తోందని తెలిపారు. కందిలోని ఐఐటీ హైదరాబాద్‌లో ఆస్ట్రేలియా-ఇండియా క్రిటికల్ మినరల్స్ హబ్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న రెండ్రోజుల వర్క్‌షాప్ లో భట్టి పాల్గొన్నారు. ఈ సందర్భంగా వర్క్ షాప్‌ను ప్రారంభించిన డిప్యూటీ సీఎం అనంతరం ప్రసంగించారు. ఈ సందర్భంగా ఉపముఖ్యమంత్రి మాట్లాడుతూ ఖనిజ ఉత్పత్తుల కోసం ఐఐటీ హైదరాబాద్‌తో సింగరేణి ఒప్పందం చేసుకోవడం సంతోషంగా ఉందని ఆయన చెప్పారు. దేశ ప్రగతిలో ఐఐటీలది కీలక పాత్రని, మాజీ ప్రధాని ..మిగతా 2లో





## మంత్రివర్గ విస్తరణ మరింత ఆలస్యం

### నేతల్లో నిరాశ నిస్పృహలు

### కాంగ్రెస్ అధిష్టానంపై కారాలు మిరియాలు

### పాలన పడకేసిందని విమర్శలు

**హైదరాబాద్ జనవరి 3 (నిఘా న్యూస్):** రాష్ట్రంలో మంత్రి వర్గ విస్తరణ ఆరడుగులు ముందుకు, మూడు అడుగులు వెనక్కి అన్న చందంగా మారింది. ప్రజా పాలన పేరుతో అధికారం చేపట్టిన కాంగ్రెస్ పార్టీ సంవత్సరం పూర్తయినా మంత్రి వర్గ విస్తరణ చేపట్టడం లేదు. కీలకమైన శాఖలు సీఎం రేవంత్ రెడ్డి వద్దే ఉండటంతో పాలన పడకేసింది. ముఖ్యంగా విద్యాశాఖ మంత్రి లేక పోవడంతో గురుకులాల పరిస్థితి దారుణంగా మారింది. సరైన పర్యవేక్షణ, పాలన వైఫల్యంతో విద్యార్థులు పిట్టల్లా రాలిపోతున్నారు. కాగా, గత కొన్ని నెలలుగా విస్తరణపై కొనసాగుతున్న ఊహాగానాలు కొనసాగుతున్నాయి. అయితే విస్తరణ మరింత ఆలస్యం ..మిగతా 2లో

## నాలెడ్జ్ ఎకానమీలో

# ఉన్నత స్థితికి ఎదగాలి

- ఏఐ, డీప్ టెక్నాలజీని తెలుగువాళ్లు అందిపుచ్చుకోవాలి
- హెచ్ఐసీసీ వేదికగా ప్రపంచ తెలుగు సమాఖ్య వేడుకలు
- జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించిన చంద్రబాబు



2



## ఒడిశా గవర్నర్‌గా కంభంపాటి ప్రమాణ స్వీకారం

2

## సంపద సృష్టించడం... ప్రజలకు పంచడమే ధ్యేయం

### దత్తపీఠాన్ని దర్శించుకున్న సీఎం చంద్రబాబు



**విజయవాడ జనవరి 3(నిఘా న్యూస్):** 2047 నాటికి స్వర్ణాంధ్ర సాధనే లక్ష్యం అని సీఎం చంద్రబాబునాయుడు పునరుద్ఘాటించారు. ఉమ్మడి రాష్ట్రంలో విజన్-2020 ప్రకటిస్తే చాలా మంది తప్పుబట్టారు. కానీ ఆ విజన్ ఫలితాలు ఇవాళ అందరికీ కనిపిస్తున్నాయి. ఇప్పుడు విజన్-2047 గురించి ఆలోచిస్తున్నాం. ఈ విషయంలో ముందుకు వెళ్లడమే తప్ప వెనకడుగు వేసేది లేదని స్పష్టం చేశారు. విజయవాడ పటమటలోని దత్త పీఠాన్ని సీఎం చంద్రబాబు సందర్శించారు. ఈ సందర్భంగా పీఠాధిపతి గణపతి సచ్చిదానందస్వామితో చంద్రబాబు సమావేశమయ్యారు. సీఎంకు స్వాగతం పలికిన గణపతి సచ్చిదానంద స్వామి తీర్థ ప్రసాదాలు అందించారు. అనంతరం రాష్ట్రంలోని 42 ప్రాంతాల్లో చేపట్టబోయే దత్త క్షేత్రనాథ్ యాత్ర ప్రారంభోత్సవ ..మిగతా 2లో



## మొదలైన హైదరాబాద్ ఎగ్జిబిషన్

**ప్రారంభించిన మంత్రులు శ్రీధర్ బాబు, పొన్నం**

హైదరాబాద్,జనవరి3(ఆర్ఎన్ఎ): హైదరాబాద్ నాంపల్లిలో నుమాయిష్ సందడి మొదలైంది. ఏటా ఎంతో ప్రతిష్ఠాత్మకంగా నిర్వహించే 84వ అఖిల భారత వస్తు పారిశ్రామిక ప్రదర్శనశాలను రాష్ట్ర మంత్రులు శ్రీధర్‌బాబు, పొన్నం ప్రభాకర్ తదితరులు శుక్రవారం సాయంత్రం ప్రారంభించారు. 1938లో నిజాం కాలంలో మొదలైన నుమాయిష్‌కు తెలుగు రాష్ట్రాలతో పాటు దేశ నలుమూలల నుంచి సందర్శకులు వస్తారు. సందర్శకుల సౌకర్యార్థం ఎగ్జిబిషన్ సొసైటీ గాంధీభవన్, అజంతా, గోషామహల్ గేట్‌లను అందుబాటులో ఉంచింది. సీసీ కెమెరాలు, భద్రతా బలగాలతో పాటు.. సందర్శకులు మైదానంలో తిరిగేందుకు ఏర్పాట్లు చేశారు. జమ్మూకశ్మీర్ డ్రై ఫ్రూట్స్, హ్యాండ్ క్రాఫ్ట్, ఉత్తర్‌ప్రదేశ్, మధ్యప్రదేశ్, పశ్చిమబెంగాల్ నుంచి హస్తకళ వస్తువులు ప్రదర్శనలో ఉంటాయి. దేశంలోని అత్యుత్తమ బ్రాండ్ల ఎలక్ట్రానిక్ వస్తువులతో పాటు అన్ని రకాల స్టాల్స్ అందుబాటులో ఉంటాయి. రోజూ సాయంత్రం 4 గంటల నుంచి రాత్రి 10.30 గంటల వరకు, వారాంతాలు, సెలవు రోజుల్లో రాత్రి 11 గంటల వరకు ప్రదర్శన కొనసాగుతుందని నిర్వాహకులు తెలిపారు.

## అల్లు అర్జున్‌కు రెగ్యులర్ బెయిల్

హైదరాబాద్ జనవరి 3 (నిఘా న్యూస్): సినీనటుడు అల్లు అర్జున్‌కు నాంపల్లి కోర్టు రెగ్యులర్ బెయిల్ మంజూరు చేసింది. అల్లు అర్జున్ పిటిషన్‌పై ఇటీవల వాదనలు ముగియగా, నాంపల్లి కోర్టు శుక్రవారం తీర్పు వెలువరించింది. రూ.50వేలు, రెండు పూచీకత్తులను సమర్పించాల్సిందిగా న్యాయస్థానం ఆదేశించింది. 'పుష్ప2' బెనిఫిట్ షో సందర్భంగా సంధ్య థియేటర్ వద్ద జరిగిన తొక్కిసలాట ఘటనలో అల్లు అర్జున్‌పై చిక్కడపల్లి పోలీసులు కేసు నమోదు చేసి అరెస్ట్ చేశారు. నాంపల్లి కోర్టు రిమాండ్ విధించడంతో పోలీసులు ఆయన్ను జైలుకు తరలించారు. హైకోర్టు మధ్యంతర బెయిల్ మంజూరు చేయడంతో అల్లు అర్జున్ విడుదలయ్యారు. మరోవైపు నాంపల్లి కోర్టు విధించిన రిమాండ్ ముగియడంతో ఆయన వర్చువల్‌గా విచారణకు హాజరయ్యారు. అదే రోజు అల్లు అర్జున్ తరఫు న్యాయవాదులు రెగ్యులర్ బెయిల్ పిటిషన్ దాఖలు చేశారు. దీనిపై విచారణ జరిపిన నాంపల్లి కోర్టు శుక్రవారం తీర్పు వెలువరించింది.

## ఢిల్లీపై ప్రధాని వరాల జల్లు

మొదటి పేజీ తరువాయి...

ప్రాజెక్టులలో ప్రతిబింబిస్తుందని రాసుకొచ్చారు. ఢిల్లీలోని అశోక్ విహార్‌లో మురికివాడల కోసం కొత్తగా నిర్మించిన 1,675 ఫ్లాట్‌లను ప్రధాని మోడీ ప్రారంభించి, అర్హులైన లబ్దిదారులకు స్వాభిమాన్ అపార్ట్‌మెంట్ల తాళాలను అందజేసారు. కొత్తగా నిర్మించిన ఫ్లాట్‌ల ప్రారంభోత్సవం ఢిల్లీ డెవలప్‌మెంట్ అథారిటీ ద్వారా రెండవ విజయవంతమైన ఇన్-సిటు స్లమ్ పునరావాస ప్రాజెక్ట్‌ను పూర్తి చేసింది. ఈ ప్రాజెక్ట్ ముఖ్య లక్ష్యం ఢిల్లీ లోని మురికివాడల నివాసులకు తగిన సౌకర్యాలతో మెరుగైన, ఆరోగ్యకరమైన జీవన వాతావరణాన్ని అందించడం. ఇక ఫ్లాట్స్ నిర్మాణానికి ప్రభుత్వం రూ.25 లక్షలు వెచ్చించగా.. అర్హులైన లబ్దిదారులు మొత్తం సొమ్ములో 7 శాతం లోపే చెల్లించనున్నారు. అలాగే ఢిల్లీ యూనివర్శిటీలో రూ.600 కోట్ల కంటే ఎక్కువ వ్యయంతో మూడు కొత్త ప్రాజెక్టులకు ప్రధాని మోడీ శంకుస్థాపన చేయనున్నారు. ఇది తూర్పు ఢిల్లీలోని సూరజ్మల్ విహార్ లోని తూర్పు క్యాంపస్‌లో ఒక అకడమిక్ బ్లాక్, ద్వారకలోని పశ్చిమ క్యాంపస్‌లో ఒక అకడమిక్ బ్లాక్‌ని కలిగి ఉంటుంది. అలాగే నజఫ్‌గఢ్‌లోని రోషన్‌పురాలోని వీర్ సావర్కర్ కళాశాల భవనం కూడా ఉంది. వీటిలో విద్య కోసం అత్యాధునిక సౌకర్యాలు కల్పించనున్నారు.

## ఐఐటీ ఆవిష్కరణలకు కేంద్ర బిందువు

మొదటి పేజీ తరువాయి...

జవహర్ లాల్ నెహ్రూ ఈ ఆధునిక దేవాలయాలైన ఐఐటీలకి అంకురార్పణ చేశారని డిప్యూటీ సీఎం గుర్తు చేశారు. ఐఐటీ హైదరాబాద్ విద్యాసంస్థ కాదని, ఆవిష్కరణలకు కేంద్ర బిందువని ఆయన కొనియాడారు. ఈ సందర్భంగా ఫ్లోటింగ్ సోలార్‌పై పెట్టుబడులు పెడుతామని, గ్రీన్ హైడ్రోజన్ హబ్‌గా తెలంగాణను మారుస్తామని ఆయన చెప్పుకొచ్చారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర్ రెడ్డి హయాంలో సంగారెడ్డికి ఐఐటీ వచ్చిందని భట్టి గుర్తు చేశారు. వైఎస్ రాజకీయ నేతే కాదు, విజన్ ఉన్న గొప్ప నాయకుడు డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క కొనియాడారు.

### నేను కోరుకుంటే...

## అద్దాల మేడలో ఉండేవాడిని

మొదటి పేజీ తరువాయి...

వస్తువులను వాడారు. దానిపై ఆరోపణలు వస్తున్నాయి. పబ్లిక్ వర్క్స్ శాఖ రిలీజ్ చేసిన ఇన్వెంటరీలో విస్తుపోయే లెక్కలు ఉన్నాయి. సీఎం బంగ్లా కోసం చాలా హైఎండ్ ఎలక్ట్రానిక్ వస్తువుల్ని వాడినట్లు ఉన్నది. దీంతో బీజేపీ, ఆమ్ ఆద్మీ మధ్య రాజకీయ వేడి చెలరేగింది. గత పదేళ్ల నుంచి ఢిల్లీని ఆపద చుట్టేసిందని, అన్నాహజారేను ముందు పెట్టి, కొందరు నిజాయితీలేని వాళ్లు ఢిల్లీని ఆపదలోకి నెట్టేశారని, ఆప్ పార్టీ ఢిల్లీపై ఆపదలా పడి, మొత్తం దోచేసుకుంటోందని ప్రధాని విమర్శించారు. రాజకీయ, ఆర్థిక స్థిరత్వానికి ఇండియా సింబల్‌గా మారిందన్నారు. 2025లో భారత పాత్ర మరింత బలపడిందన్నారు. ఈ ఏడాది ప్రపంచ పట్టికలో ఇండియాను మరింత ఉన్నత స్థానంలో నిలపాలన్నారు. ఇండియాను అతిపెద్ద ఉత్పత్తి దేశంగా మార్చాలన్నారు. ఢిల్లీ అభివృద్ధికి ఇది చాలా ముఖ్యమైన రోజు అని ప్రధాని మోదీ తన ట్వీట్‌లో వెల్లడిరచారు. జుగ్గి-జోప్రి అర్బన్ రీడెవలప్‌మెంట్ ప్రాజెక్టుకు చెందిన 1675 ఫ్లాట్లను ప్రధాని మోదీ ఆవిష్కరించారు. అశోక్ విహార్ ఏరియాలోని స్వాభిమాన్ అపార్ట్‌మెంట్‌లో నిర్మించిన ఈబ్ల్యూఎస్ ఫ్లాట్లకు చెందిన లబ్ధిదారులకు ఇంటి తాళాలు అందజేశారు.

# పాతబస్తీలో మెట్రో పనులు షురూ



మొదటి పేజీ తరువాయి...

చేస్తున్నారు. రెండో దశ విస్తరణలో భాగంగా ఎంజీబీఎస్ నుంచి చాంద్రాయణగుట్ట వరకు 7.5 కిలోమీటర్ల పనులను రాష్ట్ర ప్రభుత్వం మొదటి ప్రాధాన్యతగా పరిగణిస్తోంది. రూ.2,741 కోట్లతో ఈ కారిడార్‌ను పూర్తి చేసేందుకు సిద్ధమైంది. దారుల్‌షిఫా, అలిజాకోట్ల, హరిబౌలి, మీర్ మోమిన్‌దైరా, లాల్‌దర్వాజా మోడ్, అలియాబాద్ జెండా, ఫలక్‌నుమా మీదుగా చేపడుతున్న నిర్మాణంలో 1,100 ఆస్తులు కోల్పోతున్నట్లు హెచ్‌ఏఎంఎల్ అధికారులు గతంలోనే ప్రకటించారు. వీటికి సంబంధించి హైదరాబాద్ జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి దశలవారీగా నోటిఫికేషన్ జారీ చేశారు. ఆస్తులు కోల్పోతున్న వారికి గజానికి రూ.81 వేలు ఇస్తున్నట్లు ఇటీవల హెచ్‌ఏఎంఎల్, రెవెన్యూ అధికారులు ప్రకటించారు. దీనికి అంగీకరించే వారు రసూల్‌పురాలోని మెట్రో భవన్‌కు వచ్చి డాక్యుమెంటేషన్‌ను పూర్తి చేసుకోవాలని సూచించారు. దీంతో పాత బస్తీలోని ఆయా ప్రాంతాలకు చెందిన బాధితులు పది రోజులుగా మెట్రో భవన్‌కు తరలివెళ్తూ ఆ ప్రక్రియను పూర్తి చేసుకుంటున్నారు. ఇప్పటివరకు 189 ఆస్తులకు సంబంధించి యజమానులు సమ్మతి లేఖలు ఇచ్చినట్లు ఓ అధికారి తెలిపారు. మరో నాలుగు రోజుల్లో 300 మంది వచ్చే అవకాశం ఉందని చెప్పారు. హైదరాబాద్ కలెక్టరేట్‌లో మంత్రులు, ఎంపీ చేతుల మీదుగా బాధితులకు చెక్కులు పంపిణీ చేసిన మరుసటి రోజు నుంచే పాత బస్తీలో కూల్చివేతలు ప్రారంభించనున్నట్లు తెలుస్తోంది. ఈ మేరకు హెచ్‌ఏఎంఎల్ అధికారులు ఏర్పాట్లు చేసుకుంటున్నారు. తొలి విడతలో 50 మందికి కలెక్టరేట్‌లో చెక్కులు పంపిణీ చేసి, మిగతా వారికి మెట్రోభవన్‌కు పిలిచి అందజేయనున్నారు. చెక్కులు తీసుకున్నవారి ఆస్తులను వరుసగా తొలగించనున్నారు.

### 25 ఏళ్లకు సరిపడా...

## గ్రేటర్‌లో నీటి వ్యవస్థ

మొదటి పేజీ తరువాయి...

ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతికుమారి, మున్సిపల్ శాఖ ముఖ్య కార్యదర్శి దానకిషోర్, ప్రత్యేక ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు, నీటిపారుదల శాఖ ముఖ్య కార్యదర్శి రాహుల్ బొజ్జా, హెచ్ఎండబ్ల్యుఎస్ ఎండీ అశోక్ రెడ్డి, జీహెచ్ఎంసీ కమిషనర్ ఇలంబర్తి, ముఖ్యమంత్రి ప్రత్యేక కార్యదర్శి అజిత్ రెడ్డి ఈ సమావేశంలో పాల్గొన్నారు. ప్రస్తుతం హైదరాబాద్ సిటీలో ఉన్న జనాభాకు సరిపడే తాగునీటిని సరఫరా చేస్తున్నామని, మొత్తం ఇంటింటికీ తాగునీటితో పాటు సీవరేజీ సౌకర్యం చేస్తున్నట్లు సీఎంకు అధికారులు నివేదించారు. మంజీరా, సింగూరు, గోదావరి, కృష్ణా నుంచి సిటీకి ప్రస్తుతం నీటి సరఫరా జరుగుతోందని, గోదావరి ఫేజ్ 2 ద్వారా మరింత నీటిని తెచ్చుకొని ఉస్మాన్ సాగర్, హిమాయత్ సాగర్ వరకు తాగునీటి సరఫరాకు డిజైన్ చేసిన ప్రాజెక్టుపై సమావేశంలో చర్చ జరిగింది. హైదరాబాద్ తాగునీటి అవసరాలకు నిర్దేశిరచిన గోదావరి ఫేజ్ 2 ప్రాజెక్టుకు మల్లన్నసాగర్ నుంచి నీటిని తీసుకోవాలా, కొండపోచమ్మ సాగర్ ను నీటి వనరుగా ఎంచుకోవాలా అనే అంశంపై సమావేశంలో చర్చించారు. కన్సల్టెన్సీ ఏజెన్సీలు ఇచ్చిన రిపోర్టుతో పాటు నీటి లభ్యత ఎక్కువగా ఉండటం, లిఫ్టింగ్ వ్యయాన్ని దృష్టిలో పెట్టుకొని మల్లన్న సాగర్ నుంచి తాగునీరు తీసుకోవాలని నిర్ణయించారు. గతంలో ప్రతిపాదించిన 15 టీఎంసీలకు బదులు, సిటీ అవసరాల దృష్ట్యా 20 టీఎంసీల నీటిని తెచ్చుకునేలా మార్పులకు ఆమోదం తెలిపారు. ఈ సందర్భంగా హైదరాబాద్ జలమండలి ఆదాయ వ్యయాల నివేదికను ఎండీ అశోక్ రెడ్డి పవర్ పాయింట్ ప్రజంటేషన్ ద్వారా సీఎంకు వివరించారు. జలమండలికి వచ్చే ఆదాయం ఉద్యోగుల జీతభత్యాలకు, తాగునీటి సరఫరా నిర్వహణ ఖర్చులకు సరిపోతుందని వివరించారు. వివిధ ప్రభుత్వ విభాగాలు, కార్యాలయాల నుంచి దాదాపు రూ. 4,300 కోట్ల బకాయిలు రావాల్సి ఉన్నాయని, కరెంటు బిల్లులకు జలమండలి దాదాపు రూ.5,500 కోట్లు బాకీ పడిరదని, రూ.1,847 కోట్లు గతంలో తీసుకున్న అప్పులున్నాయని, దాదాపు రూ. 8,800 కోట్ల రెవిన్యూ లోటు ఉందని వివరించారు. ఆదాయ వ్యయాలు ఆశాజనకంగా లేవని, వీటిని అధిగమించేందుకు ఆర్థిక శాఖ సమన్వయంతో తక్షణ



కార్యాచరణ ప్రణాళికను రూపొందించుకోవాలని ముఖ్యమంత్రి ఆదేశించారు. జలమండలి తమ సొంత ఆదాయాన్ని పెంచుకునే మార్గాలను అన్వేషించాలని, అందుకు అనుసరించాల్సిన విధానాలను అధ్యయనం చేయాలని సూచించారు. ఇప్పటికే 20 వేల లీటర్ల నీటిని సిటీలో ఉచితంగా సరఫరా చేస్తున్నందున, ఇతర కనెక్షన్ల నుంచి రావాల్సిన నల్లా బిల్లు బకాయిలు క్రమం తప్పకుండా వసూలయ్యేలా చూడాలని అన్నారు. జలమండలి కొత్తగా చేపట్టే ప్రాజెక్టులకు అవసరమయ్యే నిధులను సమకూర్చుకోవాలని, తక్కువ వడ్డీతో రుణాలు తెచ్చుకునే ప్రత్యామ్నాయాలను ఎంచుకోవాలని ముఖ్యమంత్రి సూచించారు. అందుకు వీలుగా ప్రాజెక్టు డీపీఆర్ లు తయారు చేయించాలని చెప్పారు. ంజీరా నుంచి 1965 నుంచి సిటీలో పలు ప్రాంతాలకు నీటిని సరఫరా చేస్తున్న పైపు లైన్లకు కాలం చెల్లిందని, దీంతో రిపేర్లు వస్తే దాదాపు పది నుంచి 15 రోజులు నీటి సరఫరా నిలిచిపోతోందని అధికారులు సీఎంకు వివరించారు. ఈ పాత లైను వెంబడి ప్రత్యామ్నాయంగా మరో అధునాతన లైన్ నిర్మించేలా కొత్త ప్రాజెక్టు చేపట్టాలని ముఖ్యమంత్రి ఆదేశించారు. అవసరమైతే కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న జల జీవన్ మిషన్ ద్వారా నిధులు తెచ్చుకునేందుకు వీలుగా ప్రాజెక్టు రిపోర్టు తయారు చేయాలని ముఖ్యమంత్రి ఆదేశించారు.

## ఒడిశా గవర్నర్‌గా కంభంపాటి ప్రమాణ స్వీకారం

న్యూఢిల్లీ జనవరి 3 (నిఘా న్యూస్): ఒడిశా గవర్నర్‌గా కంభంపాటి హరిబాబు శుక్రవారం ప్రమాణ స్వీకారం చేశారు. ఆయన చేత ఒడిశా హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి చక్రధారి శరణ్ సింగ్ ప్రమాణం చేయించారు. రాజధాని భువనేశ్వర్‌లోని రాజ్‌భవన్‌లో జరిగిన ఈ కార్యక్రమంలో ముఖ్యమంత్రి మోహన్ చరణ్, మాజీ సీఎం నవీన్ పట్నాయక్, రాష్ట్ర మంత్రులు, ఎమ్మెల్యేలు, ఎంపీలు, బీజేపీ నేతలు పాల్గొన్నారు.కాగా, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి చెందిన కంభంపాటి హరిబాబు 2021 జులైలో తొలిసారి మిజోరం గవర్నర్‌గా నియమితులైన విషయం తెలిసిందే. ఒడిశా గవర్నర్ రఘుబర్‌దాస్ రాజీనామాతో ఆయన స్థానంలో కంభంపాటి హరిబాబును నియమిస్తూ గతేడాది డిసెంబర్‌లో కేంద్రం ప్రకటించింది. అదేవిధంగా కేంద్ర హోంశాఖ మాజీ కార్యదర్శి అజయ్ కుమార్ భల్లా శుక్రవారం మణిపూర్ గవర్నర్‌గా ప్రమాణ స్వీకారం చేశారు. రాజ్‌భవన్‌లోని దర్బార్ హాల్‌లో ప్రమాణ స్వీకారోత్సవ కార్యక్రమం జరిగింది. దేశంలోని ఐదు రాష్ట్రాలకు కేంద్రం గవర్నర్లను నియమించిన విషయం తెలిసిందే. బీహార్ గవర్నర్‌గా ఆరిఫ్ మొహమ్మద్ ఖాన్, కేరళ గవర్నర్‌గా రాజేంద్ర విశ్వనాథ్ అర్లేకర్, ఒడిశా గవర్నర్‌గా కంభంపాటి హరిబాబు, మిజోరం గవర్నర్‌గా జనరల్ విజయ్ కుమార్ సింగ్, మణిపూర్ గవర్నర్‌గా కేంద్ర హోంశాఖ మాజీ కార్యదర్శి అజయ్ కుమార్ భల్లాను నియమించింది. ఈ మేరకు గత నెల 24న రాష్ట్రపతి భవన్ ప్రకటన విడుదల చేసిన విషయం తెలిసిందే.

## నాలెడ్జ్ ఎకానమీలో ఉన్నత స్థితికి ఎదగాలి

హైదరాబాద్ జనవరి 3 (నిఘా న్యూస్): నాలెడ్జ్ ఎకానమీలో తెలుగు వారు మరింత ఉన్నత స్థితికి ఎదగాలని ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు అన్నారు. ఏఐ, డీప్ టెక్నాలజీని తెలుగువాళ్లు అందిపుచ్చుకోవాలన్నారు. హైదరాబాద్‌లోని హెచ్ఐసీసీ వేదికగా ఏర్పాటు చేసిన ప్రపంచ తెలుగు సమాఖ్య 12వ ద్వైవార్షిక మహాసభలను చంద్రబాబు జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్టీఆర్ చేతుల మీదుగా తొలిసారి ప్రపంచ తెలుగు సమాఖ్య మహాసభలు ప్రారంభమయ్యాయని గుర్తు చేశారు. 'అనంతపురం నుంచి ఆదిలాబాద్ వరకు..శ్రీకాకుళం నుంచి పాలమూరు వరకు ఎక్కడ ఉన్నా తెలుగువారంతా ఒక్కటే,అదే తెలుగుజాతి. తెలంగాణ, ఏపీ, ఆస్ట్రేలియా, అమెరికా ప్రపంచ నలుమూలల నుంచి ఇక్కడకు వచ్చారు. వివిధ దేశాల సమాఖ్యల అధ్యక్షులు వచ్చారు. నా జీవితంలో ఇది ఎంతో సంతోషకరమైన రోజు. ప్రతి రెండేళ్లకు ఒకసారి ఈ ఉత్సవాలు నిర్వహించుకుంటున్నాం. తెలుగు భాష, సంప్రదాయాలు, సంస్కృతిపై ఇష్టం, గౌరవంతో ప్రపంచ నలుమూలల నుంచి ఈ కార్యక్రమానికి వచ్చారు. నిజం చెప్పాలంటే.. ఏపీ, తెలంగాణలో ఉండే తెలుగువారికంటే భాష, సంప్రదాయాలను కాపాడేది విదేశాల్లో ఉండే తెలుగువారేనని అన్నారు. 'ఏం చేయాలన్నా ఒక దూరదృష్టి ఉండాలి. ఒక నిర్దుష్టమైన ఆలోచన ఉండాలి. భవిష్యత్‌లో జరగబోయే విషయాలను మనం ముందుగానే ఆలోచించాలి. తగిన విధంగా ముందుకు వెళ్లగలిగితే ఏదైనా సాధ్యమే. దేశంలోనే అత్యధిక తలసరి ఆదాయం ఉన్న రాష్ట్రం తెలంగాణ. 25 సంవత్సరాల్లో ఇది సాధ్యమైంది. తెలుగువారు ఎక్కడున్నా రాణిస్తున్నారు. 1996లో ఐటీకి ప్రాధాన్యత ఇచ్చాను. ఐటీ తిండి పెడుతుందా అని అప్పట్లో ఎంతో మంది హేళన చేశారు. సెల్‌ఫోన్లు ప్రమోట్ చేస్తే.. ఏమన్నా ఉపయోగమా అని ప్రశ్నించారు. కానీ ఈరోజు నాలెడ్జ్ ఎకానమీలో తెలుగువారు దూసుకెళ్తున్నారు. ఐటీలో రాణిస్తున్నవారు తెలుగు రాష్ట్రాల్లో పెట్టుబడులు పెట్టాలి. ఆనాడు తెదేపా ప్రభుత్వం వేసిన పునాది కారణంగానే ఇక్కడ ఆదాయం పెరిగింది. చదువు, సంపద, జనాభాకు అవినాభావ సంబంధం ఉంటుంది. కొన్ని దేశాల్లో జనాభా రేటు తగ్గిపోతోంది. జపాన్, జర్మనీ దేశాలు భారతీయుల వైపు చూస్తున్నాయన్నారు. 'దేశ విదేశాల్లో తెలుగువారు గొప్పగా రాణిస్తున్నారు. తెలుగువారు ఎక్కడున్నా పరస్పరం సహకరించుకోవాలి. ఐక్యంగా ఉండి ఉన్నత స్థానాలకు ఎదగాలి. ఏ ఏ రంగాల్లో అవకాశాలు ఉన్నాయో తెలుగువారికి బాగా తెలుసు. విజన్ 2047తో ముందుకెళ్తున్నాం. 2047 నాటికి మనం ప్రపంచంలోనే మొదటి, రెండో స్థానంలో ఉంటాం. చిన్న ఆలోచనతో అనేక మంది తెలుగువారు కోటీశ్వరులు అయ్యారు. చిన్న ఆలోచనతో ర్యాపిడోను స్థాపించి గొప్పగా రాణించారు. కో-వర్కింగ్ స్పేస్ ద్వారా వేలమందికి ఉపాధి కల్పిస్తున్నారు. వినూత్నంగా ఆలోచిస్తే మరింత రాణిస్తారు. జీరో పావర్టీ మన లక్ష్యం కావాలి. 90 దేశాలకు కరోనా వ్యాక్సిన్ అందించిన ఘనత మనది. టాప్-10లో ఉన్న తెలుగు పారిశ్రామికవేత్తలు ఇతరులకు మెంటార్‌గా ఉండాలి. ఎక్కడున్నా ఎలా ఉన్నా పుట్టిన రాష్ట్రాన్ని మర్చిపోవద్దు. ఇప్పుడు చేయాల్సింది హార్డ్ వర్క్ కాదు. స్మార్ట్ వర్క్ టెక్నాలజీని సరిగా వినియోగించుకుంటే ప్రపంచాన్ని జయించవచ్చు. తెలుగు వారికి గౌరవం తెచ్చిన నాయకుడు ఎన్టీఆర్. తెలుగు భాషకు గిడుగు రామ్మూర్తి ఎంతో సేవ చేశారు. తెలుగు భాష వికాసానికి రామోజీరావు ఎంతో కృషి చేశారని చంద్రబాబు అన్నారు. ప్రపంచవ్యాప్తంగా ఉన్న తెలుగు వారిని సంఘటిత పరిచి తెలుగు భాష, సాహిత్యం, సంస్కృతి, కళలు, సంప్రదాయ విలువలు, తెలుగు జాతి వారసత్వ సంపదను పరిపుష్టం చేస్తూ నేటితరం, భావితరాలకు అందించే లక్ష్యంతో సమావేశాలు, చర్చలు, సమాలోచనలు, కళా ప్రదర్శనలు నిర్వహించనున్నారు. వివిధ రంగాలకు చెందిన తెలుగు ప్రముఖులు, సినీ నటులు, విదేశాల్లో ఉన్న తెలుగు సంఘాల ప్రతినిధులు ఈ మహాసభలకు హాజరయ్యారు. 5వ తేదీన జరిగే ముగింపు వేడుకలకు తెలంగాణ ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్‌రెడ్డి హాజరు అవుతారని సమాఖ్య అధ్యక్షురాలు ఇందిరాదత్ తెలిపారు. ప్రపంచ తెలుగు సమాఖ్యకు 1993లో శ్రీకారం చుట్టారు. తొలి మహాసభలు 1996లో హైదరాబాద్‌లో జరిగాయి. దాదాపు 30 ఏళ్లకు మళ్లీ ఇప్పుడు రెండోసారి నగరంలో నిర్వహిస్తున్నారు. రెండేళ్లకు ఒకసారి తెలుగు మహాసభలను విజయవంతంగా నిర్వహించారు. హైదరాబాద్‌తో పాటు విజయవాడ, విశాఖపట్నం, బెంగళూరు, చెన్నై, ఢిల్లీ, సింగపూర్, దుబాయ్, మలేసియాలలో మహాసభలు జరిగాయి.

### రీజినల్ రింగ్ రోడ్డుపై

## సీఎం రేవంత్ సమీక్ష

హైదరాబాద్ జనవరి 3 (నిఘా న్యూస్): సచివాలయంలో రీజనల్ రింగ్ రోడ్డు, ఆర్ అండ్ బీ, నేషనల్ హైవే ప్రాజెక్టులపై అధికారులతో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సమీక్షించారు.ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, మంత్రులు కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి, ఉత్తమ్ కుమార్ రెడ్డి, కొండా సురేఖ, సీతక్క, సీఎం సలహాదారు వేం నరేందర్ రెడ్డి, తెలంగాణ రాష్ట్ర రోడ్ డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్ మల్ రెడ్డి రాంరెడ్డి, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతికుమారి, ఉన్నతాధికారులు హాజరయ్యారు.

## చదువుల తల్లి సాయిత్రిబాయి పూలే

హైదరాబాద్ జనవరి 3 (నిఘా న్యూస్): ప్రతి ఒక్కరూ చదువుల తల్లి, భారతదేశపు మొట్టమొదటి మహిళా ఉపాధ్యాయురాలు, సంఘ సంస్కర్త సావిత్రిబాయి పూలేని ఆదర్శంగా తీసుకోవాలని సీఎం రేవంత్‌రెడ్డి కోరారు. ఆమె విద్యాభివృద్ధికి కెంతో కృషి చేశారని కొనియాడారు. ఆ రోజుల్లోనే మహిళా సాధికారిత కోసం ఎంతో కృషి చేశారని అన్నారు. శుక్రవారం ఆమె జయంతి సందర్భంగా సీఎం రేవంత్ రెడ్డి ఆ మహనీయురాలికి నివాళులు అర్పించారు. జూబ్లీహిల్స్‌లోని సీఎం నివాసంలో సావిత్రీ బాయి పూలే చిత్రపటానికి పూల మాలలు వేసి నివాళులు అర్పించారు. సామాజిక అసమానతలు, లింగ వివక్ష వంటి అనేక సామాజిక రుగ్మతలపై సావిత్రీబాయి పూలే అనేక పోరాటాలు చేశారని సీఎం రేవంత్ రెడ్డి కొనియాడారు. సమాజ హితం కోసం ఆ మహనీయురాలు చేసిన సేవలు భవిష్యత్ తరాలకు స్ఫూర్తిదాయకమన్నారు. కాగా, మహిళలు, ఆడపిల్లల చదువు కోసం చేసిన విశేష సేవలకు గానూ ప్రతి ఏటా జనవరి 3న వారి సేవలు స్మరించుకుంటూ అధికారికంగా టీచర్స్ డే నిర్వహించాలని రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాలు జారీ చేసింది.

### మంత్రివర్గ విస్తరణ

## మరింత ఆలస్యం

మొదటి పేజీ తరువాయి...

అయ్యే అవకాశాలు కన్పిస్తున్నాయి. డిసెంబరు ఆఖరులోగా జరిగే అవకాశం ఉందంటూ మంత్రులు సైతం ప్రకటనలు చేయడం. అధిష్ఠానంతో చర్చలు. విస్తరణ ఉంటుందని అంతా భావించినా, తాజా పరిణామాలను బట్టి అలాంటి పరిస్థితులు కనిపించడం లేదు. కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ ప్రస్తుతం విదేశీ పర్యటనలో ఉండటం, ఈ నెల మూడో వారంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సైతం విదేశీ పర్యటనకు వెళ్లటం, ఆ తర్వాత ఫిబ్రవరిలో బడ్జెట్ సమావేశాలు ఉన్నాయి. ఈ నేపథ్యంలో జనవరిలో మంత్రివర్గ విస్తరణకు అవకాశాలు తక్కువేనని కాంగ్రెస్ ముఖ్యనేతలు అభిప్రాయపడుతున్నారు. దీంతో పార్టీ కోసం పని చేసిన ఆశావహులు తీవ్ర నిరాశలో కూరుకు పోతున్నారు. ప్రతి పనికి ఢిల్లీ అధిష్ఠానంపై ఆధారపడటంపై అసంతృప్తిని వ్యక్తం చేస్తున్నారు. రాష్ట్రంలో పాలన పడకేయడంతో ప్రజలు ఎక్కడికక్కడ నిలదీస్తుంటే సమాధానం చెప్పలేక పోతున్నామని కాంగ్రెస్ నాయకులు వాపోతున్నారు.

### సంపద సృష్టించడం...

## ప్రజలకు పంచడమే ధ్యేయం

మొదటి పేజీ తరువాయి...

కార్యక్రమంలో సీఎం పాల్గొన్నారు. ఈ సందర్భంగా సీఎం మాట్లాడుతూ 'స్వామీజీని దర్శించుకోవడం నా అదృష్టంగా భావిస్తున్నా. సచ్చిదానంద స్వామీజీ ఆశీస్సులు తీసుకున్నా. సమాజహితం కోసమే సచ్చిదానంద పనిచేస్తున్నారు. నా కష్టాలు తొలగాలని పూజలు చేసి నాకు ప్రసాదం అందించారు. ఆధ్యాత్మిక భావన మనలో ఉండాలి. ఎప్పుడూ యథార్థాన్ని చెప్పే పరిస్థితిలో మనం ఉండాలి. భగవంతుడి ఆశీస్సులు కూడా తోడుగా ఉండాలి. రాష్ట్రంలో ప్రతి ఒక్కరూ ఆర్థికంగా ఎదగాలి. పేదరికం పూర్తిగా పోవాలి. ప్రజలు సంతోషంగా ఉండాలని నేను కోరుకుంటున్నా. ఆ దిశగా కృషి చేస్తాం. ప్రజలు నాపై నమ్మకం పెట్టుకోవాలి.. రాష్ట్రాన్ని స్వర్ణాంధ్ర వైపు తీసుకెళ్లే బాధ్యత నేను తీసుకుంటాను' అని చంద్రబాబు అన్నారు. గణపతి సచ్చిదానందస్వామి మాట్లాడుతూ.. 'కృష్ణానది ఒడ్డున జరిగిన సభను మర్చిపోలేను. చంద్రబాబు కర్మ యోగి.. ఆయన సంకల్పించిన పనులు నిర్విఘ్నంగా జరుగుతాయి. చంద్రబాబు సారథ్యంలో రాష్ట్రం సుభిక్షంగా ఉండటమే కాకుండా స్వర్ణాంధ్ర సాకారం కావడం తథ్యం. ఆయనకు కనకదుర్గమ్మ ఆశీస్సులు ఉండాలని కోరుకుంటున్నానని తెలిపారు.

## ఇది ప్రజాప్రభుత్వం కాదు.. కోతల ప్రభుత్వం

**రైతు భరోసాపై మరోమారు మోసం చేసే యత్నం**

**మండిపడ్డ కేంద్రమంత్రి కిషన్ రెడ్డి**

హైదరాబాద్ జనవరి 3 (నిఘా న్యూస్): ఇది ప్రజా ప్రభుత్వం కాదు.. ప్రజలను మోసం చేసే ప్రభుత్వమని కాంగ్రెస్ ప్రభుత్వం మరోసారి బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు, కేంద్రమంత్రి కిషన్ రెడ్డి తీవ్ర విమర్శలు చేశారు. శుక్రవారం ఆయన మీడియాతో మాట్లాడుతూ.. కాంగ్రెస్ చేతల ప్రభుత్వం కాదు మాటల ప్రభుత్వం, కోతల ప్రభుత్వమని మండిపడ్డారు. రైతు భరోసా లో కోతలు పెట్టే కుట్రలు చేస్తున్నారని ఆయన అన్నారు. రైతులు, రైతు కూలీలు, కౌలు రైతులు ఎందరు ప్రభుత్వం దగ్గర డేటా ఉందని, దద్దమ్మ ప్రభుత్వం రైతుల నుండి దరఖాస్తులు ఎందుకు అని ఆయన ప్రశ్నించారు. ఫసల్ భీమా ఊసే లేదు.. రైతు భరోసా కింద ఒక్క రూపాయి కూడా ఇవ్వలేదని కిషన్ రెడ్డి విమర్శించారు. రైతుల మీద అక్రమ కేసులు పెట్టీ? రైతులకు సంకెళ్లు వేస్తున్నది కాంగ్రెస్ ప్రభుత్వమని, అప్పుడు బీఆర్ఎస్ రైతులకు సంకెళ్లు వేస్తే ఇప్పుడు కాంగ్రెస్ సర్కారు వేస్తుంది సంకెళ్ళు అని ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. కేంద్ర ప్రభుత్వం తెలంగాణ రైతులకు అండగా ఉందని, నవంబర్ 30 న నాలుగో విడత రుణమాఫీ చేస్తున్నట్టు రేవంత్ రెడ్డి ప్రకటించారన్నారు కిషన్ రెడ్డి. ఆ డబ్బులు ఇంకా రైతుల అకౌంట్ లలో చేరలేదని, ఇంకా నాలుగు సంవత్సరాలు అయిన రుణమాఫీ కాదని ఆయన సెటైర్లు వేశారు.

# జీవితాంతం మహిళల కోసం కృషి చేసిన సావిత్రిబాయి



**రామంతాపూర్, జనవరి 3 (నిఘా న్యూస్):** రామంతాపూర్ మహాత్మ జ్యోతిరావు పూలే సేవా సంఘం అధ్యక్షులు బుర్ర మహేందర్ ముదిరాజ్ ఆధ్వర్యంలో శుక్రవారం రామంతాపూర్ ముదిరాజ్ సంఘం వద్ద సావిత్రి జ్యోతిరావు పూలే 194వ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. సావిత్రి జ్యోతిరావు పూలే చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మహిళ ఉపాధ్యాయుల దినోత్సవంగా సావిత్రిబాయి పూలే జయంతిని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అధికారికంగా ప్రకటించిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కి ధన్యవాదాలు తెలియజేశారు. తొలి మహిళా ఉపాధ్యాయిని సావిత్రిబాయి పూలే సామాజిక విప్లవకారిణి, మనదేశపు తొలి ఉపాధ్యాయినిగా చరిత్రలో చిరస్మరణీయ స్థానం సంపాదించుకున్న మహోన్నత మహిళ, రచయిత సావిత్రిబాయిపూలే, మహాత్మజ్యోతిరావు పూలే భార్యగానే అందరికీ తెలుసునని ఆమె మహిళా ఉద్యమ గొంతుక అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర గంగపుత్ర సంఘం అధ్యక్షులు దీటి మల్లయ్య, రామంతపూర్ మున్నూరు కాపు సంఘం అధ్యక్షులు ఎం.జగదీష్, బుర్ర నరసింహ, కే.లక్ష్మణ్, జి.సురేష్, ఎస్.మల్లేష్ యాదవ్, రంజిత్ కుమార్, జి.శివశంకర్ తదితరులు పాల్గొని సావిత్రి జ్యోతిరావు పూలే చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు.

# నూతన సంవత్సరంలో భువనగిరి అభివృద్ధి చెందాలి

### ఎమ్మెల్యేను సన్మానించిన వాకిటి అనంతరెడ్డి



**వలిగొండ, జనవరి 3 (నిఘా న్యూస్):** యాదాద్రి భువనగిరి జిల్లా భువనగిరి శాసనసభ్యులు కుంభం అనిల్ కుమార్ రెడ్డికి కాంగ్రెస్ పార్టీ యాదాద్రి భువనగిరి జిల్లా ఉపాధ్యక్షులు వాకిటి అనంతరెడ్డి శుక్రవారం నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. అలాగే ఎమ్మెల్యే అనిల్ కుమార్ రెడ్డిని శాలువాతో సన్మానించారు. ఈ సందర్భంగా వాకిటి అనంతరెడ్డి మాట్లాడుతూ నూతన సంవత్సరంలో ఎమ్మెల్యే అనిల్ కుమార్ రెడ్డి భువనగిరి నియోజకవర్గాన్ని అభివృద్ధి పథంలో తీసుకు వెళ్లాలని ఆకాంక్షించారు.

# మృతుడి కుటుంబానికి జనసేన సాయం



**వలిగొండ, జనవరి 3 (నిఘా న్యూస్):** వలిగొండ మండలం గోపరాజు పల్లి గ్రామానికి చెందిన చిత్తాపురం ప్రాదేశిక సభ్యులు నీలం లలిత భర్త కీర్తిశేషులు నీలం బాబురావు ఇటీవల అకాల మరణం పట్ల జనసేన పార్టీ మండల నాయకులు మేడి కుమార్ వారి కుటుంబాన్ని పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలియజేస్తూ వారి కుటుంబానికి 10 వేల రూపాయలు ఆర్థిక సాయం అందజేశారు ఈ కార్యక్రమంలో కుటుంబ సభ్యులు బంధుమిత్రులు పాల్గొన్నారు.

# అర్హతలే ప్రామాణికంగా ఇందిరమ్మ ఇళ్లు అందజేత

### ఉప్పల్ కార్పొరేటర్ రజితా రెడ్డి



**ఉప్పల్ జనవరి 3 (నిఘా న్యూస్):** రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఇందిరమ్మ ఇళ్ల పథకాన్ని అమలు చేసేందుకు అందరూ కృషి చేయాలని ఉప్పల్ కార్పొరేటర్ రజితా రెడ్డి పేర్కొన్నారు. ఇందిరమ్మ ఇళ్ల పథకం కింద అర్హులకు మాత్రమే ఇచ్చే విధంగా చూసుకోవాలని సూచించారు. ఉప్పల్ వార్డు ఆఫీస్ లో మున్సిపల్ అధికారులు, కాంగ్రెస్ కార్యకర్తలతో రజితా రెడ్డి శుక్రవారం సమావేశాన్ని నిర్వహించారు. పథకానికి సంబంధించి అర్హులు ఎంపిక విషయంలో అధికారులకు తోడుగా కాంగ్రెస్ కార్యకర్తలు కూడా ఉండాలని కార్పొరేటర్ సూచించారు. రాజకీయాలకు అతీతంగా, అర్హతలే ప్రామాణికంగా ఇందిరమ్మ ఇళ్లకు లబ్ధిదారుల ఎంపిక జరగాలని రజిత రెడ్డి ఆదేశించారు. లబ్ధిదారులు ఎంపికకు సంబంధించిన సర్వేను సైతం వేగవంతంగా చేయాలని జిహెచ్ఎంసి అధికారులకు సూచించారు.

# పాకాలలో జడ్పిటిసి జన్మదిన వేడుకలు



**చంద్రగిరి, జనవరి 3 (నిఘా న్యూస్):** చంద్రగిరి నియోజకవర్గం పాకాల మండలం పాకాలలో శుక్రవారం పాకాల జడ్పిటిసి నంగా పద్మజా రెడ్డి జన్మదిన వేడుకలు టిడిపి నాయకులు నంగా బాబు రెడ్డి సమక్షంలో ఘనంగా నిర్వహించారు. జడ్పిటిసి కార్యాలయంలో పలువురు అభిమానులు, కార్యకర్తలు మధ్య కేక్ కట్ చేసి అందరికీ పంచిపెట్టారు. జన్మదినం సందర్భంగా పద్మజా రెడ్డికి పుష్పగుచ్చం అందజేసి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా అనాథలకు అన్నం ప్యాకెట్లను పంపిణీ చేశారు.

# సావిత్రి బాయి ఆశయాల సాధనకు ప్రభుత్వం కట్టుబడి ఉంది

- షాద్ నగర్ ఎమ్మెల్యే, రాష్ట్ర ప్రభుత్వ రంగ సంస్థల చైర్మన్ వీర్లపల్లి శంకర్
- ప్రజా, ఉద్యోగ జెఎసి, బీసీ సంఘాలు నివాళులు



**షాద్ నగర్, జనవరి 3 (నిఘా న్యూస్):** గొప్ప మార్పులకు సావిత్రీబాయి పూలే పునాది వేశారని, మహిళా విద్యకు ప్రాధాన్యం కల్పించారని షాద్ నగర్ ఎమ్మెల్యే, రాష్ట్ర ప్రభుత్వ రంగ సంస్థల చైర్మన్ వీర్లపల్లి శంకర్ అన్నారు. రంగారెడ్డి జిల్లా షాద్ నగర్ పట్టణంలో కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కొంకల్ల చెన్నయ్య ఆధ్వర్యంలో నివాళులు అర్పించారు. స్థానిక ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ తోపాటు ప్రజా ఉద్యోగ సంఘాలతో పాటు బీసీ సంఘం నేతలు హాజరై సావిత్రిబాయి పూలేలకు పెద్ద ఎత్తున పూల మాలలతో ఘన నివాళి అర్పించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ మాట్లాడుతూ సాంఘిక సమానత్వం కోసం జీవితాంతం కృషి చేసిన సావిత్రిబాయి పూలే జయంతిని మహిళా ఉపాధ్యాయ దినోత్సవంగా జరుపుకోవాలని రాష్ట్ర ప్రభుత్వం గురువారం ఉత్తర్వులు జారీ చేసిందని సావిత్రిబాయి పూలే ఆశయాల సాధనకు తమ ప్రజా ప్రభుత్వం కట్టుబడి ఉందని ఈ సందర్భంగా పేర్కొన్నారు. అణచివేతకు గురైన వర్గాలకు న్యాయం అందించేందుకు జీవితాన్ని అర్పించారని కొనియాడారు. లింగ వివక్ష, కుల అసమానతలపై ఆమె చేసిన పోరాటం ప్రతి ఒక్కరికి స్ఫూర్తిదాయకమన్నారు. సావిత్రీబాయి ఆశయాల సాధనకు తమ ప్రభుత్వం నిరంతరం కృషి చేస్తుందని శంకర్ తెలిపారు. ఆడబిడ్డలకు అన్ని రంగాల్లో ఉద్యోగ అవకాశాలను కల్పించేందుకు వీలుగా వారిలో నైపుణ్యాల వృద్ధికి పలు కార్యక్రమాలు చేపట్టామని తెలిపారు. బీసీల సామాజిక, రాజకీయ అభ్యున్నతి కోసమే రాష్ట్రంలో సమగ్ర ఇంటింటి సర్వేను పూర్తి చేశామన్నారు. మహిళలను విద్యావంతులను చేయడానికి సావిత్రిబాయి పూలె ఎంతో శ్రమించారని, ఆమె త్యాగానికి, కృషికి గుర్తింపుగా రాష్ట్ర వ్యాప్తంగా మహిళా టీచర్లు సావిత్రి భాయి జయంతిని మహిళా ఉపాధ్యాయ దినోత్సవంగా ఏటా ఘనంగా జరుపుకోవాలని ఎమ్మెల్యే శంకర్ పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పీటీసీ వెంకట్ రాంరెడ్డి, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ బాబర్ అలీ ఖాన్, కాంగ్రెస్ పార్టీ నేతలు రఘు నాయక్, చెంది తిరుపతి రెడ్డి, కొంకళ్ల చెన్నయ్య, బాలరాజు గౌడ్, అగ్గనూర్ బస్వము, ఇబ్రహీం, మాజీ ఎంపీటీసీ భార్గవ్ కుమార్ రెడ్డి, యువజన కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి అందే మోహన్, జాంగారి రవి, ఖదీర్,తుపాకుల శేఖర్, బాధే పల్లి సిద్ధార్థ,దిలీప్ కుమార్, విర్లపల్లి అన్వర్, శ్రీనివాస్ రెడ్డి, బుద్ద నర్సింహులు, మనపటి ప్రదీప్, మంగ అశోక్, మదవులు యాదవ్,గడ్డం శ్రీనివాస్, ముబారక్,శ్రీహరి గౌడ్, శేఖర్, లింగారెడ్డి గూడ అశోక్, సుఖ్యా నాయక్,సక్రు నాయక్, జగదీష్, సాయి వంశీ,బూర్గుల శ్రీనివాస్ రెడ్డి, శ్రీనివాస్, మార్గం రాజేష్, రవితేజ చిన్న, వాసు, జేఏసీ నేతలు జనార్ధన్, మన్నారం నరసింహులు, పౌర హక్కుల నాయకులు తిరుమలయ్య, రవికుమార్, రాములు, మార్కెట్ కమిటీ డైరక్టర్ కర్ణకర్, నక్క బాలరాజు, రాము, నర్సింహులు నివాళులు అర్పించారు.

# మహా నగరంగా మహేశ్వరం అభివృద్ధి

### సీఎం రేవంత్ రెడ్డిని కలిసిన కేఎల్ఆర్, దేప భాస్కర్ రెడ్డి




**మహేశ్వరం, జనవరి 3 (నిఘా న్యూస్):** మహేశ్వరం నియోజకవర్గం మహానగరంగా మార్చేందుకు స్పీడ్ గా అడుగులు పడుతున్నాయని కాంగ్రెస్ నేత, మాజీ ఎమ్మెల్యే, నియోజకవర్గ ఇంచార్జీ కిచ్చెన్నగారి లక్ష్మారెడ్డి అన్నారు. ముఖ్యమంత్రి నివాసంలో సీనియర్ కాంగ్రెస్ నాయకుడు దీప భాస్కర్ రెడ్డితో రేవంత్ రెడ్డిని కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు చెప్పారు. ఈ సందర్భంగా ఇరువురు నేతలు భేటీ అయ్యారు. మహేశ్వరం నియోజకవర్గంలో ఫోర్త్ సిటీ, గ్రీన్ ఫార్మా, స్కిల్ యూనివర్సిటీ, హెల్త్ అండ్ ఎడ్యుకేషన్ హబ్స్, ఇండస్ట్రియల్ పార్క్స్, మెట్రో రైలు రాకతో శరవేగంగా అభివృద్ధి చెందనుందని సీఎం రేవంత్ రెడ్డి, కేఎల్ఆర్ చర్చించారు. ప్రపంచ స్థాయి అగ్ర సంస్థలు ఫోర్త్ సిటీకి క్యూ కడుతున్నాయని ముఖ్యమంత్రి అన్నారు. ఇప్పటికే క్షేత్ర స్థాయిలో కేఎల్ఆర్ జెన్నాయిగూడ కందుకూరు మండల రైతులను భూ సేకరణకు ఒప్పించటం పట్ల సీఎం హర్షం వ్యక్తం చేశారు. రైతులు నష్ట పోకుండా పరిహారం, ప్లాట్లు, మహిళలకు సోలార్ ఎనర్జీ ప్లాంట్స్ ఇస్తామని హామీ ఇచ్చినట్లు ముఖ్యమంత్రి దృష్టికి కిచ్చెన్న తీసుకెళ్లారు. ఫోర్త్ సిటీతో పాటు మహేశ్వరం, కందుకూరు మండలాలను మున్సిపాలిటీలుగా తీర్చిదిద్దే అంశాలను చర్చించారు. నిరంతరం మహేశ్వరం నియోజకవర్గం అభివృద్ధి కోసం కృషి చేస్తున్న కేఎల్ఆర్ ను అభినందిస్తూనే అందరిని కలుపుకొని పోవాలని, స్కిల్ యూనివర్సిటీ సహా ఫోర్త్ సిటీ పనులను నిరంతరం పర్యవేక్షించాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కిచ్చెన్నగారి లక్ష్మారెడ్డికి సూచించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ సీనియర్ నాయకులు దేప భాస్కర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# బాలల జీవితాన్ని చిదిమేస్తున్న వెట్టిచాకిరి

### రాచకొండ పోలీస్ కమిషనర్ సుధీర్ బాబు



**మల్కాజిగిరి, జనవరి 3 (నిఘా న్యూస్):** సంతోషంగా చదువుకుంటూ ఆటపాటలతో సాగాల్సిన పిల్లల బాల్యాన్ని చిదిమేస్తున్న బాలకార్మిక వ్యవస్థను సమూలంగా నిర్మూలించాలని రాచకొండ కమిషనర్ సుధీర్ బాబు పిలుపునిచ్చారు. శుక్ర వారం నేరేడ్ మెట్ లోని రాచకొండ కమిషనరేట్ కార్యాలయంలో ఆపరేషన్ స్మైల్ పదకొండవ సమన్వయ సమావేశం నిర్వహించబడింది. ఈ కార్యక్రమంలో కమిషనర్ మాట్లాడుతూ సమాజంలో బాలకార్మిక వ్యవస్థ ఒక వ్యాధిలాగా మారిందని, అది ఎంతోమంది అమాయక పిల్లల బాల్యాన్ని నాశనం చేస్తోందని పేర్కొన్నారు. ప్రధానంగా తల్లిదండ్రుల పేదరికం వల్ల పిల్లలు వెట్టిచాకిరీ కోరల్లో చిక్కుకుని తమ బంగారు భవిష్యత్తును కోల్పోతున్నారని ఆవేదన వ్యక్తంచేశారు. పేదరికం మూలంగా వెట్టిచాకిరీ కోరల్లో చిక్కుకునే పిల్లలు కొన్నిసార్లు బాల నేరస్తులుగా మారే ప్రమాదం ఉందని, సంఘ విద్రోహక శక్తులు చిన్న పిల్లలను నేరాలకు ఉపయోగించుకునే అవకాశం కూడా ఉందని తెలిపారు. తల్లిదండ్రుల ఆర్థిక పరిస్థితి ఎలా ఉన్నా, తమ పిల్లలను మాత్రం వెట్టి చాకిరీ కూపంలోకి నెట్టకూడదని, పిల్లల చదువు కోసం ప్రభుత్వం ఉచితంగా ఎన్నో కార్యక్రమాలు, పథకాలు అమలు చేస్తోందని, వాటిని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. వెట్టి చాకిరీ నిర్మూలనలో ప్రజా భాగస్వామ్యం ఉండాలని, ప్రజలు కూడా దాన్ని తమ నైతిక బాధ్యతగా భావించాలని పిలుపునిచ్చారు. రాచకొండ పరిధిలో మానవ అక్రమ రవాణా, బాలకార్మిక వ్యవస్థను నిర్మూలించడానికి కట్టుదిట్టమైన చర్యలు తీసుకుంటున్నామని సీపీ ఈ సందర్భంగా పేర్కొన్నారు. మానవ అక్రమ రవాణా మీద ఉక్కు పాదం మోపుతున్నామని, ప్రత్యేక బృందాల ద్వారా ఎంతో మందిని రక్షించామని, కేసులు నమోదు చేశామని తెలిపారు. ఒడిషా, బీహార్ వంటి ఇతర రాష్ట్రాల నుంచి వచ్చిన ఇటుక బట్టి కార్మికుల పిల్లలు విద్యకు దూరం కాకూడదని వారి నివాస ప్రాంతంలోనే వర్క్ సైట్ పాఠశాలలను నడుపుతున్న విషయం గుర్తుచేశారు. ఈ కార్యక్రమంలో డీసీపీ క్రైమ్ అరవింద్ బాబు, డీసీపీ అడ్మిన్ ఇందిర, డీసీపీ ఉమెన్ సేఫ్టీ ఉషా విశ్వనాథ్, యాదాద్రి సిడబ్ల్యుసి చైర్ పర్సన్ జయశ్రీ, అసిస్టెంట్ కమిషనర్ ఆఫ్ లేబర్ ప్రసాద్, బచ్ పన్ బచావో ఆందోళన్ ప్రతినిధి వెంకటేశ్వర్లు, ఇతర రాచకొండ అధికారులు సిబ్బంది పాల్గొన్నారు.

# తొలితరం మహిళా ఉద్యమకారిణి సావిత్రి బాయి

### మహిళా ఉపాధ్యాయులు, కౌన్సిలర్ కు ఘన సన్మానం



**పహాడీషరీఫ్, జనవరి 3 (నిఘా న్యూస్):** మహిళా విద్యకు ఆద్యురాలిగా నిలిచి, సమానత్వానికై పోరాడిన భారతీయ సంఘ సంస్కర్త, ఉపాధ్యాయిని, రచయిత్రి సావిత్రి బాయి పూలే అని 16వ వార్డు కౌన్సిలర్ బుడుమాల యాదగిరి అన్నారు. సావిత్రి బాయి పూలే జయంతి సందర్భంగా జల్పల్లి ప్రభుత్వ పాఠశాలలో ఆమె చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. మహిళా ఉపాధ్యాయులను ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆధునిక విద్య ద్వారానే స్త్రీ విముక్తి సాధ్యమన్నారు. పితృస్వామ్యానికి వ్యతిరేకంగా శూద్రుల, అస్పృశ్యుల మహిళల సకల హక్కుల కోసం పోరాటం చేయటం తమ బాధ్యతగా విశ్వసించిన భర్త మహాత్మా జ్యోతిరావు పూలే అడుగుజాడల్లో నడిచిన మహనీయురాలు అన్నారు. ఆమె స్త్రీల విద్యాభివృద్ధికి కృషి చేసిన తొలితరం మహిళా ఉద్యమకారిణిగా సమాజం గుర్తించిందన్నారు. ప్రభుత్వం ఆమె జయంతిని మహిళా ఉపాధ్యాయ దినోత్సవంగా ప్రకటించడం మనందరికీ గర్వ కారణమన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయుడు, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# మహిళల హక్కుల కోసం ఉద్యమించిన సావిత్రి బాయి



**వలిగొండ, జనవరి 3 (నిఘా న్యూస్):** వలిగొండ పట్టణ కేంద్రంలోని శాఖ గ్రంథాలయంలో సావిత్రిబాయి పూలే భారతీయ సంఘ సంస్కర్త, ఉపాధ్యాయిని, రచయిత్రి. ఆమె నిమ్న వర్గాల అభ్యున్నతికి కృషి చేసిన జ్యోతీరావ్ పూలే భార్య. కులమత భేదాలకు అతీతంగా సమాజాన్ని ప్రేమించిన ప్రేమస్వరూపిణి. వితంతు బ్రాహ్మణ మనువాద వ్యవస్థకు వ్యతిరేకంగా బలమైన ఉద్యమాన్ని నడిపిన మన దేశపు మొట్టమొదటి ఉపాధ్యాయురాలు సావిత్రిబాయి పూలే జయంతి నేడు అట్టడుగు వర్గాలు మహిళలకు హక్కులు నిరాకరించబడిన దేశంలో ఆనాటి సమాజం కట్టుబాట్లను సాంప్రదాయాలను ఆధిపత్య వర్గాలను ధిక్కరించిన ధైర్య శీలి సావిత్రిబాయి జన్మదిన వేడుకలు ఘనంగా పువ్వులతో నివాళి అర్పించిన మండల అధ్యక్షుడు బీసీ సంఘం సాయిని యాదగిరి ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షుడు పల్లెర్ల రామ చందర్ మాల మహానాడు జిల్లా అధ్యక్షుడు పెరమండ్ల యాదగిరి, దుబ్బ దానయ్య కొండూరు సాయి సంగిశెట్టి క్రిస్టఫర్ పిట్టల ఆంజనేయులు ఎస్.మధు అశోక్ కందుల అంజయ్య చంద్రశేఖర్ రాఘవేందర్ శ్రీకాంత్ నరసింహ తదితరులు పాల్గొన్నారు.

# చదువుల తల్లి సావిత్రి బాయి

### పూలే జయంతి వేడుకల్లో ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి




**మల్కాజిగిరి, జనవరి 3 (నిఘా న్యూస్):** మల్కాజిగిరి నియోజకవర్గం గౌతమ్ నగర్ డివిజన్ లో సావిత్రి బాయి పూలే జయంతి వేడుకల్లో ఘనంగా నిర్వహించారు. నియోజకవర్గం ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ భారతీయ సంఘ సంస్కర్త, ఉపాధ్యాయిని, రచయిత్రి నిమ్న వర్గాల అభ్యున్నతికి కృషి చేసి, కులమత భేదాలకు అతీతంగా సమాజాన్ని ప్రేమించిన ప్రేమస్వరూపిణి సావిత్రి బాయి పూలే అని అన్నారు. స్త్రీ ఎదుర్కొంటున్న సామాజిక సమస్యలకు పరిష్కారం చదువు ఒకటే ఆయుధమని ప్రపంచానికి చాటి చెప్పిన మహోన్నత వ్యక్తి సావిత్రి భాయ్ పులే అని వారి సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ సునీత యాదవ్, రావుల అంజయ్య, బద్దం పరశురామ్ రెడ్డి, రాము యాదవ్ తదితరులు ఉన్నారు.

# సామాజిక విప్లవకారిణి సావిత్రిబాయి పూలే

### జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ నాముని పావని కుమారి




**జనగామ, జనవరి 3 (నిఘా న్యూస్):** అణగారిన వర్గాల జీవితాల్లో జ్ఞాన జ్యోతులు వెలిగించిన ఈ దేశ మొట్టమొదటి మహిళా ఉపాధ్యాయురాలు, చదువుల తల్లి సావిత్రీ భాయి పూలే జయంతిని జరుపుకోవడం చాలా సంతోషం అని స్థానిక జనగామ ప్రభుత్వ జూనియర్ కళాశాల (కో -ఎడ్యుకేషన్) ప్రిన్సిపాల్ నాముని పావని కుమారి అన్నారు. విద్యార్థుల, అధ్యాపకుల సమక్షంలో సావిత్రీ భాయి పూలే చిత్రపటానికి పూలమాలలు వేసి, విద్యార్థులకు అధ్యాపకులకు శుభాకాంక్షలు తెలిపారు. సావిత్రీ భాయి పూలే జయంతిని మొట్ట మొదటగా మహిళా ఉపాధ్యాయ దినోత్సవంగా ప్రకటించడం గొప్ప చారిత్రక పరిణామం అన్నారు.

# నర్సంపల్లి పాఠశాలలో సావిత్రిబాయి జయంతి



**తూప్రాన్, జనవరి 3 (నిఘా న్యూస్):** మెదక్ జిల్లా తూప్రాన్ మండలంలోని నర్సంపల్లి గ్రామంలోని యుపిఎస్ స్కూల్లో ప్రభుత్వ అధికారికంగా మండల ఎంఈఓ పార్వతీ సత్యనారాయణ ఆధ్వర్యంలో సావిత్రిబాయి పూలే జయంతి దినోత్సవం ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా సామాజికవేత్త లక్ష్మణ్ మాట్లాడుతూ భారతదేశంలో ప్రప్రథమ మహిళ ఉపాధ్యాయురాలుగా సేవలు అందిస్తూ తనకంటూ ప్రత్యేకమైన ముద్ర వేసుకున్నారు. కవియత్రిగా సంఘసంస్కర్తగా ఆ రోజుల్లో మహిళల పట్ల చూపుతున్న వివక్షపై ఎన్నో మార్లు ఎదురు నిలిచి పోరాడిన వీరవనితగా పేరు ప్రఖ్యాతలు పొందిందని అనేక అవార్డులు అందుకున్నారని లక్ష్మణ్ పేర్కొన్నారు. ఈ జయంతిలో ప్రధానోపాధ్యాయులు హనుమంతరావు, ఉపాధ్యాయుడు ఇన్నారెడ్డి, ఉపాధ్యాయురాలు జ్యోతి, భవాని, సమత విద్యార్థులు ఉన్నారు.

# ఆర్డీఓను కలిసిన మాజి గ్రంథాలయ సంస్థ చైర్మన్



**జగిత్యాల, జనవరి 3 (నిఘా న్యూస్):** జగిత్యాల ఆర్డిఓ పులి మధుసూదన్ కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపిన మాజి గ్రంథాలయ సంస్థ చైర్మన్, జిల్లా గౌడ సంఘం అధ్యక్షులు డా.గొల్లపల్లి చంద్రశేఖర్ గౌడ్ ఈ కార్యక్రమంలో రవీందర్ గౌడ్,శ్రీనివాస్ గౌడ్ ఉత్కం సాయ గౌడ్,సల్లూరి రాజు గౌడ్,సతన్న గౌడ్ పాల్గొన్నారు.

## తొలి మహిళా ఉపాధ్యాయురాలు సావిత్రి బాయి

### రాచకొండ కమిషనర్ సుధీర్ బాబు నివాళులు




**మల్కాజిగిరి, జనవరి 3 (నిఘా న్యూస్):** మహిళల విద్యాభివృద్ధికి కృషి చేసిన తొలితరం మహిళా ఉద్యమకారిణి, ప్రముఖ సంఘ సేవకురాలు, దళిత, బహుజన స్త్రీ జనోద్ధరణకు తన జీవితాన్ని త్యాగం చేసిన త్యాగమూర్తి సావిత్రి బాయి పూలే అని ఆమె జయంతి వేడుకల సందర్భంగా రాచకొండ కమిషనర్ సుధీర్ బాబు పేర్కొన్నారు. నేరేడ్ మెట్ లోని రాచకొండ కార్యాలయంలో పుష్పాంజలి ఘటించారు. సావిత్రి బాయి పూలే తన జీవితాన్ని మహిళలకు విద్య అందించడం కోసం, మహిళా సాధికారత కోసం అంకితం చేసిన గొప్ప మహిళా సంఘసంస్కర్త అని కొనియాడారు. వారి జీవితం ప్రతీ ఒక్కరికీ స్ఫూర్తిగా తీసుకోవాలి అన్నారు.

## ఉప్పల్ లో రహదారి భద్రతపై అవగాహన ర్యాలీ



**ఉప్పల్, జనవరి 3 (నిఘా న్యూస్):** రోడ్లపై వాహనాలు నడిపే ప్రతి ఒక్కరూ రోడ్డు భద్రతా నియమాలు ఖచ్చితంగా పాటించాలని ఉప్పల్ ఎం.వి.ఐ లు రవీందర్ రెడ్డి, ఉమ పేర్కొన్నారు. శుక్రవారం జాతీయ రహదారి భద్రత మాసోత్సవాల సందర్భంగా అవగాహన ర్యాలీ, ఉప్పల్ ఆర్టిఏ కార్యాలయంలో వాహనదారులకు అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వాహనదారులు హెల్మెట్ ధరించడం, సీటు బెల్టు పెట్టుకోవడం తదితర భద్రతా నియమాలు పాటిస్తే ఎలాంటి ప్రమాదాలు జరగవన్నారు. ప్రతి ఒక్క వాహన దారునికి తాను, తన కుటుంబం ఎంత ముఖ్యమో మన ఎదురుగా వస్తున్న వ్యక్తులు, వాహదారులు అంతే ముఖ్యమన్న విషయం పదే పదే గుర్తుంచు కోవాలన్నారు. రోడ్డు సేఫ్టీ గురించి ప్రతి ఒక్కరు తప్పనిసరిగా తెలుసుకోవాల్సిన బాధ్యత కలిగి ఉండాలన్నారు. దేశంలో ప్రతి నిమిషానికి ఒక రోడ్డు ప్రమాదం జరుగుతుండగా, ప్రతి మూడు నిమిషాలకు రోడ్డు ప్రమాదంలో ఒకరు మృత్యువాత పడుతున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏవో కృష్ణారావు, కామేశ్వరి సిబ్బంది పావుల్, అరుణ్, అభిలాష్, స్టెఫిన్ అమృత్ తదితరులు పాల్గొన్నారు.

## సీనియర్ నేతలకు నామినేటెడ్ పోస్టుల్లో అవకాశం

### ముఖ్యమంత్రిని కలిసిన కాంగ్రెస్ నేత ఆవుల గడ్డ శ్రీనివాస్ యాదవ్



**రామంతపూర్, జనవరి 3 (నిఘా న్యూస్):** తెలంగాణ రాష్ట్ర ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డిని శుక్రవారం ఉప్పల్ నియోజకవర్గ సీనియర్ కాంగ్రెస్ నాయకులు ఆవుల గడ్డ శ్రీనివాస్ యాదవ్ కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆయనకు పలు సూచనలు చేశారు. ప్రభుత్వం చేపడుతున్న సంక్షేమ పథకాలు ప్రజలకు చేరువయ్యేలా అవసరమైన కార్యక్రమాలు చేపట్టాలని సూచించారు. పార్టీలో పని చేస్తున్న సీనియర్ నాయకులకు నామినేటెడ్ పోస్టుల్లో అవకాశం కల్పిస్తామని ఈ సందర్భంగా హామీ ఇచ్చినట్టు సీనియర్ శ్రీనివాస్ యాదవ్ తెలిపారు.

## మహిళల చదువు కోసం జీవితాన్ని ధారపోసిన పూలే


### హైకోర్టు మాజీ న్యాయమూర్తి జస్టిస్ వామన్ రావు




**హైదరాబాద్, జనవరి 3 (నిఘా న్యూస్):** మహిళల అభ్యున్నతికి, విద్యాభివృద్ధికి తన జీవితాన్ని దార పోసిన త్యాగమయి సావిత్రిబాయి పూలే అని హైకోర్టు మాజీ న్యాయమూర్తి, ట్రిబ్యునల్ అడ్మినిస్ట్రేటివ్ కోర్టు చైర్మన్ జస్టిస్ వామన్ రావు అన్నారు. శుక్రవారం తెలంగాణ మేధావుల ఫోరం రాష్ట్ర శాఖ అధ్యక్షులు డా.రాజ్ నారాయన్ ముదిరాజ్ అధ్యక్షతన నాంపల్లిలోని సరోజినీ నాయుడు వనిత మహా విద్యాలయ లోని గోల్డెన్ జూబ్లీ ఆడిటోరియంలో సావిత్రిబాయి పూలే 194వ జయంతిని పురస్కరించుకొని ఏర్పాటు చేసిన కార్యక్రమములో ముఖ్య అతిథిగా విచ్చేసి ఓయూ జియోగ్రఫీ శాఖ ప్రొఫెసర్ డాక్టర్ అక్తర్ అలీతో కలసి ప్రసంగించారు. విద్యారంగంలో 36 సం.లుగా సేవలు అందిస్తున్న విద్యావేత్త, సరోజినీ నాయుడు వనిత మహా విద్యాలయ కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ డి.శోభనకు సావిత్రిబాయి పూలే ఎక్సలెన్సీ అవార్డు-25ను అందజేసి ప్రశంసా పత్రం, శాలువా జ్ఞాపిక పూలమాలతో ఘనంగా సన్మానించారు. ఓయూ ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం టెక్నికల్ ఆఫీసర్ డా.రవితేజ, కళాశాల సెక్రటరీ ఈ రాజేందర్ కుమార్, ప్రొఫెసర్ వీణపాని, డా.కే.రాధిక, డా.సారా నహీద్, డా.సిహెచ్ ఉమాదేవి, డా.సుబ్బారావు, ప్రొఫెసర్లు గీత, వనజ, డా.శ్రీవాణి, ప్రోగ్రాం కో-ఆర్డినేటర్ బత్తుల హేమంత్ పాల్గొన్నారు.

# సావిత్రి బాయి పూలేకు ఎమ్మార్పీఎస్ నివాళి

**ఖమ్మం, జనవరి 3 (నిఘా న్యూస్):** మనువాదుల, పెత్తందారుల దాడులు అవమానాలు నెదుర్కొంటూ శూద్రులు, దళితులూ చదుకోవాలని మెదటిగా పాఠశాలలు నెలకొల్పిన యోధులు పూలే దంపతులు చదువు తల్లి, మహిళా జాతికి, మహిళలకు సకల హక్కుల కోసం పోరాడిన మహానీయు రాలు అందరికీ ఆదర్శంగా నిలిచిన సావిత్రిబాయిపూలే అని కొనియాడారు. 193వ జయంతి సందర్భంగా సావిత్రి బాయిపూలే విగ్రహానికి ఎమ్మార్పీఎస్ రఘునాదపాలెం మండల కార్యదర్శి మంద గోపాల్ రావు మాదిగ పూల మాలలు వేసి సావిత్రి బాయి పూలేకు ఘన నివాళి అర్పించారు. అనంతరం వారు మాట్లాడుతూ భారతీయ సంఘ సంస్కర్త,ఉపాధ్యాయిని రచయిత్రి సావిత్రి బాయి పూలే. కులమత భేదాలకు అతీతంగా సమాజాన్ని ప్రేమించిన ప్రేమ స్వరూపిణి అని కొనియాడారు. సావిత్రి బాయి పూలే ఆధునిక విద్య ద్వారానే స్త్రీ విముక్తి సాధ్య పడుతుందని నమ్మిన సావిత్రి బాయి పూలే భర్తతో 1848 జనవరి 1న పూణేలో మొట్టమొదటగా బాలికల పాఠశాలను ప్రారంభించిందని కుల వ్యవస్థకు, పితృస్వామ్యానికి వ్యతిరేకంగా, శూద్రుల అస్పృశ్యుల, మహిళల సకల హక్కుల కోసం పోరాటం చేయటం తమ సామాజిక బాధ్యతగా ఆదంపతులు విశ్వసించారని తెలిపారు. సావిత్రి బాయి తన9వ యేట 12 యేండ్ల జ్యోతిరావు పూలెను 1840 లో వివాహమాడారు. ఆ దంపతులకు స్వంత పిల్లలు లేరు. కానీ ఆ జంట యశ్వంతరావును దత్తత తీసుకొని జ్యోతీరావు పూలె ప్రోత్సాహంతోనే ఇంట్లోనే అక్షరాభ్యాసం చేసి విద్యావంతురాలైంది. అట్టడుగు వర్గాలు, మహిళలకు చదువు సంపద వంటి



సమస్త హక్కులు నిరాకరింపబడిన దేశంలో ఆనాటి సమాజపు కట్టుబాట్లను, బ్రాహ్మణవాద సంప్రదాయాలను, ఆధిపత్యవర్గాలను ధిక్కరించి భారతదేశపు మొట్టమొదటి ఉపాధ్యాయురాలుగా నిలిచారని సావిత్రి బాయి పూలే ఆశయాలు కొనసాగిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో చెరుకుపల్లి రాంబాబు, కర్రి కృష్ణ, జానీ, సంజయ్, జాన్సీ తదితరులు పాల్గొన్నారు

# అన్నదాన ప్రభువే శరణమయ్యప్ప

### అయ్యప్ప స్వాములకు ఎమ్మెల్సీ నవీన్ రెడ్డి అన్నప్రసాద వితరణ

**షాద్ నగర్, జనవరి 3 (నిఘా న్యూస్):** శివుని ఆజ్ఞ లేనిదే చీమైనా కుట్టదంటారు, హరిహర పుత్రుని ఆజ్ఞ లేనిదే అన్న ప్రసాద వితరణ కార్యక్రమం గావించే అదృష్టం లేదంటున్నారు ఎమ్మెల్సీ నాగర్ కుంట నవీన్ రెడ్డి. శుక్రవారం షాద్ నగర్ పట్టణంలో స్థానిక శివ మారుతి అయ్యప్ప గీతా మందిరంలో అయ్యప్ప స్వాములకు అన్నప్రసాద వితరణ కార్యక్రమాన్ని గావించారు. మండలం రోజులపాటు అత్యంత కఠిన దీక్షతో, అయ్యప్ప మాలలు ధరించి, ప్రతినిత్యము అయ్యప్ప స్వామి పూజలు గావించి, శ్రద్ధాసక్తులతో అయ్యప్ప స్వామిని సేవించి, క్షణక్షణం అనుక్షణం అయ్యప్ప స్వామిని మనుషులు తలుచుకునే అయ్యప్ప స్వాములకు ఒక్కరోజైనా అన్నప్రసాద వితరణ గావించే అదృష్టం తనకు దక్కిందని ఎమ్మెల్సీ నాగర్ కుంట నవీన్ రెడ్డి సంతోషం వ్యక్తం చేశారు. హరిహర సుతుని ఆశీస్సులతో, చల్లని చూపులతో నియోజకవర్గ ప్రజలందరూ సుఖ సంతోషాలతో ఉండాలని నూతన సంవత్సరం సందర్భంగా ఎమ్మెల్సీ నవీన్ రెడ్డి ఆకాంక్షించారు. అయ్యప్ప స్వాములు అన్న ప్రసాద వితరణ కార్యక్రమంలో అన్న ప్రసాద వితరణ గావించిన ఎమ్మెల్సీ నవీన్ రెడ్డితో పాటు మాజీ ఎమ్మెల్యే అంజయ్య



యాదవ్,బార్ అసోసియేషన్ ప్రెసిడెంట్ జగన్ మోహన్ రెడ్డి కౌన్సిలర్లు రేటికల్ నందిశ్వర్, వెంకట్రాంరెడ్డి, జూపల్లి కౌశల్య శంకర్, ఈశ్వర్ రాజు, కానుగ అనంతయ్య, సుదీర్, మానస యాదగిరి, పిల్లి శేఖర్, అద్దు అజాజ్, వావిలాల సుజీవన్,మాజీ జడ్పిటిసి తనయుడు రామక్రిష్ణ, కొందుర్గు బిఆర్ఎస్ అధ్యక్షులు శ్రీధర్ రెడ్డి, సింగల్ విండో డైరెక్టర్ నర్సిమ, బిఆర్ఎస్ నాయకులు,రవిందర్ రెడ్డి, జంగిలి కుమార్, ఎల్లికట్ట శ్రీనివాస్ రెడ్డి,దినేష్ సాగర్ తదితరులు పాల్గొన్నారు.

# బాగ్ అంబర్ పేట్ డివిజన్ బిజెపి అధ్యక్ష పదవికి పోటీ

### పోటీలో ముగ్గురు ప్రధాన కార్యదర్శులు



**అంబర్ పేట, జనవరి 3 (నిఘా న్యూస్):** బాగ్ అంబర్ పేట్ డివిజన్ బిజెపి అధ్యక్ష పదవికి తీవ్ర పోటీ నెలకొంది. పార్టీ సంస్థాగత ఎన్నికల్లో అధిష్టాన వర్గం డివిజన్ కొత్త అధ్యక్షుడి ఎన్నిక ప్రక్రియను చేపట్టింది. ప్రస్తుత పార్టీ అధ్యక్షుడు చుక్క జగన్ పదవి కాలం ముగియడంతో డివిజన్ అధ్యక్ష పదవిని చేజిక్కించుకోవడానికి నేతలు పోటీ పడుతున్నారు. ప్రస్తుతం అధ్యక్ష పదవికి డివిజన్ ప్రధాన కార్యదర్శులుగా బాధ్యతలు నిర్వహిస్తున్న మాజీ కార్పొరేటర్ దివంగత నందరాజ్ గౌడ్ కుమారుడు రోహిత్ రాజ్ గౌడ్, కోడూరి సురేష్, ఎడెల్లి భాస్కర్ లతో మరో ఇద్దరు నేతలు పోటీ పడుతున్నట్లు తెలిసింది. డివిజన్ అధ్యక్షుడిగా ఉంటే రానున్న జిహెచ్ఎంసి ఎన్నికల్లో కార్పొరేటర్ టికెట్టును అడిగే అవకాశం ఉంటుందనే నమ్మకంతో నేతలు పోటీ పడుతున్నారు. సంస్థాగత ఎన్నికల ప్రక్రియలో భాగంగా డివిజన్ పార్టీ పరిశీలకుడు రాష్ట్ర బిజెపి బీసీ మోర్చా అధ్యక్షుడు ఆనంద్ గౌడ్ బూత్ స్థాయి నాయకులను, కార్యకర్తలను కలిసి వారి అభిప్రాయాలను సేకరిస్తున్నారు. పార్టీ నాయకులు, కార్యకర్తలు సూచనల మేరకు అధ్యక్ష పదవికి పోటీ పడుతున్న నేతల పేర్లను ఆయన సేకరించి అధిష్టాన వర్గానికి పంపించనున్నారు. ఇందులో అధ్యక్షుడిగా ఎవరిని నియమించాలో అనే విషయమై అధిష్టానవర్గం తుది నిర్ణయం తీసుకోనుంది. గతంలో డివిజన్ అధ్యక్ష ఎన్నిక డివిజన్ కార్పొరేటర్ సూచనల మేరకు జరిగేది. అయితే ఈ డివిజన్ నుంచి బిజెపి తరపున పోటీ చేసిన పద్మ, పార్టీ మారి బిఆర్ఎస్ లో చేరారు. ఈ క్రమంలో కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి, సెంట్రల్ జిల్లా బిజెపి అధ్యక్షుడు డాక్టర్ గౌతమ్ రావుల ఆశీస్సులు ఉన్నవారికే డివిజన్ అధ్యక్ష పదవి దక్కే అవకాశాలు మెండుగా కనిపిస్తున్నాయి. పార్టీ కోసం అంకిత భావంతో పనిచేసిన నేతకే అధ్యక్ష పదవిని కట్టబెట్టాలని అధిష్టాన వర్గం భావిస్తున్నట్లు తెలుస్తోంది. ఈ క్రమంలో గ్రూపుల కతీతంగా ఉండే నేతకే అధ్యక్ష పదవి దక్కే అవకాశాలు ఉన్నట్లు తెలుస్తోంది.

# ఆదర్శ విప్లవ స్త్రీ మూర్తి సావిత్రిబాయి పూలే




### కేవీపీఎస్ అధ్వర్యంలో ఘనంగా జయంతి వేడుకలు

**శేరిలింగంపల్లి, జనవరి 3 (నిఘా న్యూస్):** కుల వివక్ష వ్యతిరేక పోరాట సంఘం శేరిలింగంపల్లి మండల కమిటీ ఆధ్వర్యంలో చందానగర్ లోని డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహం దగ్గర సావిత్రిబాయి పూలే 194వ జయంతి ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా కేవీపీఎస్ నాయకులు ఆమె చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా కేవీపీఎస్ మండల కార్యదర్శి ఎస్.శ్రీనివాసులు మాట్లాడుతూ సావిత్రిబాయి పూలే ఆదర్శ విప్లవ స్త్రీ మూర్తి అని అన్నారు. ఆడవాళ్లు చదువుకోవడం నేరము అని భావించే ఆ రోజుల్లో మహాత్మ జ్యోతిరావు పూలే తో సావిత్రిబాయి పూలే చదువు నేర్చుకున్నదన్నారు. ఈ దేశంలో స్త్రీలకు జన్మనిచ్చింది వారి తల్లిదండ్రులు అయితే ఈరోజు ప్రతి స్త్రీ చదువు నేర్చుకున్నది అంటే అది కేవలం సావిత్రిబాయి పూలే కృషి ఫలితమే అని సగర్వంగా చెప్పుకోవచ్చున్నారు. సావిత్రిబాయి పూలే, మహాత్మజ్యోతి రావు పూలే ఇద్దరు, ఇప్పుడున్న తరానికే కాకుండా భవిష్యత్తు తరాల కూడా ఎప్పటికీ వారు స్ఫూర్తి ప్రదాతలే అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో సిపిఎం మండల కార్యదర్శి సి.శోభన్. సిఐటియు మండల కార్యదర్శి కృష్ణ, రేణుక, లక్ష్మమ్మ, నిర్మల, పాత్రికేయులు సదా నరేష్ శ్రీను రాజేష్, వరుణ్ తదితరులు పాల్గొన్నారు.

# మహిళలకు అక్షరాలు నేర్పిన తొలి గురువు సావిత్రి బాయి

### సీపీఐ జాతీయ కార్యవర్గ సభ్యులు చాడ వెంకటరెడ్డి

**కరీంనగర్, జనవరి 3 (నిఘా న్యూస్):** భారతదేశంలో అణగారిన పేద, బడుగు, బలహీన వర్గాల వారికి అక్షరాలు నేర్పిన తొలి మహిళా ఉపాధ్యాయురాలు అభ్యుదయవాది, సంఘ సేవకురాలు సావిత్రిబాయి పూలే అని సీపీఐ జాతీయ కార్యవర్గ సభ్యులు చాడ వెంకటరెడ్డి కొనియాడారు. సావిత్రిబాయి పూలే జయంతి సందర్భంగా సీపీఐ జిల్లా కార్యాలయంలో ఏర్పాటు చేసిన ఆమె చిత్రపటానికి సీపీఐ జిల్లా కార్యదర్శి మర్రి వెంకటస్వామితో కలిసి పూల మాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా వెంకటరెడ్డి మాట్లాడుతూ మహిళలకు అక్షరాలు నేర్పి స్త్రీలను చైతన్య పరచడానికి బాల్య వివాహాలకు, మూఢనమ్మకాలకు, సతి సహగమనానికి వ్యతిరేకంగా ఉద్యమాలు నడిపిందని దేశంలో మహిళలు సావిత్రి బాయి పూలే ను ఆదర్శంగా తీసుకోవాలని చాడ వెంకటరెడ్డి పిలుపునిచ్చారు. సీపీఐ జిల్లా కార్యదర్శి మర్రి వెంకటస్వామి మాట్లాడుతూ



సామాజిక ఉద్యమకారినిగా ఉపాధ్యాయురాలిగా సంఘసంస్కర్త గా రచయిత్రిగా సావిత్రిబాయి అనేక రూపాలలో ప్రజలకు సేవ చేసిందని పేర్కొన్నారు.

## కేటీఆర్ ను కలిసిన గుండ్రెడ్డి పల్లి నేతలు



**తూప్రాన్, డిసెంబర్ 3 (నిఘా న్యూస్):** తెలంగాణ రాష్ట్ర బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ మాజీ మంత్రి తారక రామారావును తూప్రాన్ మండలంలోని గుండ్రెడ్డిపల్లి గ్రామ యువ నేతలు వారి యొక్క స్వగృహంలో మర్యాద పూర్వకంగా కలిసినారు, ఇందులో భాగంగా ఆయనకు పూలబొకేను అందించారు. ఈ కార్యక్రమంలో గుండ్రెడ్డిపల్లి బిఆర్ఎస్, ప్రెసిడెంట్ రేపల్లె ప్రశాంత్, మన్నె క్రిష్ణ, గాండ్ల పవన్, మన్నె శ్రీనివాస్, చింతల శేఖర్ తదితరులు ఉన్నారు.

## నేడు విద్యుత్ సరఫరాలో అంతరాయం



**మేడిపల్లి, జనవరి 3 (నిఘా న్యూస్):** మేడిపల్లి మండలంలోని 11కెవి వెంకటసాయినగర్ ఫీడర్లో ఫీడర్లు చెట్ల కొమ్మల ట్రిమ్మింగ్ షెడ్యూల్ మెయింటెనెన్స్ కారణంగా 33/11 కె.వి.చెంగిచెర్ల సబ్‌స్టేషన్ నుండి ఉదయం 11 గంటల నుండి సాయంత్రం 4 గంటల వరకు శివగణేష్ నగర్, ఎంఎల్ఆర్ కాలనీ, అక్షయనగర్, దత్తాత్రేయనగర్, సిపిఆర్ఐ కాలనీ, ప్రివిలేజ్, వెంకటసాయినగర్, కృష్ణానగర్, సాయిరెసిడెన్సీ నందినీనగర్ తదితర ప్రాంతాలలో విద్యుత్ సరఫరా నిలిపి వేయబడుతుందని తెలిపారు. వినియోగదారులు వ్యాపారస్తులు తమ సిబ్బందితో సహకరించాలని విద్యుత్ అసిస్టెంట్ ఇంజనీర్ హరినాథ్ సగ్గు తెలిపారు.

## లక్ష్మమ్మ పాఠశాలలో మహిళా ఉపాధ్యాయ దినోత్సవం




**మేడ్చల్, జనవరి 3 (నిఘా న్యూస్):** మేడ్చల్ పట్టణంలోని లక్ష్మమ్మ స్మారక విద్యా నిలయంలో మహిళా ఉపాధ్యాయ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మహిళ ఉపాధ్యాయులను శాలువతో సన్మానం చేయడం జరిగింది. అనంతరం పాఠశాల డైరెక్టర్ నరసింహులు గౌడ్ మాట్లాడుతూ సంఘసంస్కర్త, మొట్టమొదటి ఉపాధ్యాయురాలు సావిత్రిబాయి పూలే జన్మదినాన్ని పురస్కరించుకొని రాష్ట్ర ప్రభుత్వ ఉత్తర్వుల మేరకు మహిళా ఉపాధ్యాయులను సన్మానం చేయడం జరిగిందని తెలిపారు. సావిత్రిబాయి పూలే జయంతిని మహిళా దినోత్సవంగా జరపడం హర్షించదగ్గ విషయమని అన్నారు. తదనంతరం బాలికల కోసం అనేక పాఠశాలలను నెలకొల్పడం జరిగిందన్నారు. పురుషులతో సమానంగా బాలికలు కూడా చదువుకోవాలని ఆశయంతో పాఠశాలలు నెలకొల్పిందని అన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల డైరెక్టర్లు నరసింహులు గౌడ్, రాజేందర్ రెడ్డి, బుచ్చిరెడ్డి, ప్రిన్సిపల్ మహేష్, ఉపాధ్యాయురాలు మౌనిక, సరిత, భారతి రాణి, లహరి, సౌమ్య, పవిత్ర, మమత, కళ్యాణి, మెహరీన్ ఉన్నిసా, విద్యార్థులు, పాఠశాల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## పూడూరు జడ్పీ పాఠశాలలో మహిళా ఉపాధ్యాయ దినోత్సవం



**మేడ్చల్, జనవరి 3 (నిఘా న్యూస్):** మేడ్చల్ మున్సిపాలిటీ పరిధిలోని పూడూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో రాష్ట్ర మహిళా ఉపాధ్యాయ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. మహిళా ఉపాధ్యాయులను శాలువతో సన్మానం చేశారు. మొట్టమొదటి మహిళ ఉపాధ్యాయురాలు సావిత్రి భాయ్ పూలే జయంతిని పురస్కరించుకుని రాష్ట్ర ప్రభుత్వం ఉత్తర్వుల మేరకు ప్రతి ఏటా జనవరి 3న మహిళా ఉపాధ్యాయ దినోత్సవాన్ని జరుపుకుంటామని తెలియజేశారు. సావిత్రిబాయి పూలే చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. పాఠశాల ప్రధానోపాధ్యాయులు మాట్లాడుతూ సంఘసంస్కర్తగా, ఉపాధ్యాయురాలిగా, బడుగు బలహీన వర్గాల అభ్యున్నతి కోసం పాటుపడిన మహోన్నత వ్యక్తిత్వం కలిగిన వ్యక్తిరాలు సావిత్రిబాయి పూలే అన్నారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు వై.శంకరయ్య, ఉపాధ్యాయులు ఆర్.మధుసూధన్ రెడ్డి, బద్రినారాయణ, సాయి వరప్రసాద్, శేఖర్, రమాదేవి, రమాకుమారి, అపర్ణ, తదితరులు పాల్గొన్నారు.

# మక్తల్ మార్కెట్ కమిటీ ప్రమాణ స్వీకారం

### హాజరైన మంత్రి జూపల్లి, ఎమ్మెల్యేలు




**నారాయణపేట, జనవరి 3 (నిఘా న్యూస్):** నారాయణపేట జిల్లా మక్తల్ వ్యవసాయ మార్కెట్ నెహ్రూ గంజ్ కమిటీ చైర్మన్ గా గవినోళ్ళ రాధ రెడ్డి, వైస్ చైర్మన్ గా గణేష్ డైరెక్టర్ లు నేడు ప్రమాణ స్వీకారం చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఎక్సైజ్ శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు, మక్తల్ నియోజకవర్గ శాసనసభ్యులు డా.వాకిటి శ్రీహరి దేవరకద్ర నియోజకవర్గ శాసనసభ్యులు జి.మధుసూదన్ రెడ్డి, నారాయణపేట జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ప్రశాంత్ కుమార్ రెడ్డి దేవరకద్ర నియోజకవర్గ మాజీ శాసనసభ్యులు సీత దయాకర్ రెడ్డి, నారాయణపేట నియోజకవర్గ ఇన్చార్జి కుంభం శివకుమార్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ నాయకులు బాలకృష్ణ రెడ్డి ముఖ్య నాయకులు పాల్గొన్నారు.

# పారిశుద్ధ్య కార్మికులకు సంక్రాంతి కానుకలు



**బిక్కవోలు, జనవరి 3 (నిఘా న్యూస్):** తూర్పుగోదావరి జిల్లా అనపర్తి నియోజకవర్గం బిక్కవోలు మండలం రంగాపురం గ్రామం గ్రామ సర్పంచ్ గండికోట వీరభద్రరావు, తెలుగుదేశం నాయకులు కానాకి అప్పలస్వామి ఆధ్వర్యంలో పారిశుద్ధ్య కార్మికులకు సంక్రాంతి కానుకగా కిట్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామ ప్రజలు ఆరోగ్యం గ్రామ పారిశుద్ధ్య కార్మికుల చేతుల్లోనే ఉందని పారిశుద్ధ్య కార్మికులు గ్రామాన్ని శుభ్రపరచడం ద్వారా రోగాలు దరికి చేరకుండా ఉన్నాయని, అటువంటి పారిశుద్ధ్య కార్మికులకు సంక్రాంతి కానుకలు ఇచ్చి గౌరవించడం సాంప్రదాయంగా వస్తుందని పారిశుద్ధ్య కార్మికుల సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి అశోక్, తెలుగుదేశం నాయకులు నడింపల్లి చిరంజీవి రాజు, కానూరి సాయిరాజు, జోష్ బాబు తదితరులు పాల్గొన్నారు.

# కులం మతం కూడు పెట్టదని నమ్మిన సావిత్రిబాయి

### ఘనంగా ఆదర్శ విప్లవ మూర్తి సావిత్రిభాయి పూలే జయంతి వేడుకలు



**ఖమ్మం, జనవరి 3 (నిఘా న్యూస్):** భారత తొలి మహిళా ఉపాధ్యాయుని సావిత్రిభాయి పూలే ఆదర్శ విప్లవ మూర్తి అని తెలంగాణ రాష్ట్ర రైతు సంఘం జిల్లా కార్యదర్శి కొండపర్తి గోవిందరావు తెలిపారు. ఖమ్మం సిపిఐ కార్యాలయం గిరిప్రసాద్ భవన్ లో పూలే జయంతి సందర్భంగా సావిత్రిభాయి పూలే చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అణగారిన వర్గాల ఆడ పిల్లలకు విద్య నేర్పిన మహోనీయురాలన్నారు. మహిళలు విద్య నేర్చుకున్నప్పుడే సమాజంలో మార్పు వస్తుందని సావిత్రిభాయి పూలే నమ్మి మహిళల్లో అక్షరాస్యతను పెంచేందుకు విశేష కృషి చేశారన్నారు. కులం, మతం కూడు పెట్టదని ప్రజా చైతన్యమే మార్పుకు దోహద పడుతుందని నమ్మిన పూలే సామాజిక చైతన్యానికి కృషి చేశారన్నారు. కుల వ్యతిరేక ఉద్యమాలలో పూలే పాత్ర మరువలేనిదన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు రావి శివరామకృష్ణ, సీనియర్ బిసి నాయకులు చిదిరాల వెంకటేశ్వర్లు,సిపిఐ ప్రజా సంఘాల నాయకులు ఇటికాల రామకృష్ణ, మద్దోజు శ్రావణ్,నంబూరి శంకర్ రావు తదితరులు పాల్గొన్నారు.



కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, రాజ్యసభ మాజీ సభ్యులు వి. హనుమంత్ రావును మర్యాద పూర్వకంగా కలిసి నూతన సంవత్సర 2025క్యాలెండరును అందజేసిన శ్రీ సాయి శాంతి సేవా సమితి, స్త్రీ హస్తిన మహిళా మండలి వ్యవస్థాపక అధ్యక్షురాలు డా.ఎర్రం పూర్ణ శాంతి గుప్తా అందజేశారు. ఈ సందర్భంగా నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు.

*–బాలాపూర్. జనవరి 3 (నిఘా న్యూస్):*

# సామాజిక విప్లవ మాతృమూర్తి సావిత్రిబాయి పూలే

### వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా సహాయ కార్యదర్శి సిర్పంగి స్వామి



**వలిగొండ, జనవరి 3 (నిఘా న్యూస్):** భారతీయ మొట్టమొదటి మహిళా ఉపాధ్యాయురాలు సావిత్రి భాయి పూలే ఆశయస్ఫూర్తితో పోరాటాలు కొనసాగిద్దామని వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా సహాయ కార్యదర్శి సిర్పంగి స్వామి అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలో సావిత్రిబాయి పూలే 194వ జయంతి కార్యక్రమాన్ని వ్యవసాయ కార్మిక సంఘం ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా వారి చిత్రపటానికి పూలమాలవేసి మాట్లాడారు. శూద్రులు,అశృష్యులు చదివితే నాలుకలు కోయాలి. పాఠాలు వింటే చెవుల్లో సీసం పోయాలి అనే మానసిక చట్టాలను మట్టిలో పాతిపెట్టిన సామాజిక విప్లవ మాతృమూర్తి సావిత్రిబాయి పూలే అని అన్నారు.మను వాదుల విషమ షరతులను తన కాలిగోటికి కట్టేసి అనేక అవమానాలను, ఛీత్కారాలను భరించి చదువు నేర్పిన ధీరవనితని వారిని కొనియాడారు. సావిత్రిబాయి పూలే గొప్ప సాంఘిక విప్లవకారిణి అని పురుషులతో పాటు మహిళలకు సమానత్వం కోసం సాగిన ఉద్యమాల్లో ఆమె ప్రత్యక్షంగా పాల్గొన్నారని గుర్తుచేశారు. 1852లో మహిళా సేవా మండలి పేరిట మహిళా సంఘాన్ని స్థాపించి వితంతువుల పట్ల వివక్ష,బాల్య వివాహాలకు వ్యతిరేకంగా పోరాటాలు నడిపారని. అనాధ బాలలు, శూద్ర బాలికలందరూ తన బిడ్డలని అక్కున చేర్చుకున్నారని తెలిపారు. 1873లో సత్యశోధక్ సమాజ్ మహిళా విభాగం పేరిట కులాంతర వివాహాలు చేపట్టారు. భారతీయు లందరికీ సమాన ఉన్నత విద్య అందుబాటులో ఉండాలని వారు పోరాడారని. కానీ నేడు దేశాన్ని కార్పొరేట్ శక్తులు ఏలుతున్నాయన్నారు. విద్య పేదలకు అందే పరిస్థితి లేదని సావిత్రిబాయి పూలే స్పూర్తితో విద్య అందరికీ అందే వరకు పోరాడాలని పిలుపునిచ్చారు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం సావిత్రిబాయి పూలే జయంతిని మహిళా ఉపాధ్యాయురాల దినోత్సవంగా జరపడం హర్షనీయమన్నారు. ఈ కార్యక్రమంలో రైతు సంఘం మండల నాయకులు మెరుగు వెంకటేశం, వ్యవసాయ కార్మిక సంఘం మండల నాయకులు వేముల లక్ష్మయ్య,కొండూరు సత్తయ్య,మాడుగుల వెంకటేశం, ఉంగ్రాటి పాపయ్య, శ్రీకాంత్, సతీష్, నరేష్ తదితరులు పాల్గొన్నారు.

### పురుష నిత్య సమాజంలో..

# ఏకైక మహిళా ఉద్యమకారిణి సావిత్రిబాయి

### ఘట్ కేసర్ లో ఘనంగా సావిత్రిబాయి పూలే జయంతి వేడుకలు



**ఘట్ కేసర్, జనవరి 3 (నిఘా న్యూస్):** ఘట్కేసర్ లో ప్రజా సంఘాల ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించిన సావిత్రి భాయ్ పూలే జయంతి వేడుకలు వేడుకలు. ఘట్ కేసర్ మండల కేంద్రంలోని డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహం వద్ద శుక్రవారం భారతీయ మొట్టమొదటి మహిళా ఉపాధ్యాయురాలు సావిత్రిబాయి పూలే చిత్రపటానికి పూలమాలలు వేసి జయంతి వేడుకలను ప్రజాసంఘాల నాయకులు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సిఐటియు సీనియర్ నాయకులు చింతల యాదయ్య సిఐటియు మండల కార్యదర్శి ఎన్ని సబిత లు మాట్లాడుతూ శూద్రులు అస్పురుషులు చదివితే నాలుకలు కొయ్యాలి, పాఠాలు ఉంటే చెవుల్లో సీసం పోయాలి అనే మానసిక చట్టాలను మట్టిలో పాతిపెట్టిన సామాజిక విప్లవ మాతృమూర్తి సావిత్రిబాయి పూలే అని కొనియాడారు. మనువాదుల విషయ షరతులను తన కాలిగోటికి కట్టేసి అనేక అవమానాలను చిత్కరాలను భరించి చదువు నేర్పిన దీరవనిత అనే వారు అన్నారు. శూద్రులు విద్య నేర్చుకోవడం సహజమైన హక్కు అని, అందరూ చదివాలి, అందరూ అసమానతలు లేకుండా బతకాలని, పరితపించిన స్ఫూర్తి ప్రదాత అమె అని పేర్కొన్నారు. బ్రాహ్మణీయ ఆదిపత్య వర్గాల చేతిలోనే ఉన్న ఉద్యమాలకు ప్రత్యామ్నాయంగా సాగిన పోరాటంలో ఆమె పిడితల పక్షాన అగ్రగామిగా నిలిచారని వారు వివరించారు. 1852లో మహిళా సేవా మండలి పేరిట మహిళా సంఘాన్ని స్థాపించారని, వితంతువుల పట్ల వివక్ష అక్రమ సంతానం పేరిట శిశువుల హత్యలకు వ్యతిరేకంగా పోరాటాలు నడిపి అనాధ బాలలు, శూద్ర బాలికలందరిని తన బిడ్డలని అక్కున చేర్చుకున్నారని 1873లో సత్యశోధక్ సమాజ్ మహిళా విభాగం పేరిట కులాంతర వివాహాలు చేపట్టారని వారు వివరించారు. నేడు దేశాన్ని కార్పొరేట్ శక్తులు ఏలుతున్నారని విద్య పేదలకు అందే పరిస్థితి లేదని సావిత్రి భాయి పూలే స్ఫూర్తితో విద్య అందరికీ అందే వరకు పోరాడుతామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఐద్వా మండల కార్యదర్శి సిహెచ్ అరుణ, కె.అలివేల, బి.సునీత ట్రాన్స్ పోర్ట్ యూనియన్ అధ్యక్షుడు చెరుకు శ్రీకాంత్, కార్యదర్శి కడమంచి యాదగిరి, ఎన్ పి ఆర్ డి జిల్లా అధ్యక్షులు కొండయ్య చంద్రమోహన్ బుడిత స్వామి, జయంత్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# ఏఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో సావిత్రి బాయికి నివాళులు



**మేడిపల్లి, జనవరి 3 (నిఘా న్యూస్):** ఏఐఎస్ఎఫ్ మేడ్చల్ జిల్లా సమితి ఆధ్వర్యంలో శుక్రవారం ఏఐఎస్ఎఫ్ కార్యాలయం వద్ద సావిత్రిబాయి పూలే 194వ జయంతి వేడుకను జరుపుకున్నారు. ఎండి అన్వర్ ఆమె చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళులు అర్పించడం జరిగింది. ఈ సందర్భంగా ఎండీ. అన్వర్ మాట్లాడుతూ సావిత్రిబాయి పూలే భారతీయ సంఘ సంస్కర్త, ఉపాధ్యాయిని, రచయిత్రి. ఆమె నిమ్న వర్గాల అభ్యున్నతికి కృషి చేసిన జ్యోతీరావ్ పులే భార్య. కులమత భేదాలకు అతీతంగా సమాజాన్ని ప్రేమించిన ప్రేమస్వరూపిణి. ఆధునిక విద్య ద్వారానే స్త్రీ విముక్తి సాధ్యపడుతుందని నమ్మిన ఆమె తన భర్తతో కలసి 1848 జనవరి 1న పూణేలో మొట్టమొదటగా బాలికల పాఠశాలను ప్రారంభించింది. కుల వ్యవస్థకు, పితృస్వామ్యానికి వ్యతిరేకంగా, శూద్రుల, అస్పృశ్యుల, మహిళల సకల హక్కుల కోసం పోరాటం చేయటం తమ సామాజిక బాధ్యతగా ఆ దంపతులు విశ్వసించారు. నూతన వ్యవస్థ కోసం, ప్రాణాల్ని సైతం ఫణంగా పెట్టి సమష్టిగా పోరాటం చేసారు. సమాజంలోని కులతత్వం, పురుషాధిక్యత ధోరణులు కలిగిన చాలామంది పండిత మేధావులందరికీ కూడా ఆమె కేవలం జ్యోతిరావు పూలే భార్యగా మాత్రమే తెలుసు. కానీ ఆమె ఆధునిక భారతదేశంలో మొట్టమొదటి మహిళా ఉపాధ్యాయురాలు. పీడిత ప్రజలు ముఖ్యంగా స్త్రీల విద్యాభివృద్ధికి కృషి చేసిన తొలితరం మహిళా ఉద్యమకారిణి. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షుడు హరీష్, వెంకట్, ప్రవీణ్, అంజి, రాజు, సాయి, చింటూ మహేష్, తదితరులు పాల్గొన్నారు.

# అయ్యప్ప మందిరంలో పారిశుద్ధ్యాన్ని పరిశీలించిన జిహెచ్ఎంసి



**అంబర్ పేట, జనవరి 3 (నిఘా న్యూస్):** బాగ్ అంబర్ పేట్ గురువాయురప్ప శ్రీకృష్ణ మందిరాన్ని జిహెచ్ఎంసి అడిషనల్ కమిషనర్ (శానిటేషన్) రఘు ప్రసాద్, డిప్యూటీ మున్సిపల్ కమిషనర్ మారుతి దివాకర్, మెడికల్ ఆఫీసర్ డాక్టర్ హేమలతలు శుక్రవారం సందర్శించారు. దేవాలయం పరిసరాల్లో నెలకొన్న పారిశుధ్యం విషయంలో దేవాలయ కమిటీ నిర్లక్ష్యంగా వ్యవహరిస్తుందని, వాహనాలను ఎక్కడపడితే అక్కడ పార్కు చేస్తున్నారని, దీనివల్ల ఇబ్బందులు ఎదురవుతున్నాయని కాలనీకి చెందిన వారు జిహెచ్ఎంసి కమిషనర్ ఫిర్యాదు చేశారు. కమిషనర్ ఆదేశాల మేరకు జిహెచ్ఎంసి ఉన్నతాధికారులు దేవాలయాన్ని సందర్శించి అక్కడి పరిస్థితులను సమీక్షించారు. దేవాలయ ప్రాంగణంలో, పరిసరాల్లో చెత్త వేయకుండా చర్యలు తీసుకోవాలని జిహెచ్ఎంసి అధికారులు దేవాలయ కమిటీని ఆదేశించారు. భక్తులు చెత్త వేయడానికి వీలుగా ప్లాస్టిక్ బుట్టలను ఏర్పాటు చేయాలని, ప్రాంగణంలో చెప్పులు పెట్టడానికి వీలుగా ప్రత్యేక స్టాండును ఏర్పాటు చేయాలని అధికారులు సూచించారు. ఈ సందర్భంగా దేవాలయం, దేవాలయ పరిసరాల్లో తీవ్రమైన పారిశుధ్య సమస్యపై, దేవాలయ కమిటీ నిర్లక్ష్య వైఖరిపై అయ్యప్ప స్వాములు జిహెచ్ఎంసి ఉన్నతాధికారులకు ఫిర్యాదు చేశారు. దేవాలయ ప్రాంగణంలో క్లీనింగ్ పేరుతో దేవాలయ కమిటీ భక్తుల నుంచి రెండు వేల రూపాయలు వసూలు చేస్తుందని వారు అధికారుల దృష్టికి తీసుకువచ్చారు. కానీ ఎక్కడ చెత్త అక్కడే దర్శనమిస్తుందని, ఈ విషయమై దేవాలయ కమిటీకి ఫిర్యాదు చేసినా పట్టించు కోవడంలేదని వారు ఆరోపించారు. దేవాలయాన్ని ఎప్పటికప్పుడు సందర్శిస్తామని, పారిశుధ్య సమస్యలపై ఫిర్యాదులు వస్తే చర్యలు తీసుకుంటామని అధికారులు హెచ్చరించారు.

# పండిత పరిషత్ ఆధ్వర్యంలో సావిత్రిబాయి జయంతి

### 42 మంది ఉపాధ్యాయులకు సావిత్రిబాయి పూలే అవార్డుల ప్రధానం



**వరంగల్, జనవరి 3 (నిఘా న్యూస్):** రాష్ట్రీయ ఉపాధ్యాయ పండిత పరిషత్తు వరంగల్ జిల్లా శాఖ ఆధ్వర్యంలో వరంగల్ జిల్లాలోని 42 గురు ఉత్తమ ఉపాధ్యాయులకు సావిత్రిబాయి పూలే అవార్డులు ప్రధానం చేయడం జరిగింది. ఈ కార్యక్రమానికి గంగదేవిపల్లి ప్రధానోపాధ్యాయులు మహమ్మద్ రజాక్ జిల్లా అధ్యక్షులు అంకేశ్వరపు కుమారస్వామి అధ్యక్షత వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఆర్ యు పి పి రాష్ట్ర అధ్యక్షులు మహమ్మద్ అబ్దుల్లా హాజరై మాట్లాడుతూ మహిళలు కష్టపడి ఉన్నత శిఖరాలు అధిరోహిస్తున్నారని మహిళా శక్తికి ఈ కార్యక్రమం నిదర్శనమని అన్నారు మహిళా ఉపాధ్యాయుల సంఖ్య పెరుగుతుందని పిల్లల విద్యాభివృద్ధికి మహిళా ఉపాధ్యాయుల ఆవశ్యకత ఎంతో ఉందని అన్నారు రాష్ట్రీయ ఉపాధ్యాయ పండిత పరిషత్తు వరంగల్ జిల్లా శాఖ ఈ కార్యక్రమాన్ని నిర్వహించడం ఎంతో సంతోషిదాకమని అన్నారు. జి సి డి ఓ ఫ్లోరెన్స్ మహిళలు అన్ని రంగాలలో విజయం సాధిస్తున్నారని, ఆర్యుపిపి, 42 మంది మహిళా ఉపాధ్యాయులను సన్మానించడం సంతోషదాయకమని అన్నారు. ఏ ఎస్ ఓ వేణుగోపాల్, ఆర్ యు పి పి రాష్ట్ర ప్రతినిధి నాగుల బిక్షపతి వరంగల్ జిల్లా ప్రధాన కార్యదర్శి వనం సదానందం కోశాధికారి మంద రవీందర్ రాష్ట్ర ప్రతినిధి రాపాల అశోక్ వరంగల్ ఉమ్మడి ఉమ్మడి జిల్లా బాధ్యులు సొల్లేటి లక్ష్మీనారాయణ గౌరవ అధ్యక్షులు జక్కం దామోదర్ బిఎస్ఐ వరంగల్ జిల్లా అధ్యక్షులు ఏలగొండ రాములు ఆర్ యు బీపీ మండల అధ్యక్షుడు సాగర్ గంగదేవిపల్లి విద్యా పరిరక్షణ సమితి అధ్యక్షులు బాబన్న జిల్లా మహిళా ఉపాధ్యక్షురాలు వినోద, వివిధ జిల్లాల నుంచి మహిళా ఉపాధ్యాయులు హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేయడం జరిగింది.

# మహిళలను చైతన్య పరచడంలో సావిత్రీబాయి సేవలు ఆదర్శనీయం

### వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి



**పెబ్బేరు, జనవరి 3 (నిఘా న్యూస్):** భారత సమాజంలో చారిత్రాత్మకమైన మార్పు కోసం సావిత్రి బాయి పూలే సేవలు అందరికీ ఆదర్శమని వనపర్తి ఎమ్మెల్యే మేఘారెడ్డి అన్నారు. శుక్రవారం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో సావిత్రి బాయి పూలే జయంతి వేడుకలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే పాల్గొని సావిత్రి బాయి పూలే చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ మహిళల విద్యా కోసం ఎంతో కృషి చేశారని తెలిపారు. సమాజంలో అణిచివేతకు గురైన వారికి న్యాయం అందించేందుకు తన జీవితాన్ని త్యాగం చేసిన గొప్ప వ్యక్తి అన్నారువిద్య పట్ల,లింగ వివక్ష,కుల అసమానతలపై ఆమె పోరాటం స్ఫూర్తిదాయకం అని పేర్కొన్నారు. ఈ ప్రభుత్వం మహిళలను అన్ని రంగాల్లో అభివృద్ధి చేసేందుకు కృషి చేస్తుందన్నారు. విద్యార్థినులు ఖచ్చితంగా చదువుకోవాలని సూచించారు. విద్యతోనే సమాజ అభివృద్ధి సాధ్యమవుతుందని తెలిపారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ ప్రజా ప్రతినిధులు,నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# సావిత్రిబాయికి పిఎంసి మేయర్ నివాళులు



**మేడిపల్లి, జనవరి 3 (నిఘా న్యూస్):** భారతదేశపు మొట్టమొదటి మహిళాఉపాధ్యాయురాలు,సంఘ సంస్కర్త అయిన సావిత్రి భాయ్ పూలే 194వ జయంతి వేడుకలు మేడిపల్లి పోలీస్ స్టేషన్ సమీపంలోని అమరవీరుల స్తూపం వద్ద నిర్వహించారు. ఈ కార్యక్రమానికి పీర్జాదిగూడ మున్సిపల్ కార్పొరేషన్ మేయర్ అమర్ సింగ్ ముఖ్య అతిథిగా హాజరై సావిత్రి భాయ్ పూలే చిత్ర పటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ సీనియర్ నాయకులు పాశం బుచ్చి యాదవ్, కుర్ర శ్రీకాంత్ గౌడ్, కో అప్షన్ మెంబర్ ఇర్ఫాన్, సుక్క దయానంద్, పంగా ప్రణయ్, పాశం సత్యం, కొల్తూరి సాయి తదితరులు పాల్గొన్నారు.

# చక్రవర్తి నగర్ లో నూతన సంవత్సర వేడుకలు

### కాలనీవాసుల ఆత్మీయ కుటుంబ సమ్మేళనం




**గండేపల్లి, జనవరి 3 (నిఘా న్యూస్):** గండేపల్లి మండలం నీలాద్రి రావు పేట, జగ్గంపేట శివారు చక్రవర్తి నగర్ లో కాలనీవాసులు 2025 నూతన సంవత్సర వేడుకలు అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని శ్రీనివాస్, సూరిబాబు, శ్రీకాంత్, ప్రకాష్, సిడిపిఓ పూర్ణిమ, గౌరీ శంకర్, సత్తిబాబు, అర్జున్ రావు, ప్రదీప్, రవితేజ తదితరుల పర్యవేక్షణలో చక్రవర్తి నగర్ లోని 30 కుటుంబాలు ఆత్మీయ సమ్మేళనం నిర్వహించారు. ఆటపాటల్లోనూ, క్విజ్ పోటీ లోను విజేతలైన వారందరికీ బహుమతులు అందజేశారు.

### మహిళా ఉపాధ్యాయులకు ఘన సన్మానం



**మద్దూర్, జనవరి 3 (నిఘా న్యూస్):** భారత దేశ మొదటి మహిళా ఉపాధ్యాయురాలు సావిత్రి భాయి పూలే జయంతిని పురస్కరించుకొని. మద్దూరు మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత బాలికల పాఠశాల లో పీ ఆర్ టి యు రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షుడు నరసింహ్మ రెడ్డి ఆధ్వర్యంలో మహిళా ఉప ధ్యాయులకు శాలువాలతో ఘనంగా సన్మానం చేశారు. ఈ సందర్బంగా వారు మాట్లాడుతూ దేశానికి ఆమె చేసిన మేలును కొనియాడారు. ఈ కార్యక్రమంలో పీ ఆర్ టి యు మండల అధ్యక్షుడు భాస్కర్, కార్యదర్శి సంతోష్, హెడ్ మాస్టర్ సవిత ఉపాధ్యాయులు శ్యామ్ ప్రసాద్ రెడ్డి అనంతయ్య, పారిజాత తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా సావిత్రిబాయి పూలే జయంతి వేడుకలు

పూలే బిసి సంఘం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ కదారి అయిలన్న కురుమ

**కరీంనగర్, జనవరి 3 (నిఘా న్యూస్):** సావిత్రి బాయి పూలె 193 వ జయంతిని పురస్కరించుకొని జ్యోతిబా పూలే బి సి సంక్షేమ సంఘం కరీంనగర్ జిల్లా అధ్యక్షులు వంగ వెంకటేశ్వర్లు అధ్వర్యంలో మంకమ్మతోటలోని సంఘం కార్యాలయంలో సావిత్రి బాయి పూలే చిత్ర పటానికి పూలమాల వేసి నివాలి అర్పించారు. ఈ సందర్భముగా రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ కదారి అయిలన్న కురుమ మాట్లాడుతూ నేడు మహాత్మ జ్యోతి భా పూలే సతీమణి సావిత్రి భాయి పూలే జన్మదినాన్ని మహిళా ఉపాధ్యాయ దినోత్సవంగా ప్రభుత్వం అధికారికముగా జరపడం హర్షించదగ్గ విషయమన్నారు. సావిత్రి బాయి పూలే మహారాష్ట్ర లోని సతార జిల్లా నయాగావ్ గ్రామములో నిరు పేద రైతు కుటుంబములో 1831 జనవరి 3 వ తేదీన జన్మంచారన్నారు. సావిత్రి భాయి పూలే మొట్ట



మొదటి మహిళా ఉపాధ్యాయురాలుగా ఎంతో మంది మహిళలకు విద్యను భోధించారన్నారు. భర్ మహాత్మ జ్యోతిబా పూలే అడుగు జాడల్లో నడిచి వెన్నుదన్నుగా నిలుస్తూ 1848లో మొదటి బాలికల పాఠశాల ఏర్పాటు చేశారన్నారు. 1852 లో మహిళా సేవా మండల్ , మూఢ నమ్మకాల నిర్మూలనకు 1873 లో సత్య సాధన సంస్థ ఏర్పాటు చేశారన్నారు. వారిని ఆదర్శంగా తీసుకొని నేటి మహిళా యువత ముందుకు నడవాలన్నారు. ఆమె నిమ్న జాతి వారికి అండగా నిలిచారన్నారు. ఆమె భర్త తో కలిసి ఎన్నో కవితలు రాశారన్నారు. అంటరాని తన నిర్మూలనకు కృషి చేశారన్నారు. వారి ఆశయ సాధనకు ఈ తరం కృషి చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమములో ఉమ్మడి జిల్లా అధ్యక్షులు గడప కోటేశ్ కుమార్, పెద్దిరాజు సత్యనారాయణ రాజు, గుండ లింగయ్య తదితరులు నివాళులు అర్పించారు.

## ఉద్యోగ భద్రత కోసం వాలంటీర్ల నిరసన



**విశాఖపట్నం, జనవరి 3 (నిఘా న్యూస్):** వాలంటీర్లకు న్యాయం చేయాలని ఉద్యోగ భద్రత కల్పించాలని జీవీఎంసీ గాంధీ విగ్రహం ఎదుట వాలంటీర్లు ఆందోళన చేపట్టారు. ఎన్నికల సమయంలో హామీలు ఇచ్చి అధికారంలోకి వచ్చాక వాలంటీర్లను రోడ్డున పడేసారన్నారు వీరిని మళ్లీ విధుల్లోకి తీసుకోవాలని పదికి పెంచి ఆర్థికంగా ఆదుకోవాలన్నారు. వాలంటీర్ల సేవలతో ప్రజలకు మేలు జరుగుతుందని తెలిపారు.

## బర్త్ డోస్ టీకాతో పదిలంగా చిన్నారుల ఆరోగ్యం

### జిల్లా ఇమ్యునైజేషన్ అధికారిణి డాక్టర్ శబా



**శంషాబాద్, జనవరి 3 (నిఘా న్యూస్):** అప్పుడే పుట్టిన నవజాత శిశువుకు 24 గంటల లోపు బర్త్ డోస్ టీకా ఇవ్వడంతోనే శిశువు ఆరోగ్యం పదిలంగా ఉంటుందని జిల్లా ఇమ్యునైజేషన్ అధికారిణి డాక్టర్ శబా స్పష్టం చేశారు. పర్యవేక్షణలో భాగంగా జిల్లా ఇమ్యూనైజేషన్ అధికారిణి డాక్టర్ శబా శంషాబాద్ సామాజిక ఆరోగ్య కేంద్రానికి పర్యటించి, ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ దుర్గ లత తో కలిసి ప్రసూతి గదిని, రిఫ్రిజిరేటర్, తదితర వైద్య విభాగాలను పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అప్పుడే పుట్టిన నవజాత శిశువులకు బర్త్ డోస్ టీకా ఇచ్చు కార్యక్రమం ప్రసూతి వైద్య విభాగంలో కొనసాగుతుందా లేదా అని పరిశీలించడం జరిగిందని పేర్కొన్నారు. అదేవిధంగా రిఫ్రిజిరేటర్ లో వ్యాక్సినేషన్ నిల్వ చేయు ప్రక్రియను పరిశీలించారు. అనంతరం బాలింతలతో మాట్లాడుతూ చిన్నారులకు వ్యాధి నిరోధక టీకాలు సమయానుసారంగా తప్పనిసరిగా ఇప్పించాలని సూచించారు. వ్యాధి నిరోధక టీకాలు చిన్నారులకు ఇప్పించడంతో భవిష్యత్తులో దీర్ఘకాలిక రోగాలు దరిచేరవని బాలింతలకు భరోసా కల్పించారు. ఈ కార్యక్రమంలో డబ్ల్యూహెచ్ఓ ప్రతినిధి డాక్టర్ హజార్, ఆసుపత్రి వైద్య సిబ్బంది ఉన్నారు.

## వీరబ్రహ్మేంద్రస్వామి ఆలయంలో.. నూతన సంవత్సర క్యాలెండర్ ఆవిష్కరణ



**రామంతపూర్, జనవరి 3 (నిఘా న్యూస్):** రామంతపూర్ శ్రీ మద్విరాట్ పోతులూరి వీరబ్రహ్మేంద్రస్వామి ఆలయంలో నూతన సంవత్సర క్యాలెండర్ ను ఆవిష్కరించారు. ఆలయ అధ్యక్షుడు బైరోజు రామస్వామి ఆధ్వర్యంలో కమిటీ సభ్యులు ప్రధాన కార్యదర్శి యాలాల వెంకటేశం చారి, కోశాధికారి వేములవాడ నరసింహ చారి, ఉపాధ్యక్షులు కర్ణ కంటిఅశోక్ చారి, శ్రీరామోజు నరసింహ చారి,వడ్లసిద్ధిరాములు చారి, గుంటోజు భీష్మచారి, కొడపర్తి గోపి చారి, సుక్కోజు నారాయణ చారి, పగి డోజువెంకటాచారి, ఎర్రోజు బ్రహ్మచారి, మెరుగు వేణు చారి, శశిధర్ శిల్పి, శ్రీ విశ్వకర్మ సంఘం రామంతపూర్ అధ్యక్ష కమిటీ నాగారం శ్రీనివాస్ చారి, కోడాపర్తి రామచందర్ చారి, విశ్వకర్మ సంఘం సీనియర్ నాయకులు పాల్గొన్నారు.

## ఇందిరమ్మ ఇళ్ల సర్వేను వేగవంతం చేయాలి

### ఉప్పల్ డిప్యూటీ కమిషనర్ ఆంజనేయులు



**రామంతపూర్, జనవరి 3 (నిఘా న్యూస్):** రామంతపూర్ డివిజన్ లో కొనసాగుతున్న ఇందిరమ్మ ఇళ్ల సర్వేను ఉప్పల్ డిప్యూటీ కమిషన్ కే ఆంజనేయులు శు క్రవారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఇందిరమ్మ ఇళ్ల సర్వే చేస్తున్న విధానాన్ని అడిగి తెలుసుకున్నారు. ఇందిరమ్మ యాప్ లో ఏ విధంగా లబ్ధిదారుల వివరాలు నమోదు చేస్తున్నారని అధికారులను అడిగి తెలుసుకున్నారు. ఇందిరమ్మ ఇళ్ల సర్వేను వేగవంతం చేయాలని డిప్యూటీ కమిషనర్ అధికారులను ఆదేశించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సర్వేలో ప్రభుత్వ మార్గదర్శకాల ప్రకారం లబ్ధిదారుల వివరాలు ఎలాంటి తప్పులకు ఆస్కారం లేకుండా నమోదు చేయాలని, సర్వే ను వేగవంతం చేయాలని అధికారులకు సూచించారు.ప్రతి సర్వేయర్ ద్వారా రోజుకు కనీసం 50 గృహాలు,దరఖాస్తుదారులు ధృవీకరించబడాలని, మొబైల్ ఫోన్ సిగ్నల్స్ లో సమస్య ఉన్నట్లయితే, డేటాను పాక్షికంగా సేవ్ చేసుకోవాలని, బ్యాలెన్స్ వివరాలను కాగితంపై నమోదు చేయవచ్చని సూచించారు. ఈ కార్యక్రమంలో వార్డు సర్వే అధికారులు పాల్గొన్నారు.

## నత్త నడకన ఇందిరమ్మ ఇండ్ల సర్వే

- జిహెచ్ఎంసి యాప్ లో కనిపించని దరఖాస్తుదారుల పేర్లు
- నల్లకుంట డివిజన్ కార్పొరేటర్ అమృత



**అంబర్ పేట, జనవరి 3 (నిఘా న్యూస్):** జిహెచ్ఎంసి అంబర్ పేట సర్కిల్ లోని నల్లకుంట డివిజన్ పరిధిలో ఇందిరమ్మ ఇండ్ల కేటాయింపు సంబంధించి అధికారుల సర్వే నత్తనడకగా సాగుతుందని డివిజన్ కార్పొరేటర్ వై. అమృత ఆరోపించారు. శుక్రవారం నల్లకుంట డివిజన్ కార్పొరేటర్ కార్యాలయంలో ఆమె మీడియాతో మాట్లాడుతూ ప్రజా పాలనలో భాగంగా కాంగ్రెస్ ప్రభుత్వం ఇందిరమ్మ ఇళ్ల కేటాయింపుకు సంబంధించి పేదలనుంచి దరఖాస్తులు స్వీకరించిందని పేర్కొన్నారు. ఇందులో భాగంగా నల్లకుంట డివిజన్ కు చెందిన పేద ప్రజలు ప్రజా పాలనలో ఇందిరమ్మ ఇళ్ల కోసం దరఖాస్తు చేసుకున్నారని తెలిపారు. గత కొంతకాలంగా జిహెచ్ఎంసి అధికారులు క్షేత్రస్థాయిలో పర్యటిస్తూ ఇందిరమ్మ ఇళ్లకు సంబంధించిన దరఖాస్తు దారుల వివరాలను సేకరిస్తున్నారని చెప్పారు. అయితే నల్లకుంట డివిజన్ లో ఈ ప్రక్రియ సరిగా జరగడంలేదని కార్పొరేటర్ ఆరోపించారు. డివిజన్లోని చాలావరకు ప్రాంతాలలో అధికారులు ఇంతవరకు సర్వే నిర్వహించలేదని, దీనిపై ప్రజల నుంచి తనకు ఫిర్యాదులు అందుతున్నాయని తెలిపారు. ప్రధానంగా ఇందిరమ్మ ఇండ్ల కోసం ఆన్ లైన్ లో దరఖాస్తు చేసుకున్న వారి పేర్లు జిహెచ్ఎంసి యాప్ లో కనిపించడం లేదని కార్పొరేటర్ మండిపడ్డారు. దీంతో ప్రజలు తమకు ఇందిరమ్మ ఇండ్లు వస్తాయో లేదోనని ఆందోళన చెందుతున్నారని తెలిపారు. ఇదే విషయమై ప్రతినిత్యం డివిజన్ కు చెందిన పలువురు దరఖాస్తులతో తనను సంప్రదిస్తున్నారని చెప్పారు. ఇప్పటికైనా జిహెచ్ఎంసి ఉన్నతాధికారులు స్పందించి డివిజన్లోని అన్ని ప్రాంతాల్లో ఇందిరమ్మ ఇండ్ల సర్వేను పకడ్బందీగా నిర్వహించి అర్హులైన పేదలందరికీ ఇండ్లను కేటాయించే దిశగా చర్యలు తీసుకోవాలని కార్పొరేటర్ అమృత కోరారు.

## పందలపాకలో మహిళా ఉపాధ్యాయ దినోత్సవ వేడుకలు

**బిక్కవోలు, జనవరి 3 (నిఘా న్యూస్):** తూర్పుగోదావరి జిల్లా బిక్కవోలు మండలం పందలపాక పడాల పెద పుల్లారెడ్డి జిల్లా ప్రజా పరిషత్ ఉన్నత పాఠశాల నందు పాఠశాల ప్రధానోపాధ్యాయులు చిర్ల శ్రీనివాసరెడ్డి సభధ్యక్షులుగా జాతీయ మహిళా ఉపాధ్యాయ దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి పాఠశాల అభివృద్ధి కమిటీ చైర్మన్ కోణాల సత్తిరాజు ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. పాఠశాల ఉపాధ్యాయ ప్రతినిధి కర్రి వీరేడ్డి ఆధ్వర్యంలో ముందుగా భారతదేశ మొట్టమొదటి మహిళా ఉపాధ్యాయురాలు సావిత్రిబాయి పూలే చిత్రపటానికి నివాళులర్పించారు. అనంతరం మహిళా ఉపాధ్యాయులను 11 మందికి శాలువా పండ్లు బహుమతిగా ఇచ్చి ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ సావిత్రిబాయి పూలే మహిళ విద్యను ప్రోత్సహించడంలో సావిత్రిబాయి పూలే చేసిన సేవలు అమోఘమని ఆమె జన్మదినాన్ని జాతీయ మహిళా ఉపాధ్యాయ దినోత్సవంగా జనవరి 3న జరుపుకోవడం ఆనవాయితీగా వస్తుందని ఈ సందర్భంగా పాఠశాలలో



ఎనలేని సేవలందిస్తున్న మహిళ ఉపాధ్యాయులను సత్కరించుకోవడం ఆనందంగా ఉందని ఆయన తెలియజేశారు. కార్యక్రమంలో ఉపాధ్యాయ ప్రతినిధి వీర్రెడ్డి సీనియర్ ఉపాధ్యాయులు తాడి జయ కృష్ణారెడ్డి వ్యాయామ దర్శకుడు ద్వారంపూడి యువ రాజారెడ్డి,నాగబాబు,బ్రహ్మారెడ్డి మహిళా ఉపాధ్యాయులు విజయలక్ష్మి దాక్షాయిని వరలక్ష్మి ప్రసన్న కృష్ణ రాజేశ్వరి సుగుణ లీల విజయలక్ష్మి నాగరత్నం సత్య నాగదేవి భార్గవి దుర్గ భవాని ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.

## మహిళా చైతన్య మూర్తి సావిత్రిబాయి పూలె

- మహిళా ఉపాధ్యాయులకు ఘన సన్మానం
- గ్రేటర్ కాంగ్రెస్ నాయకులు నెమలి అనిల్ కుమార్

**మల్లాపూర్, జనవరి 3 (నిఘా న్యూస్):** ఆధునిక భారత చరిత్రలలో ధృవతార, ఆడపిల్లల చదువు కోసం నిరంతరం పాటుపడిన మహిళా చైతన్యమూర్తి, సామాజిక ఉద్యమకారిణి సావిత్రీభాయ్ పూలే అని గ్రేటర్ కాంగ్రెస్ నాయకులు ఎన్ఎస్ఆర్ ఫౌండేషన్ చైర్మన్ నెమలి అనిల్ కుమార్ అన్నారు. శుక్రవారం సావిత్రి జ్యోతిరావు పూలే 194వ జయంతి, మహిళా ఉపాధ్యాయుల దినోత్సవం సందర్భంగా మల్లాపూర్ డివిజన్ లోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలోని మహిళా ఉపాధ్యాయులను నెమలి సురేష్ (ఎన్ ఎస్ ఆర్) ఫౌండేషన్ ఆధ్వర్యంలో చైర్మన్ నెమలి అనిల్ కుమార్ సభ్యులు ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా నెమలి అనిల్ కుమార్ మాట్లాడుతూ ఆడపిల్లల చదువు కోసం నిరంతరం పాటుపడిన మహిళా చైతన్యమూర్తి, సమాజంలో రుగ్మతలను రూపుమాపడానికి విశేష కృషి చేసిన సామాజిక ఉద్యమకారిణి సావిత్రిబాయి పూలే అని పేర్కొన్నారు. సకల రంగాల్లో



బహుజనులను కట్టడిచేసే సామాజిక సాంప్రదాయ నిర్బంధాలను బద్దలుకొట్టి, బడుగుల అభ్యున్నతికై, స్త్రీ విద్యకై తన జీవితాన్ని దారపోసిన మహనీయురాలు సావిత్రీబాయి పూలే అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో ఉన్నత పాఠశాల ప్రిన్సిపాల్ యాదగిరి రెడ్డి ,ప్రాథమిక పాఠశాల ప్రిన్సిపాల్ పద్మారావు, ఫౌండేషన్ సభ్యులు పీజీ సుదర్శన్ ఎన్.సురేష్, కె.రాజేష్, పి.శ్రీనివాస్ సాయి తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో సావిత్రి బాయి జయంతి వేడుకలు



**ఉప్పల్, జనవరి 3 (నిఘా న్యూస్):** ఉప్పల్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో సంఘ సంస్కర్త, దేశంలో మొట్టమొదటి విద్యా ఉద్యమ నిర్మాత సావిత్రి బాయి పూలే 194వ జయంతి కార్యక్రమాన్ని మహిళా ఉపాధ్యాయ దినోత్సవంగా ప్రిన్సిపాల్ డా.కె.విజయ్ కుమార్ అధ్యక్షతన, మహిళా సాధికారతా విభాగం సమన్వయ కర్త డా.ఎన్.రాజశ్రీ నేతృత్వంలో చరిత్ర అధ్యాపకులు పి. వెంకటేశ్వర్లు సహకారంతో ప్రోత్సాహంతో ఘనంగా జరిగింది. కళాశాల ప్రిన్సిపాల్ మాట్లాడుతూ ఎనలేని సేవలు చేసిన తొలి మహిళా ఉపాధ్యాయ రత్నం, స్ఫూర్తిదాయక మహిళగా కీర్తించారు. స్త్రీ సాధికారత కోసం, సామాజిక చైతన్యం కోసం, బడుగుల హక్కుల కోసం కృషి చేసిన సావిత్రి బాయి జీవితం ఆదర్శ ప్రాయమని, ఆమె చూపిన మార్గాన్ని అనుసరించడమే వారికి మనం ఇచ్చే నివాళి అన్నారు. కార్యక్రమ సమన్వయ కర్త డా.ఎన్ రాజశ్రీ జీవిత విశేషాలు వివరించారు. బ్రిటిష్ పాలన నాటి ప్రజల స్థితిగతులు, స్త్రీ విద్య, సాంఘిక దురాచారాలు, సతీ సహగమనం, బాల్య వివాహాలు సావిత్రీబాయిని కదిలించాయనీ, తన జీవితాన్ని త్యాగం చేసి విద్యాబోధనకు, బాలికలకు అంకిత మైంది. సాంఘిక దురాచారాల నిర్మూలన కోసం పెద్దలతో ఘర్షణ పడవలసివచ్చినా బెదరలేదనీ వక్తలు కీర్తించారు. ఇటీవల పిహెచ్‌డి సాధించిన కంప్యూటర్ సైన్స్ అధ్యాపకురాలు డా.ఎస్.యమునారాణిని అధ్యాపక సిబ్బంది, విద్యార్థులు సన్మానించారు. కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ డా.రవిప్రసాద్, అధ్యాపకులు డా.జి.తిరుపతయ్య, కె.గీత, డా.వి.చంద్రకళ, పి.ధనలక్ష్మి, జి.శ్రీదేవి, భాగ్యరేఖ, కె.మమత డా.సిహెచ్. సత్యనారాయణ, జె.విశ్వనాథ్ కుమార్, డా.వి.శ్రీనివాసరావు, డా.ఆర్.చంద్రసాగర్ తదితరులు, కళాశాల సిబ్బంది, ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు, విద్యార్థులు పాల్గొన్నారు.

## నాగారంలో అభివృద్ధి పనులను ప్రారంభించిన ఎమ్మెల్యే



**నాగారం, జనవరి 3 (నిఘా న్యూస్):** నాగారం మున్సిపల్ పరిధిలో 5,6,7వ వార్డ్ లో రూ.156.20 లక్షలతో చేపట్టిన వివిద అభివృద్ధి పనులని ప్రారంభించిన మేడ్చల్ ఎమ్మెల్యే చామకూర మల్లారెడ్డి. ఈ కార్యక్రమంలో చైర్మన్ కౌకుట్ల చంద్రా రెడ్డి, కమిషనర్ ఎస్ భాస్కర్ రెడ్డి, వైస్ చైర్మన్ బండారి మల్లేశ్ యాదవ్, స్థానిక కౌన్సిలర్లు అన్నమరాజు లావణ్య, కౌకుట్ల అనంత్ రెడ్డి, గూడూరు సవిత గౌడ్ తో పాటు వివిద వార్డ్ ల కౌన్సిలర్లు, కో- ఆప్షన్ మెంబర్స్, మున్సిపల్ అధికారులు ప్రజలు పాల్గొన్నారు.

## ఉపాధ్యాయ వృత్తికి సావిత్రిబాయి పూలే ఆదర్శం



**శ్రీకాకుళం, జనవరి 3 (నిఘా న్యూస్):** సంతబొమ్మాలి ఆదర్శ ప్రాథమిక పాఠశాలలో మొదటి మహిళా ఉపాధ్యాయురాలు సావిత్రిబాయి పూలే జన్మదిన వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమంలో మహిళా ఉపాధ్యాయులు మయూరి, భవాని, రోజారమణి, రజిని, పావని, ప్రవల్లికలను గ్రామ పెద్దలు మెండ అప్పారావు, కూచెట్టి కాంతారావు, పప్పు కృష్ణారావు దాచెట్టి కృష్ణారావు, విద్యా కమిటీ చైర్మన్ చింతలపూరి అప్పారావు పాఠశాల సిబ్బంది సన్మానించారు. అదేవిధంగా మహిళా ఉపాధ్యాయుల నిబద్ధతను, సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు డాక్టర్ రామారావు, ఉపాధ్యాయులు లఖినాన. వెంకటరమణ, నరసింహమూర్తి, ఆనందరావు హరిప్రసాద్ పాల్గొన్నారు.

## మహిళల అభివృద్ధితోనే దేశం పురోగతి

### చదువుల తల్లి సావిత్రిబాయి పూలే అడుగుజాడల్లో నడుద్దాం

### జాతీయ బీసీ కార్యవర్గ సభ్యులు రాజ్ కుమార్



**తాండూరు, జనవరి 3 (నిఘా న్యూస్):** సావిత్రిబాయి పూలే అడుగుజాడల్లో ప్రతి ఒక్కరు నడవాలని, వారి ఆశయాన్ని నిజం చేయాలని జాతీయ బిసి కార్యవర్గ సభ్యులు రాజ్ కుమార్ కందుకూరి వెల్లడించారు. సావిత్రిబాయి పూలే జయంతిని పురస్కరించుకుని రాజ్ కుమార్ కందుకూరి సావిత్రిబాయి పూలే చిత్రపటానికి పూలమాలలతో నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సావిత్రిబాయి పూలే తొలి మహిళ ఉపాధ్యాయురాలని పేర్కొన్నారు. మహిళల చదువుతూనే మహిళలు అన్ని రంగాలలో అభివృద్ధి చెందుతారని స్పష్టం చేశారు. మహిళల అభివృద్ధితోనే దేశం పురోగతి సాధిస్తుందని తెలిపారు. చదువుల తల్లి సావిత్రిబాయి పూలే అని వారి సేవలను కొనియాడారు.

## అశ్వరావుపేటలో సావిత్రిబాయి జయంతి వేడుకలు



**అశ్వారావుపేటం, జనవరి 3 (నిఘా న్యూస్):** అశ్వారావుపేట మండలంలో సావిత్రిబాయి పూలే జన్మదిన వేడుకలను బీసీ ఐక్యవేదిక ఆధ్వర్యంలో ఘనంగా జరుపుకున్నారు.స్థానిక రింగ్ రోడ్ సెంటర్లోని సావిత్రిబాయి పూలే విగ్రహానికి పూలమాలలు వేసి స్వీట్లు పంపిణీ చేశారు.అనంతరం ఆమె చేసిన సేవలను వక్తలు కొనియాడారు. ఈ కార్యక్రమంలో బీసీ ఐక్యవేదిక నాయకులు ఫకీరయ్య, ఉపాధ్యాయుల సూర్యప్రకాశరావు, అంకోలు శ్రీనివాసరావు, మున్నూరు కాపు సంఘం మండల అధ్యక్షులు కురిశెట్టి నాగబాబు నాయుడు, కైలా శ్రీరాములు, తాడేపల్లి రవి, దేవరకొండ త్రినాథ్, కట్ట శ్రీనివాసరావు, చిక్కం గోపాలకృష్ణ, పసుపులేటి రామస్వామి నాయుడు, ప్రెస్ క్లబ్ అసోసియేషన్ అధ్యక్షులు తిరుమల శెట్టి అప్పారావు కొల్లు రమేష్ నాయుడు, తోట దుర్గారావు వాసా ఏసుబాబు, లక్కినేని నరేంద్రబాబు, సాద్విక్ తదితరులు పాల్గొన్నారు.

## రవాణా శాఖ ఆధ్వర్యంలో రోడ్డు భద్రతా మాసోత్సవాలు



**అశ్వారావుపేట, జనవరి 3 (నిఘా న్యూస్):** అశ్వారావుపేటలో శుక్రవారం మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్ మనోహర్ జాతీయ రోడ్డు భద్రత మాసోత్సవాల్లో భాగంగా అశ్వారావుపేట ఆర్టిఏ యూనిట్ ఆఫీస్ నందు రోడ్డు భద్రతపై వాహనదారులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఎంవిఐ మనోహర్ మాట్లాడుతూ రోడ్డు భద్రత నిబంధనలు పాటించడం ద్వారా సురక్షితమైన ప్రయాణం చేయవచ్చన్నారు. రవాణా శాఖ ఆధ్వర్యంలో జనవరి ఒకటవ తేది నుంచి 31వ తేదీ వరకు భద్రత మాసోత్సవాలు నిర్వహించనున్నామని చెప్పారు.రోడ్డు భద్రతపై ప్రత్యేక కార్యక్రమాల ద్వారా ప్రజలకు అవగాహన కల్పించనున్నామని వివరించారు. ద్విచక్ర వాహనదారులు హెల్మెట్ ధరించాలని, కారు నడిపే వారు సీటు బెల్టు పెట్టుకోవాలని చెప్పారు. మొబైల్ మాట్లాడుతూ వాహనాలు నడపవద్దని సూచించారు. ప్రయాణికులను గమ్య స్థానాలకు చేరవేసే ఆటోలు, జీపులు, ఇతర ప్రైవేటు రవాణా వాహనాలు పరిమితికి మించి తీసుకెళ్లకూడదని తెలిపారు.

## తొలితరం ఉద్యమకారిణి సావిత్రిబాయి పూలే

### పాఠశాల ప్రధానోపాధ్యాయులు శ్యామల రావు



**మధిర, జనవరి 3 (నిఘా న్యూస్):** స్త్రీల విద్య, అభివృద్ధికి కృషి చేసిన తొలి తరం మహిళా ఉద్యమకారిణి సావిత్రిబాయి పూలే అని దెందుకూరు ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు శ్యామలరావు అన్నారు. శుక్రవారం పాఠశాలలో సావిత్రి బాయి పూలే జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సావిత్రి బాయి పూలే చిత్ర పటానికి ఉపాధ్యాయులు పూల మాల వేసి ఘన నివాళులర్పించారు. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయులు శ్యామలరావు మాట్లాడుతూ, నేడు మహిళలు గొప్ప స్థాయిలో ఉన్నత శిఖరాలు అధిరోహించ గలుగుతున్నారంటే దానికి కారణం విద్యనే అని,స్త్రీల విద్యాభివృద్ధి, వారి హక్కుల కోసం పోరాడిన మొట్టమొదటి మహిళా ఉద్యమకారిణి సావిత్రి బాయి పూలే అని గుర్తు చేశారు.తన భర్త జ్యోతిభాపులేను ఆదర్శంగా తీసుకొని మహిళలకు పురుషులతో సమానంగా విద్యావకాశాలు కల్పించటానికి ఎంతో కృషి చేశారని కొనియాడారు. సావిత్రిబాయి పూలేను విద్యార్థినిలు స్ఫూర్తిగా తీసుకొని,బాగా చదువుకొని ఉన్నత శిఖరాలను అధిరోహించాలని ఆకాంక్షించారు. అనంతరం ఉపాధ్యాయునిరాలు గరికపాటి సునీత, అంగన్వాడి టీచర్ పగిడిపల్లి సావిత్రి, అంగనవాడి ఆయా జ్యోతిలను శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు బి.నాగరాజు, ఎస్.కె.మహమ్మద్ విద్యార్థులు పాల్గొన్నారు.

## ప్రతి గ్రామంలో రామరాజ్యం.. ప్రతి ఇంటిపై రాముని జెండా

### రాష్ట్రీయ హిందూ వాహిని సంఘటన వెల్లడి



**తిరుపతి, జనవరి 3 (నిఘా న్యూస్):** సనాతన ధర్మమే మా లక్ష్యంగా ముందుకు సాగుతామని రాష్ట్రీయ హిందూ వాహిని సంఘటన మహిళా విభాగం రాష్ట్ర అధ్యక్షురాలు రుద్రరాజు శ్రీదేవి పిలుపునిచ్చారు. తిరుపతి ప్రెస్ క్లబ్‌లో శుక్రవారం ఆమె మాట్లాడుతూ హిందూ ధర్మాన్ని కాపాడుకునే కోణంలో తమ సంస్థ ద్వారా ఎవరు వచ్చినా, అందరిని కలుపుకొని పోతామని తెలియజేశారు. ఇలా వచ్చిన వారిలో రాష్ట్ర యువ అధ్యక్షురాలుగా సంఘం రాజు అశ్విని వర్మ, రాష్ట్ర అధ్యక్షులుగా వీరనాగ మల్లయ్య, జిల్లా సహాయ కార్యదర్శిగా గుండ్రాజు వెంకటేశ్వర్లు తదితరులకు పదవులు కట్టబెట్టి హిందూ ధర్మాన్ని కాపాడే దిశలో ముందుకు నడుస్తున్నామ న్నారు. ఈనెల 5వ తేదీ హైదరాబాదులో జరగబోయే హిందూ సభ కార్యక్రమానికి తామంతా తరలి వెళు న్నామన్నారుఅలాగే ఈనెల 19వ తేదీ డెహ్రాడూన్, శ్రీశైలంలో జరగబోవు కార్యక్రమాలను విజయవంతం చేస్తామని తెలియజేశారు. మీడియా సమావేశానికి సుకుమార్ రాజు అధ్యక్షత వహించారు.

## ఉచిత కుట్టు శిక్షణను ప్రారంభించిన ఎమ్మెల్యే





**జగిత్యాల, జనవరి 3 (నిఘా న్యూస్):** జగిత్యాల పట్టణ జమాతే ఇస్లామి ఇ హింద్ కార్యాలయం లో జమాతే ఇస్లామి ఇ హింద్ ఆద్వర్యం లో 9వ ఉచిత కుట్టు శిక్షణ ప్రారంభోత్సవ కార్యక్రమంలో పాల్గొన్న జగిత్యాల ఎమ్మెల్యే డా సంజయ్ కుమార్, మున్సిపల్ చైర్మన్ అడువాల జ్యోతి లక్ష్మణ్ అనంతరం 2025 క్యాలండర్, డైరీని ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో వైస్ చైర్మన్ గోలి శ్రీనివాస్, ఇమాద్ ఉద్దీన్,షోయబ్ ఉల్ హక్,అహమ్మద్,జావేద్, సయ్యద్ గౌస్, ఇర్షాద్, మహేష్, తస్కీమ్, మహిళలు, మైనార్టీ నాయకులు, తదితరులు పాల్గొన్నారు.



# టీఎన్జీవోస్ జిల్లా క్యాలెండర్ ను ఆవిష్కరించిన కలెక్టర్

**వరంగల్, జనవరి 3 (నిఘా న్యూస్):** వరంగల్ జిల్లా కలెక్టర్ కార్యాలయంలో శుక్రవారం జిల్లా కలెక్టర్ సత్య శారదా దేవిచే టీఎన్జీవోస్ వరంగల్ జిల్లా క్యాలెండర్ ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలోని ఉద్యోగులందరూ నూతన సంవత్సరంలో బాధ్యతగా పనిచేసి వరంగల్ జిల్లాను అన్ని రంగాలలో ప్రగతి పథంలో నడిపించాలని జిల్లాను, రాష్ట్రంలోనే అగ్రగామిగా నిలపాలని, జిల్లాలోని ఉద్యోగులందరి సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని తెలిపారు. టీఎన్జీవోస్ వరంగల్ జిల్లా అధ్యక్షులు గజ్జల రామ్ కిషన్ మాట్లాడుతూ జిల్లా ఉద్యోగులందరికీ నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేస్తూ ,ప్రభుత్వం ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలను ప్రజలకు చేరవేయడంలో ముందుండాలని కోరారు.ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి గాదె వేణుగోపాల్, కోశాధికారి పాలకుర్తి సదానందం, సహ అధ్యక్షులు హేమానాయక్, ఉపాధ్యక్షులు దుర్గారావు, ఇంద్రసేనారెడ్డి, రాజు,



రమాదేవి, వరంగల్ సిటీ అధ్యక్షులు శంకేసి రాజేష్, కార్యదర్శి మధుచంద్ర, కోశాధికారి శ్రీనివాస్, నాలుగవ తరగతి ఉద్యోగుల సంఘం జిల్లా అధ్యక్షులు సాంబయ్య, సంయుక్త కార్యదర్శులు జ్యోతి, రజనీకాంత్, సునీత నాయర్, రజిత, రామకృష్ణ, మేఘన, కవిత, సందీప్, గణేష్, చిరంజీవి మెడికల్ ఫోరం అధ్యక్ష కార్యదర్శులు మాడిశెట్టి శ్రీనివాస్, నాగిరెడ్డి పంచాయతీ సెక్రటరీ ఫోరమ్ అధ్యక్ష కార్యదర్శులు యాకూబ్, సదానందం హాస్టల్ వెల్ఫేర్ ఆఫీసర్ ఫోరం అధ్యక్ష కార్యదర్శులు వీరన్న, రవికుమార్, సహకార ఉద్యోగుల ఫోరం అధ్యక్షులు మనోహర్, కార్యదర్శి వినోద్, విద్యాశాఖ ఫోరం కార్యదర్శి నిరంజన్ రెడ్డి, ఐసిడిఎస్ ఫోరం నాయకులు కుమార్ స్వామి, భగత్ సంగెం యూనిట్ అధ్యక్ష కార్యదర్శులు కిరణ్ సతీష్ వర్ధన్నపేట యూనిట్ అధ్యక్షులు దేవేందర్, ఉపాధ్యక్షులు సంతోష్, నర్సంపేట యూనిట్ అధ్యక్షులు సురేష్ రెడ్డి జిల్లా, సిటీ బాధ్యులు కుమారస్వామి, కృష్ణవేణి ,నాగేశ్వరరావు, ఎంఏ ఖయ్యూం, శుక్రుమియా, యూసఫ్ యాదగిరి, రమేష్, వెంకటేష్, ఇందిరా, స్నేహ, పావని, రేఖా, కిషన్ నాయక్ రాణి, జోసఫ్, సతీష్, కవిత, నరేంద్రనాథ్, నవీన్, భాస్కర్ రాకేష్ తదితర నాయకులు ఉద్యోగస్తులు పాల్గొన్నారు.

## రేపు ఆర్యవైశ్య సంఘం ప్రమాణ స్వీకారం

### బాలాపూర్ సంఘం అధ్యక్షులు నాళ్ల శ్రీనివాస్



**బాలాపూర్, జనవరి 3 (నిఘా న్యూస్):** ఈ నెల 5న జరుగనున్న రంగారెడ్డి జిల్లా ఆర్యవైశ్య మహాసభ నూతన కార్యవర్గం ప్రమాణ స్వీకారోత్సవ కార్యక్రమంలో బాలాపూర్ మండల అన్ని సంఘాల కమిటీలు, సభ్యులు, పీఎస్టీ లు పాల్గొని విజయవంతం చేయాలని బాలాపూర్ మండల ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు నాళ్లా శ్రీనివాస్ గుప్తా పిలుపునిచ్చారు. ఈ ప్రమాణ స్వీకారోత్సవం తాజా మాజీ అధ్యక్షులు తాడేపల్లి వెంకటేశం ఆధ్వర్యంలో చంపాపెట్ లోని సామ సరస్వతి గార్డెన్స్ లో నిర్వహిస్తున్నట్లు తెలిపారు. నూతన అధ్యక్షునిగా గందె సురేష్ గుప్తా, ప్రధాన కార్యదర్శిగా బిల్లకంటి కిరణ్ గుప్తా, కోశాధికారిగా వనపర్తి బద్రీనాథ్ గుప్తా, మహిళా అధ్యక్షురాలుగా దుద్దేళ్ల రమాదేవి, ప్రధాన కార్యదర్శిగా కొందూరు రాధిక, కోశాధికారిగా తెరేటిపల్లి విజయ లక్ష్మి, యువజన సంఘం అధ్యక్షునిగా రాహుల్ గుప్తా, ప్రధాన కార్యదర్శిగా నరసింహ, కోశాధికారిగా నీల రవీందర్, వాసవి సేవా అధ్యక్షులుగా మహేష్ గుప్తా బచ్చు, ప్రధాన కార్యదర్శిగా సరాబు రత్నకుమార్, కోశాధికారిగా ఉప్పల బాల శ్యామ్, రాజకీయ కమిటీ చైర్మన్ గా కొత్త రవికుమార్ గుప్తా, ప్రధాన కార్యదర్శిగా నందకిషోర్ గుప్తా, సభ్యత్వ కమిటీ చైర్మన్ గా మలిపెద్ది శ్రీనివాస్ గుప్తాతో పాటు కార్యవర్గ సభ్యులు ప్రమాణస్వీకారం చేయనున్నారని తెలిపారు. ఈ సందర్భంగా బాలాపూర్ మండల ఆర్యవైశ్య సంఘం తరఫున అధ్యక్షులు నాల్ల శ్రీనివాస్ గుప్తా, ప్రధాన కార్యదర్శి మాజేటి మురళీధర్ గుప్తా, కోశాధికారి ఆకుల జంగయ్య గుప్తా, యువజన సంఘం అధ్యక్షులు బొగ్గారపు ఆంజనేయులు గుప్తా వారి సంఘం సభ్యుల తరఫున నూతనంగా ప్రమాణ స్వీకారం చేయుచున్న అన్ని కమిటీలకు తనవంతు సహాయం అందిస్తామని పేర్కొన్నారు.

## తొలి మహిళా ఉపాధ్యాయురాలు సావిత్రి బాయి


### మహిళా సమాఖ్య జిల్లా కార్యదర్శి నదియా




**తిరుపతి, జనవరి 3 (నిఘా న్యూస్):** దేశంలో సామాజిక విప్లవానికి పునాదులు వేసిన మహాత్మ జ్యోతిరావు పూలే సావిత్రీ బాయి పూలే మహిళా మొదటి ఉపాధ్యాయురాలు కావడం గర్వకారణమని ఆంధ్రప్రదేశ్ మహిళా సమాఖ్య జిల్లా కార్యదర్శి బి నదియా, నగర కార్యదర్శి ఎన్ మంజుల తెలిపారు, శుక్రవారం తిరుపతి నగరం 2 వ డివిజన్ పరిధిలోని దేముడు కాలనిలో మహిళా సమాఖ్య తిరుపతి నగర సమితి ఆధ్వర్యంలో సావిత్రీ బాయి పూలే చిత్ర పటానికి పూల మాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. బ్రాహ్మణీయ భావజాలంతో ఉన్న మనువాద సిద్ధాంతం మంచిది కాదని ఇప్పుడు వాటిని పాటించాల్సిన అవసరం లేదని, రండి చదువుకోండి చేయూతనిస్తాం చదువు మీకు ఆనందాన్ని విజ్ఞానాన్ని ఇస్తుంది సందేహించకండి, అంటూ వాడల్లో తిరిగి ప్రసారం చేస్తూ నచ్చజెప్పి బాలికలను పాఠశాలలకు తోడుకొని పోయి పాఠశాలలో చేర్పించేవారని అన్నారు. దేశంలో పేరుకే స్వతంత్రం వచ్చిందే తప్ప బడుగు బలహీన వర్గాల పేదలకు నేటికీ చదువు అందడం లేదని అనేకమంది దళిత గిరిజన మహిళలు చదువుకు దూరంగా సమాజానికి దూరంగా ఉంటున్నారని వారందరికీ కూడా చదువుపై ఆసక్తి కలిగే పద్ధతులలో ప్రభుత్వం చొరవ చూపెట్టి అందరికీ చదువు అన్న నినాదంతో ప్రతి మహిళా చదువుకునే విధంగా చర్యలు చేపట్టాలని వారి డిమాండ్ చేశారు. తరతరాలుగా ఉన్న అంధకారానికి చరమగీతం పాడి మనువాద పెత్తందారి పోకడలను చిత్తుచేసి నూతన సామాజిక విప్లవానికి పాదులు వేసిన పూలే దంపతులు మహోన్నత ఆదర్శ మూర్తులు నేటికీ ఆచరణలు అనుచరణీయులని కొనియాడారు. మహాత్మ జ్యోతిరావు పూలే సావిత్రిబాయి పూలేల ఆలోచన లను ఆశయాలను మహిళలంతా ముందుకు తీసుకు పోవాలంటే ప్రతి మహిళ బాధ్యతాయుతంగా చదవాలని పిల్లలను చదివించాలని వారు ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో మహిళా సమాఖ్య నగర కార్యదర్శి ఎన్ మంజుల,నాయకురాలు సి.రత్నమ్మ, హరిత, విజయ, అలివేలు దేముడు కాలనీ మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## అగర్వాల్ స్టీల్ పరిశ్రమపై కేసులు నమోదు చేయాలి

### జిల్లా కలెక్టర్ కు సిఐటియు విజ్ఞప్తి



**తిరుపతి, జనవరి 3 (నిఘా న్యూస్):** అగర్వాల్ స్టీల్ పరిశ్రమ యాజమాన్య నిర్లక్ష్యం కారణంగా రెండవ సారి ఓ కార్మికుడు మృతి చెందారని, అయిదుగురు తీవ్ర గాయాలకు గురయ్యారని యాజమాన్యంపై క్రిమినల్ కేసులు నమోదు చేసి అరెస్టు చేయాలని సిఐటియు జిల్లా అధ్యక్ష కార్యదర్శులు జి.బాలసుబ్రమణ్యం, కందారపు మురళి లు జిల్లా కలెక్టర్ డాక్టర్ ఎస్.వెంకటేశ్వర్ కు విజ్ఞప్తి చేశారు. శుక్రవారం కలెక్టర్ కార్యాలయంలో సిఐటియు నేతలు కార్యాలయ అధికారులకు వినతి పత్రాన్ని సమర్పించారు. వినతి పత్రంలో అగర్వాల్ స్టీల్ యాజమాన్యం తీవ్ర నిర్లక్ష్యం కారణంగా ఈ దుస్థితి దాపురించిందని గుర్తు చేశారు. అగర్వాల్ యాజమాన్యం మొదటి నుంచి పలు అక్రమాలకు పాల్పడటం, కార్మికుల పట్ల బాధ్యతా రాహిత్యంగా వ్యవహరించటం, వలస కార్మికులు తీవ్రమైన ఇబ్బందులు ఎదుర్కొంటున్న విషయాలు ప్రభుత్వ దృష్టిలో ఉన్నాయని తెలిపారు. మొదటిసారి ఘటన జరిగినప్పుడే అధికార యంత్రాంగం కఠినంగా వ్యవహరించి ఉంటే రెండవసారి ఇలాంటి ఘటన జరిగేది కాదని వారు ఆ వినతిపత్రంలో పేర్కొన్నారు. అగర్వాల్ పరిశ్రమ వెదజల్లుతున్న కాలుష్యం కారణంగా చుట్టుపక్కల గ్రామాల్లోని పేదలు తీవ్రమైన ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని వినతి పత్రంలో పేర్కొన్నారు. ఆరు నెలల కిందట ఇదే రకంగా పేలుడు సంభవించి ఒక కార్మికుడు మృతి చెందారని గుర్తు చేశారు. యాజమాన్య నిర్లక్ష్యం, నిర్వహణ లోపం, తనిఖీలు లేకపోవడం వంటి కారణాలతో ఘటన పునరావృతమైందని, మరొక నిండు ప్రాణం గాలిలో కలిసిపోయిందని ఆవేదన వ్యక్తం చేశారు. మనుషుల ప్రాణాలతో చెలగాటమాడుతున్న అగర్వాల్ యాజమాన్యంపై క్రిమినల్ కేసులు నమోదు చేసి జైలుకు పంపాలని డిమాండ్ చేశారు. మృతుని కుటుంబానికి కోటి రూపాయలు, క్షతగాత్రులకు రూ. 25 లక్షల నష్టపరిహారాన్ని యాజమాన్యం నుంచి అందించాలని గాయాలతో ఆసుపత్రిలో ఉన్నవారికి నాణ్యమైన, మెరుగైన వైద్యాన్ని అందించాలని విజ్ఞప్తి చేశారు. జిల్లాలో ఇలాంటి ఘటనలు జరగటం నాలుగవ దఫా అని తిరుపతి జిల్లాలో పరిశ్రమలు పెద్ద సంఖ్యలో ఉంటున్న కారణంగా అన్ని పరిశ్రమలలో భద్రతా ప్రమాణాలపై తనిఖీలు జరపాలని ఆ వినతిపత్రంలో జిల్లా కలెక్టర్ వెంకటేశ్వర్ కు సూచించారు.

## శ్మశానవాటికలను పరిశుభ్రంగా ఉండాలి

- రాజన్న పార్క్ రోడ్డు నిర్మాణానికి ప్రణాళికలు సిద్ధం చేయండి
- తిరుపతి మున్సిపల్ కమిషనర్ ఎన్.మౌర్య



**తిరుపతి, జనవరి 3 (నిఘా న్యూస్):** నగరపాలక సంస్థ పరిధిలోని శ్మశాన వాటికలను పరిశుభ్రంగా ఉంచాలని, గుంతలు గా ఉన్న రాజన్న పార్క్ రోడ్డు వేసేందుకు ప్రణాళికలు సిద్ధం చేయాలని నగరపాలక సంస్థ కమిషనర్ ఎన్.మౌర్య అధికారులను ఆదేశించారు. ప్రతి సోమవారం నగరపాలక సంస్థ కార్యాలయంలో నిర్వహించే ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక ప్రజలు అందించే వినతుల మేరకు శుక్రవారం పలు ప్రాంతాల్లో అధికారులతో కలసి కమిషనర్ స్వయంగా పరిశీలించారు. న్యూ బాలాజి కాలనీలోని శ్మశానం, రాజన్న పార్కు, పక్కనున్న రోడ్డు, గరుడ వారధి సమీపంలో చేపల విక్రయాలను, దామినేడు వద్ద ఇందిరమ్మ గృహాలను అధికారులతో కలసి పరిశీలించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదికలో వచ్చిన వినతులను స్వయంగా పరిశీలించి నిర్ణయాలు తీసుకున్నామని అన్నారు. న్యూ బాలాజి కాలని శ్మశానంను పరిశుభ్రంగా ఉంచాలని,వచ్చే ప్రజలకు వసతులు కల్పించాలని అధికారులను ఆదేశించామని అన్నారు. రాజన్న పార్కు వద్ద నీటి వసతి ఏర్పాటు చేయాలని, పక్కనే ఉన్న రోడ్డు గుంతలమయంగా ఉందని, రోడ్డు ఏర్పాటు చర్యలు తీసుకుంటామని అన్నారు. అలాగే మూడు రకాల డోర్ నంబర్లను ఉన్నాయని, వాటిని పరిశీలించి ఒకే డోర్ నంబర్ ఉండేలా చూస్తామని అన్నారు. ప్రధాన రహదారి పక్కన, గరుడ వారధి పక్కనే చేపలు విక్రయిస్తున్నారని ఫిర్యాదులు రావడంతో పరిశీలించి తొలగించామని అన్నారు. దామినేడు ఇందిరమ్మ గృహాలను పరిశీలించామని, ఎన్ని గృహాల్లో నివాసం ఉన్నారు, ఎవరు కాపురం ఉంటున్నారు, ఖాళీగా ఎన్ని ఉన్నాయని సర్వే చేయాలని అధికారులను ఆదేశించామని అన్నారు. కమిషనర్ వెంట డిప్యూటీ కమిషనర్ అమరయ్య, సూపరింటెండెంట్ ఇంజినీర్ శ్యాంసుందర్, మునిసిపల్ ఇంజినీర్ గోమతి, తుడ ఇ.ఇ రవీంద్ర, హెల్త్ ఆఫీసర్ డాక్టర్ అన్వేష్, రెవెన్యూ ఆఫీసర్ సేతుమాధవ్, డి.ఈ.లు మధు, వెటర్నరీ ఆఫీసర్ డాక్టర్ నాగేంద్ర హౌసింగ్ అధికారులు పాల్గొన్నారు.

## పెదిరిపాడ్ గ్రామంలో సావిత్రిబాయి జయంతి వేడుకలు



**మద్దూర్, జనవరి 3 (నిఘా న్యూస్):** మండలంలోని పెదిరిపాడ్ గ్రామంలో సావిత్రిబాయి పూలే జయంతి వేడుకలు సీపీఎం పార్టీ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా సిపిఎం పార్టీ మండల నాయకులు భరత్ కుమార్ మాట్లాడుతూ మహిళలు చదువుకుంటున్నారంటే అత్యున్నత స్థితిలో ఉన్నారంటే దానికి కారణం సావిత్రిబాయి పూలే, ఇంటికి పరిమితం కాకుండా తన భర్తతో చదువు నేర్చుకుని సమాజానికి అక్షర జ్ఞానాన్ని అందించిన విజ్ఞాన జ్యోతి సావిత్రిబాయి పూలే అని కొనియాడారు. మేము చాలా రోజుల నుండి సావిత్రిబాయి పూలే జయంతిని అధికారికంగా ఉపాధ్యాయ దినోత్సవంగా జరపాలని పోరాటం చేస్తున్నాం నినాదిస్తూ ఉన్నాం కానీ అది నేటికీ నెరవేరిందని అన్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఇప్పటినుండి జనవరి మూడున మహిళా ఉపాధ్యాయురాలు దినోత్సవంగా జరపాలని ఉత్తర్వులు జారీ చేయడం హర్షించదగ్గ విషయం సిపిఎం పార్టీ ప్రజాసంఘాల తరఫున ప్రత్యేకంగా రాష్ట్ర ప్రభుత్వానికి ధన్యవాదాలు తెలియజేశారు. ప్రతి పాఠశాలలో ప్రభుత్వ కార్యాలయాల్లో అధికారికంగా ఈ కార్యక్రమాన్ని జరపడం మరి అలాగే పాఠశాలలో విద్యార్థులు పాఠ్యపుస్తకాలలో జ్యోతిరావు పూలే సావిత్రిబాయి పూలే జీవిత చరిత్రను ఉండేటట్టు చూడాలని ప్రజా సంఘాల నాయకులు ప్రభుత్వాన్ని కోరారు. ఈ కార్యక్రమంలో సిపిఎం ప్రజాసంఘాల నాయకులు, మరి గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## మన్య సుబ్రహ్మణ్యం ఆత్మకు శాంతి చేకూరాలి

### ఎమ్మెల్యే చామకూర మల్లారెడ్డి



**నాగారం, జనవరి 3 (నిఘా న్యూస్):** కీసర మండలం నాగారం మున్సిపాలిటీ టిడిపి, దమ్మాయిగూడ మున్సిపాలిటీ ఆధ్వర్యంలో తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు మన్య సుబ్రహ్మణ్యం సంతాప సభ కార్యక్రమంలో ముఖ్య అతిథులు మేడ్చల్ ఎమ్మెల్యే చామకూర మల్లారెడ్డి హాజరై ప్రగాఢ సంతాపం తెలిపారు. సంతాప సభలో ఏర్పాటు చేసిన చిత్రపటానికి ఘన నివాళి అర్పించారు, ఆయన మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీలో కీలక పాత్ర పోషించాలని, ఆయన పేద ప్రజల కోసం నిరంతరం కృషి చేసేవారని కొనియాడారు. పార్టీలో కార్యకర్తలకు నాయకులకు, సూచనలు సలహాలు ఇచ్చి పార్టీని ముందుకు నడిపే వారని ఆయన అన్నారు. మన్యం సుబ్రహ్మణ్యం ఆత్మకు శాంతి కలగాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు కందికంటి అశోక్ కుమార్ గౌడ్ మున్సిపల్ చైర్మన్ చంద్ర రెడ్డి, వైస్ చైర్మన్ మల్లేష్ యాదవ్, టీజీకే మూర్తి, కొత్త రామారావు, సుంకర వెంకటేష్ , కొండ జంగారెడ్డి మాదిరెడ్డి యాదిరెడ్డి నాగభైరవ సాంబశివరావు రాములు యాదవ్, ముప్పు రామ్ రెడ్డి, ఉమా శంకర్ గౌడ్, ముప్పు శ్రీనివాస్ రెడ్డి, కృష్ణారావు, సతీష్ బాబు, ప్రవీణ్, రామారావు, అనంత రెడ్డి, అన్నం రాజ్ శ్రీనివాస్, చిన్నం రాజ్ సాయినాథ్ గౌడ్,కిష్టన్న లింగం, కోటి రంగారావు, విగ్నేష్ ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## భూ సమస్యల పరిష్కారానికే రెవిన్యూ సదస్సులు



**బెల్లంకొండ, జనవరి 3 (నిఘా న్యూస్):** రైతులు రైతు సదస్సుల కార్యక్రమాల్లో పాల్గొని తమ భూ సమస్యలను పరిష్కరించుకోవాలని తహసిల్దార్ షేక్ అఫ్రీమున్నిసా బేగం తెలిపారు. శుక్రవారం మండల కేంద్రంలో గ్రామంలో రెవిన్యూ సదస్సును నిర్వహించారు. తహసీల్దార్ మాట్లాడుతూ గ్రామంలో 9 మంది అర్జీలు సమర్పించారని వాటిని పరిశీలించి పరిష్కారం చూపుతామన్నారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ మైనార్టీ ఉపాధ్యక్షులు పి ఎస్ కే మస్తాన్ షరీఫ్, గ్రామ సర్పంచ్ గడ్డి పర్తిజ్యోతి సముద్రం, రెవిన్యూ, మాజీ సర్పంచ్ సయ్యద్ జానీ, అధికారులు సిబ్బంది టిడిపి నాయకులు రైతులు ప్రజలు పాల్గొన్నారు.




## మహిళా సాధికారతకు ప్రాధాన్యత

- మహిళల ఆర్థిక ప్రగతికి ప్రభుత్వం
- ప్రత్యేక పథకాలు
- రాష్ట్రంలో తొలి పెట్రోల్ బంక్ ఏర్పాటు
- వైద్య ఆరోగ్య శాఖ మంత్రి దామోదర రాజా నరసింహ

**సంగారెడ్డి, జనవరి 3 (నిఘా న్యూస్):** మహిళల సమగ్ర అభివృద్ధి కోసం కాంగ్రెస్ ప్రభుత్వం కట్టుబడి ఉందని రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి దామోదర్ రాజా నర్సింహ అన్నారు. శుక్రవారం సంగారెడ్డిలో వివిధ అభివృద్ధి కార్యక్రమాల శంకుస్థాపన ప్రారంభోత్సవంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఏర్పాటు బైపాస్ వెలుగు కార్యలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలోమాట్లాడడుతూ రాష్టంలో మహిళల ఆర్థిక, సామాజిక పురోగతికి ప్రభుత్వం కట్టు బడి ఉందని తెలిపారు. వైద్య సదుపాయాలు మేరుగు పరిచేందుకు అంబులెన్సుల కలెక్టరేట్ కార్యాలయం వద్ద 11 అంబులెన్సుల సేవలను మంత్రి జెండా ఊపి ప్రారంభించారు. అనంతరం మెదక్ ఎంపీ రఘునందన్ రావు మాట్లాడుతూ మహిళల ఆర్థికాభివృద్ధి కోసం పెట్రోల్ పంపులు, షాపింగ్ కాంప్లెక్సులను ఏర్పాటు చేసిన అధికారులు అభినంద నీయులు అని తెలిపారు. అనంతరం సంగారెడ్డి ఎమ్మెల్యే చింత ప్రభాకర్ మాట్లాడుతూ మహిళా శక్తి పథకం కింద షాపింగ్ కాంప్లెక్స్, పెట్రోల్ బంకుల ఏర్పాటుతో మహిళల కలలు నెరవేరాయని చెప్పారు. ఈ కార్యక్రమంలో ఎంపీ రఘునందన్ రావు, ఎమ్మెల్యే చింత ప్రభాకర్, టీజీఐఐసీ చైర్మన్ నిర్మలా రెడ్డి, కలెక్టర్ వల్లూరు క్రాంతి అధికారులు పాల్గొన్నారు.

## ప్రభుత్వం నిర్ణయించిన ధరకే... రాజీవ్ స్వగృహ ఓపెన్ ఆక్షన్



**కీసర, జనవరి 3 (నిఘా న్యూస్):** బండ్లగుడ, పోచారం. గాజుల రామారం, జవహర్ నగర్‌లో రాజీవ్ స్వగృహ కార్పొరేషన్ నిర్మించిన ఫ్లాట్లను ఓపెన్ ఆక్షన్ విక్రయించాలని ప్రభుత్వం నిర్ణయించింది. ప్రభుత్వం నిర్ణయించే కనీస ధరకు కొనుగోలు చేసుకోవడానికి ఆసక్తి గల పేద, మధ్య తరగతి తమ పేర్లను ఇస్తే వారికి ఈ నాలుగు ప్రాంతాలలోని ఫ్లాట్‌లను చూపించడం జరుగుతుందని, ఇందుకోసం ఆసక్తి గల జర్నలిస్టులు ఈనెల 5వ తేదీలోగా తమ పేర్లను వాట్సాప్ ద్వారా నెం.7702003518కు పంపగలరు. మరిన్ని వివరాలకు ఇదే నెంబరులో సంప్రదించగలరు.

## రైల్వే భూ నిర్వాసితులకు నష్టపరిహారం చెల్లించాలి

**ఘట్కేసర్ మున్సిపల్ చైర్మన్ ముల్లి పావని యాదవ్**




**ఘట్‌కేసర్, జనవరి 3, (నిఘా న్యూస్):** ఘట్కేసర్ రైల్వే వంతెన నిర్మాణంలో ఇల్లు కోల్పోయిన భూనిర్వాసితులకు వెంటనే డబ్బులు చెల్లించాలని ఘట్కేసర్ మున్సిపల్ చైర్మన్ ముల్లి పావని యాదవ్ కోరారు. శుక్రవారం కీసర ఆర్డీవో సైదులును తన కార్యాలయంలో కలిసి భూ నిర్వాసితుల పక్షాన మాట్లాడుతూ ఇండ్లు కోల్పోయిన వారందరికీ త్వరలో నష్టపరిహారం అందేలా చూడాలని కోరినట్లు వారు తెలిపారు. నష్టపరిహారం న్యాయమూర్తి సహాయంతో కోర్టులో చెల్లించిన తర్వాత బాధితులకు డబ్బులు వచ్చేలా చూడాలని వివరించి నట్లు వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్వో రజిని, కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ముత్యాలు యాదవ్, సీనియర్ న్యాయమూర్తులు కొమ్మిడి రాఘవరెడ్డి, కౌన్సిలర్ కొమ్మిడి అనురాధ రెడ్డి, కదుపోల్ల మల్లేష్ ఉపాధ్యక్షులు బొక్క సంజీవరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# చైనా మాంజా అమ్మకాలపై పోలీసుల ఉక్కుపాదం



### హైదరాబాద్ లోని పలు ప్రాంతాల్లో పోలీసుల స్పెషల్ డ్రైవ్ భారీగా చైనా మాంజా స్వాధీనం

**హైదరాబాద్,జనవరి 3(నిఘా న్యూస్):** నిఘా తెలుగు జాతీయ దినపత్రికలో ప్రచురితమైన వార్త కథనానికి హైదరాబాద్ టాస్క్ ఫోర్స్ పోలీసులు స్పందించి చర్యలు తీసుకున్నారు. "నగరంలో నిషేధిత చైనా మాంజా" శీర్షికతో గురువారం నిఘా దినపత్రికలో వార్తా కథనం ప్రచురితమైంది. ఈ వార్త కథనంపై నగర పోలీస్ కమిషనర్ సివి ఆనంద్ చర్యలకు ఆదేశించారు. కమిషనర్ ఆదేశానుసారం టాస్క్ ఫోర్స్ పోలీసులు నగరంలోని వివిధ ప్రాంతాల్లో స్పెషల్ డ్రైవ్ నిర్వహించి 14,987 నిషేధిత చైనా మాంజా బాబిన్ లా స్వాధీనం చేసుకున్నారు. శుక్రవారం ఏర్పాటుచేసిన మీడియా సమావేశంలో టాస్క్ ఫోర్స్ అదనపు డీసీపీ అందె శ్రీనివాసరావు దీనికి సంబంధించిన వివరాలను వెల్లడించారు. టాస్క్ ఫోర్స్ పోలీసుల దాడుల్లో ఈస్ట్ జోన్ అఫ్జల్ గంజ్ పరిధిలో 1360, చిలకలగూడలో 180, ఓయూ పరిధిలో 120 చైనా మాంజా బాబిన్ లను స్వాధీనం చేసుకున్నట్లు చెప్పారు.

సౌత్ వెస్ట్ పరిధిలోని షాహినాజ్ గంజ్‌లో 1102, నారాయణగూడలో 116, సౌత్ ఈస్ట్ పరిధిలోని ఆసిఫ్ నగర్‌లో 2170, సైదాబాదులో 112, బహదూర్ పురాలో 105, మాదన్నపేటలో 110, కాచిగూడలో 110, సౌత్ జోన్ లోని టపాచాపుత్రలో 1162, మీరు చౌక్‌లో 130, మొగల్ పురాలో 110చైనా మాంజా బాబిన్ లను స్వాధీనం చేసుకున్నట్లు అదనపు డీసీపీ తెలిపారు.

నిఘా ఎఫెక్ట్..



# డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల పంపిణీకి చర్యలు

- డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల లబ్ధిదారులను వెంటనే ఎంపిక చేయాలి
- మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి



**ఖమ్మం, జనవరి 3(నిఘా న్యూస్):** సంక్రాంతి లోపు డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల పంపిణీకి చర్యలు తీసుకోవాలని రాష్ట్ర రెవెన్యూ, సమాచార, గృహ నిర్మాణ శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి అన్నారు. శుక్రవారం మంత్రి,ఖమ్మం ఎంపీ రామసహాయం రఘు రాంరెడ్డి, జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్, మున్సిపల్ కమీషనర్ అభిషేక్ అగస్త్య, అదనపు కలెక్టర్ లు డా. పి. శ్రీజ, పి. శ్రీనివాస రెడ్డిలతో కలిసి కలెక్టరేట్ లోని కలెక్టర్ ఛాంబర్ లో డబుల్ బెడ్ రూమ్ ఇండ్లపై సమీక్షించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ పాలేరు అసెంబ్లీ నియోజకవర్గం ఖమ్మం అర్బన్ మండలంలోని మల్లెమడుగులో 84, కూసుమంచి మండలం దుబ్బ తండ (ఎర్రగడ్డ తండ)లో 29, నేలకొండపల్లి మండలం ఆచర్లగూడెంలో 18, మొత్తం 131 డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు లబ్ధిదారుల పంపిణీకి సిద్ధంగా ఉన్నాయని, వీటిని పేదలలో నిరుపేదలను ఎంపిక చేసి వారికి పంపిణీ చేయాలని అధికారులను ఆదేశించారు. పాలేరు అసెంబ్లీ పరిధిలో 209 డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు వివిధ దశలలో ఉన్నాయని అధికారులు తెలిపారు. ఈ ఇండ్లకు కూడా లబ్ధిదారుల ఎంపిక పూర్తి చేసి ఆ ఇండ్లు వారికి కేటాయించాలని, మిగిలిన పనులు చేసేందుకు ప్రణాళికలు, అవసరమైన నిధుల నివేదిక తయారు చేయాలని అన్నారు. డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు రాకపోతే ఎవరూ బాధపడాల్సిన అవసరం లేదని అర్హులైన ప్రతి ఒక్కరికి ఇందిరమ్మ ఇండ్లు అందుతాయని సందేశం బలంగా వెళ్లాలని మంత్రి అధికారులకు సూచించారు. ఈ సమావేశంలో ఖమ్మం ఆర్డీవో నర్సింహారావు, హౌజింగ్ పిడి శ్రీనివాసరావు,పాలేరు నియోజకవర్గ ప్రత్యేక అధికారి రమేష్, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# హైందవ సంస్కృతి రక్షణతోనే విశ్వశాంతి వర్ధిల్లుతుంది

### టీటీడీ ధర్మ ప్రచారకులు డా. మల్లు వేంకటరెడ్డి



**మిడుతూరు/మాసాపేట, జనవరి 3 (నిఘా న్యూస్):** నిత్యం సర్వేజనా సుఖినోభవంతు అనే ద్యేయవాక్యం కలిగిన హైందవ సంస్కృతి పరిరక్షించ బడినపుడే విశ్వశాంతి వర్ధిల్లుతుందని తిరుమల తిరుపతి దేవస్థానములు హిందూ ధర్మ ప్రచార పరిషత్ ఉమ్మడి కర్నూలు జిల్లా శాఖ కార్యనిర్వాహకులు డాక్టర్ మల్లు వేంకటరెడ్డి అన్నారు. సకల ప్రాణుల పట్ల దయకలిగి ఉండాలని, దైవం దృష్టిలో అన్ని ప్రాణులు సమానమేనని అన్నారు. తిరుమల తిరుపతి దేవస్థానములు హిందూ ధర్మ ప్రచార పరిషత్ ఉమ్మడి కర్నూలు జిల్లా శాఖ ఆధ్వర్యంలో నంద్యాల జిల్లా, మిడుతూరు మండలం, మాసాపేటలోని శ్రీ ఆంజనేయ స్వామి దేవస్థానం నందు గత నాలుగు రోజులుగా జరుగుతున్న ధార్మిక కార్యక్రమాల ముగింపు సందర్భంగా గోపూజ, కుంకుమార్చన కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా నిర్వహించిన ధార్మిక సభా కార్యక్రమంలో వారు ప్రసంగించారు. మూడు రోజులపాటు తెలుగు పండితులు గరుడాద్రి వనజ కుమారి చేసిన ధార్మిక ప్రవచనాలు భక్తులను అలరించాయి. ఈ కార్యక్రమంలో మిడుతూరు జెడ్పీటీసీ సభ్యులు పర్వతరెడ్డి యుగంధర్ రెడ్డి, గ్రామ పెద్దలు వంగూరు రఘునాథ రెడ్డి, కాల్వ రాధాకృష్ణ , పర్వత రెడ్డి శేఖర్ రెడ్డి, పరమేశ్వర రెడ్డి, ప్రతాప్ రెడ్డి, అమరనాథ్ రెడ్డి, చంద్రారెడ్డి, పి.జనార్ధన రెడ్డి, వంగూరు రామసుబ్బారెడ్డి, వి వెంకట రెడ్డి, వి.పెద్ద వెంకటరామిరెడ్డి, వి.రఘునాథ్ రెడ్డి, బాబురెడ్డి, మధుసూదన్ రెడ్డి, కమతం జ్యోతి, సాయి వరరత్నంతో పాటు స్థానిక భజన మండలి సభ్యులు భక్తులు పాల్గొన్నారు.

## ఉప్పల్ నుండి... బీబీనగర్ ఎయిమ్స్ వరకు మెట్రోను పొడిగించాలని

**సీఎం రేవంత్ రెడ్డిని కలిసి విజ్ఞప్తి చేసిన మహేష్ గౌడ్**



**ఘట్‌కేసర్, జనవరి 3 (నిఘా న్యూస్):** మేడ్చల్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ వి బ్లాక్ అధ్యక్షుడు వేముల మహేష్ గౌడు శుక్రవారం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయనతో మాట్లాడుతూ మెట్రో రైలు ఉప్పల్ నుండి బీబీనగర్ ఎయిమ్స్ వరకు పొడిగించాలని వివరించినట్లు వారు తెలిపారు. దానికి ఆయన స్పందిస్తూ పరిశీలన చేస్తామని తెలిపినట్లు మహేష్ తెలిపారు. ఈ కార్యక్రమంలో ఘనపూర్ మాజీ సర్పంచ్ బద్దం గోపాల్ రెడ్డి, తూముకుంట మున్సిపల్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు భీమిడి జైపాల్ రెడ్డి, మేడ్చల్ నియోజకవర్గం ఎస్టీ సెల్ అధ్యక్షులు నానావత్ సురేష్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

## తొలి మహిళా ఉపాధ్యాయురాలు సావిత్రి బాయి

**రాచకొండ కమిషనర్ సుధీర్ బాబు నివాళులు**




**మల్కాజిగిరి, జనవరి 3 (నిఘా న్యూస్):** మహిళల విద్యాభివృద్ధికి కృషి చేసిన తొలితరం మహిళా ఉద్యమకారిణి, ప్రముఖ సంఘ సేవకురాలు, దళిత, బహుజన స్త్రీ జనోద్ధరణకు తన జీవితాన్ని త్యాగం చేసిన త్యాగమూర్తి సావిత్రి బాయి పూలే అని ఆమె జయంతి వేడుకల సందర్భంగా రాచకొండ కమిషనర్ సుధీర్ బాబు పేర్కొన్నారు. నేరేడ్ మెట్‌లోని రాచకొండ కార్యాలయంలో పుష్పాంజలి ఘటించారు. సావిత్రి బాయి పూలే తన జీవితాన్ని మహిళలకు విద్య అందించడం కోసం, మహిళా సాధికారత కోసం అంకితం చేసిన గొప్ప మహిళా సంఘసంస్కర్త అని కొనియాడారు. వారి జీవితం ప్రతీ ఒక్కరికీ స్ఫూర్తిగా తీసుకోవాలి అన్నారు.

## బర్త్ డోస్ టీకాతో పదిలంగా చిన్నారుల ఆరోగ్యం

**జిల్లా ఇమ్యునైజేషన్ అధికారిణి డాక్టర్ శబా**



**శంషాబాద్, జనవరి 3 (నిఘా న్యూస్):** బీ అప్పుడే పుట్టిన నవజాత శిశువుకు 24 గంటల లోపు బర్త్ డోస్ టీకా ఇవ్వడంతోనే శిశువు ఆరోగ్యం పదిలంగా ఉంటుందని జిల్లా ఇమ్యునైజేషన్ అధికారిణి డాక్టర్ శబా స్పష్టం చేశారు. పర్యవేక్షణలో భాగంగా జిల్లా ఇమ్యూనైజేషన్ అధికారిణి డాక్టర్ శబా శంషాబాద్ సామాజిక ఆరోగ్య కేంద్రానికి పర్యటించి, ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ దుర్గ లత తో కలిసి ప్రసూతి గదిని, రిఫ్రిజిరేటర్, తదితర వైద్య విభాగాలను పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అప్పుడే పుట్టిన నవజాత శిశువులకు బర్త్ డోస్ టీకా ఇచ్చు కార్యక్రమం ప్రసూతి వైద్య విభాగంలో కొనసాగుతుందా లేదా అని పరిశీలించడం జరిగిందని పేర్కొన్నారు. అదేవిధంగా రిఫ్రిజిరేటర్ లో వ్యాక్సినేషన్ నిల్వ చేయు ప్రక్రియను పరిశీలించారు. అనంతరం బాలింతలతో మాట్లాడుతూ చిన్నారులకు వ్యాధి నిరోధక టీకాలు సమయానుసారంగా తప్పని సరిగా ఇప్పించాలని సూచించారు. వ్యాధి నిరోధక టీకాలు చిన్నారులకు ఇప్పించడంతో భవిష్యత్తులో దీర్ఘకాలిక రోగాలు దరిచేరవని బాలింతలకు భరోసా కల్పించారు. ఈ కార్యక్రమంలో డబ్ల్యూహెచ్ఓ ప్రతినిధి డాక్టర్ హజార్, ఆసుపత్రి వైద్య సిబ్బంది ఉన్నారు.

## ఈనెల 18న... శోభన్ బాబు 89వ జయంతి వేడుకలు



**హైదరాబాద్, జనవరి 3 (నిఘా న్యూస్):** ఈనెల 18న అందాల నటుడు శోభన్ బాబు జయంతి సందర్భంగా రవీంద్ర భారతిలో నిర్వహించే ఉత్సవానికి నటుడు నరేష్, పవిత్ర దంపతులను ఆహ్వానించిన తెలంగాణ శోభన్ బాబు సేవా సమితి సభ్యులు. ఈ సందర్భంగా నటుడు నరేష్ దంపతులను సిల్వర్ గ్రౌండ్ తో సత్కరించనున్నట్లు శోభన్ బాబు సేవా సమితి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి లాల్ బహదూర్ శాస్త్రి తెలిపారు. ఈ కార్యక్రమంలో సేవాసమితి రాష్ట్ర చైర్మన్ రామకృష్ణ అధ్యక్షులు ఆర్. పద్మారావు కలిసిన వారిలో ఉన్నారు.

# ఈదుల కుంట ఆనవాళ్లను గుర్తించిన సర్వే ఆఫ్ ఇండియా

**సిపిఎం నేతల ఫిర్యాదుతో ఈదుల కుంట చెరువు రక్షణకు హైడ్రా కసరత్తు**



**శేరిలింగంపల్లి, జనవరి 3(నిఘా న్యూస్):** శేరిలింగంపల్లి మండలం ఖానామెట్‌లో ఉన్న ఈదులకుంట ఆనవాళ్లను హైడ్రా వెలికి తీస్తోంది. సర్వేఆఫ్ ఇండియా సహకారంతో సర్వే చేయించి హద్దుల నిర్ధారించే పనికి శ్రీకారం చుట్టింది. ఖానామెట్ – కూకట్‌పల్లి గ్రామాల సరిహద్దులో ఉన్న ఈ చెరువు మాయమైందని స్థానిక సిపిఎం నాయకులు ఫిర్యాదు చేయడంతో హైడ్రా రంగంలోకి దిగింది. నేషనల్ రిమోట్ సెన్సింగ్ సెంటర్ కు చెందిన హై రిజల్యూషన్ మ్యాప్‌ల ఆధారంగా చెరువు ఆనవాళ్లను హైడ్రా ఇదివరకే గుర్తించింది. హైడ్రా కమిషనర్ ఏవీ రంగనాథ్ నెల క్రితం క్షేత్ర స్థాయిలో పర్యటించి.. చెరువు ఆక్రమణలు జరుగుతున్న తీరును పరిశీలించారు.ఓ రియల్ ఎస్టేట్ సంస్థకు చెందిన వారు.. ఆ స్థలం తమదంటున్న వారితో పాటు.. ఫిర్యాదు చేసిన సిపిఎం నాయకులను హైడ్రా కార్యాలయానికి పిలిపించి హైడ్రా ఉన్నతాధికారులు విచారించారు. సైబర్‌సిటీ(హైటెక్ సిటీ) వద్ద వంతెన నిర్మాణంతో గతంలో తుమ్మిడికుంట – ఈదులకుంట మధ్య ఉన్న వరద కాలువ మూసుకుపోయిందని.. ఆ చెరువులోకి నీరు రాకపోవడంతో మట్టితో నింపి కబ్జాకు పాల్పడ్డారంటూ విచారణలో ఫిర్యాదుదారులు ఆధారాలతో తెలిపారు.

ఖానామెట్ – కూకట్ పల్లి గ్రామాల సరిహద్దుల్లో ఉండడంతో సులభంగా చెరువును ఆక్రమించారంటూ స్థానికులు ఫిర్యాదు చేశారు. ఈ నేపథ్యంలో సర్వే ఆఫ్ ఇండియాను హైడ్రా రంగంలోకి దించింది. సర్వే ఆఫ్ ఇండియా టోపో మ్యాప్ ప్రకారం పూర్తి స్థాయిలో సర్వే చేయించింది. ఖానామెట్ – కూకట్‌పల్లి విలేజ్ మ్యాప్‌ల ఆధారంగా అక్కడ ఈదులకుంట చెరువు ఉందని సర్వే ఆఫ్ ఇండియా నిర్ధారించింది. అలాగే ఎఫ్‌టీఎల్, నీటి విస్తరణ ప్రాంతాలను కూడా గుర్తించింది. సర్వేలో హైడ్రా, ఇరిగేషన్, రెవెన్యూ, జీహెచ్ ఎంసీ, హెచ్ ఎండీఏ అధికారులు, ఫిర్యాదు దారులు సిపిఎం నాయకులు కూడా ఉన్నారు.

Printed Published by Ch.Srinivas, Printed at M/s Apsara Printing Works, H.No. G9 Ground Floor, Maruti Complex, Nagole Cross Road, Hyderabad, Telangana India - 500068.
Editor : Ch.Srinivas RNI Reg.No.APTEL/2010/35098. Phone: +91 90142 77465 email: nighareporters@gmail.com